



19 వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం

విజయనగరం

శుక్రవారం 21-11-2025 పేజీలు : 22





2వ పేజీలో

# దారపాలెంలో సర్కారు భూమి కబ్జా!

- 5 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని మింగేసిన మహా ఘనుడు..!
- కబ్జాదారుడు కొమ్ముకాస్తు చక్రం తిప్పుతున్న వీఆర్వో
- షాడో కార్పొరేటర్ కనుసన్నలలో వ్యవహారాలు
- 13 వార్డు షాడో కార్పొరేటర్ బరితెగింపు..!
- రౌడీలు,బ్రోకర్ల తో భూ సెటిల్మెంట్లు
- స్థానిక ఎమ్మెల్యే పేరుతో భూ దందా
- 15 ఏళ్ల గా విఆర్వో ఒకేచోట భారీ అవినీతి
- కళ్ళముందే కబ్జాలు చేస్తున్న నిద్ర పోయిన తహాశీల్దార్..!
- హెచ్చరిక బోర్డులు తీసేసి దర్జాగా కబ్జా
- కబ్జాభూముల కు విద్యుత్తు శాఖ అనధికార మీటర్లు..!

# విశాఖలో దారుణం..!




కంచరపాలెం సంజీవయ్య కాలనీ లో కలకలం

2 లో

- కాలువలో శిశువు శరీర భాగాలు
- కాళ్లు,చేతులు..ఇతర శరీర భాగాలు 7 ముక్కలుగా లభ్యం..!!
- గుర్తించలేని విధంగా శరీర భాగాలు
- అప్పుడే పుట్టిన శిశువుగా గుర్తింపు
- సాయంత్రం వరకు జాడలేని డాగ్ స్క్వాడ్ టీం..!
- ఇంకా లభించని తలభాగం

# నేడు మహా కౌన్సిల్




■ తొలి దశలో జైల్ రోడ్డు, ఎండాడ, దువ్వాడ ప్రాంతాల్లో ఏర్పాటు ■ కంటైనర్ తరహా షాపులు, సోలార్ విద్యుత్, నీటి సరఫరా సౌకర్యాలు ■ నేడు జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో చర్చ ■ 90 అంశాలతో అజెండా సిద్ధం ■ వీటితో పాటు టేబుల్ అజెండాపైనా చర్చించే అవకాశం

3వ పేజీలో

# అనంత పద్మనాభ స్వామి హుండీ లెక్కింపు



పద్మనాభం,నవంబర్ 20, మేజర్ న్యూస్: బుధవారం నిర్వహించిన శ్రీ అనంత పద్మనాభ స్వామి దీపోత్సవం అనంతరం గురువారం దేవాదాయ శాఖ అధికారులు, స్థానిక నేతలు, ఆలయ కమిటీ సభ్యులు సమక్షంలో



3వ పేజీలో

# వచ్చే ఐఎఫ్ఆర్ ను సమన్వయంతో విజయవంతం చేద్దాం

3వ పేజీలో

- అధికారుల తో దిశ నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్



# దారపాలెంలో సర్కార్ భూమి కబ్జా..!

(ప్రత్యేక ప్రతినిధి : మేజర్ న్యూస్)

భూ కబ్జాదారులకు రెవెన్యూ అధికారులు కొమ్ముకాస్తున్నారు. భూ కబ్జా విషయంలో ఒక ఏకాభిప్రాయానికి వచ్చి భారీ ముడుపులు తీసుకుంటున్నారు. ప్రభుత్వ ఖాళీ భూములను కాపాడవలసిన రెవెన్యూ అధికారులు, ఆ పని చేయకుండా కాలేజ్ స్థలాలు ఎక్కడెక్కడ ఉన్నాయో కబ్జాదారులకు తెలియజేసి, తమ వంతు సహాయాన్ని చేస్తున్నారు. రెవెన్యూ సిబ్బంది వ్యవహారం వల్ల ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి తీవ్ర గండి పడుతుంది. ఇవన్నీ తెలిసినప్పటికి కూడా రెవెన్యూ సిబ్బంది తమకు ఏమి పట్టినట్లు తమకు వచ్చే ముడుపుల కోసం చూసుకుంటున్నారు. దీనికి తోడు స్థానిక రాజకీయ నాయకులు కూడా చేతులు కలపడంతో ఆ ప్రాంతంలో కబ్జాలుగా యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. జీవీఎంసీ, 13వ వార్డు పరిధిలోగల దారపాలెం సర్వేనెంబర్ 15/12 లో కొండ పోరంబోకు ప్రభుత్వ భూముల పై కన్నేసిన కబ్జాదారులు, ఆ స్థలాలు నువ అప్పనంగా లాక్కునేందుకు తీవ్ర ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు అలాగే రెవెన్యూ సిబ్బందితో చేతులు కలిపి ప్రభుత్వ భూములకు ఎసర పెడుతున్నారు. గతంలో దారపాలెం ప్రభుత్వ స్థలాల్లో విశాఖ జిల్లా కలెక్టర్ 19 ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఇప్పుడు ఆ బోర్డులు తీసేసి ఆ స్థలాలను కబ్జాదారులు ఆక్రమించుకునేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు. చినగదిలి మండలం విఆర్ఓ సత్యం దొర, ఓ రౌడీ షీటర్, ఓ ఎస్సై, స్థానిక కార్పొరేటర్ అండతో కబ్జాదారులు నాలుగు కోట్ల విలువైన 400 గజాల స్థలంలో షెడ్లు నిర్మాణం చేపట్టి వాటికి కరెంట్ మీటర్ వేసి అమ్మకానికి సిద్ధం చేశారు. అంత బహిరంగంగా భూకబ్జా చేసి అక్కడ షెడ్ లను నిర్మిస్తున్నప్పటికీ కూడా రెవెన్యూ యంత్రాంగం చూసి చూడనట్లు వ్యవ హరించడం పలు విమర్శలకు తావిస్తోం ది. రెవెన్యూ సిబ్బంది దృష్టికి రాకుండా ఇక్కడ ఏ విషయం జరగదన్న విషయం అందరికీ తెలుసు. ఈ కబ్జా విషయంపై కొందరు స్థానికులు సంబంధిత అధి కారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ఈ విషయంపై స్థానిక వీఆర్వో సత్యం దొర వివరణ కోరగా



మేము పనుల్లో బిజీగా ఉంటాము, ఆ భూములను చూసుకోవడమే మా పనా, ఏమి రాసుకుంటే రాసుకో అంటూ వల్గర్ గా సమాధానం ఇవ్వడం జరిగింది. విద్యుత్ సప్లై ఏఈ ని వివరణ కోరగా కింద స్థాయి సిబ్బంది నాకు తెలియకుండా మీటర్లు ఇచ్చేసి ఉంటారని సమాధానం ఇచ్చారు. గతంలో రూరల్ తాసిల్దార్ పాల్ కిరణ్ ను ఈ స్థలంపై వివరణ అడగగా 22 ఏ లో ప్రభుత్వ స్థలమని అందులో బోర్డు పెడితే గుర్తు తెలియని వ్యక్తులు తీసి వేసారని అన్నారు. మరుసటి రోజు ఆ స్థలంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసామని, ఆ స్థలాన్ని ఎవరైనా కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పత్రికల ద్వారా హెచ్చరించారు. గత వారం రోజులుగా సీఎం ప్రోగ్రాం లో అధికారులు బిజీగా ఉండడంతో ఈ నిర్మా ణాలు కబ్జాదారులు చేపట్టినట్లు సమా చారం. ప్రభుత్వ స్థలాలు ఆ ప్రాంతంలో ఇదేవిధంగా వదిలేస్తే చాలా ఉన్నాయి. అన్ని కబ్జాకు గురయ్యే అవకాశాలు ఉన్నాయి, కొన్నిచోట్ల హెచ్చరిక బోర్డులు తీసివేశారు. సంబంధిత అధి కారులు వీటిపై దృష్టి సారించి కట్టిన షెడ్లను తొలగించి, ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకుని అక్రమ దారులపై చర్యలు చేపట్టాలని స్థానికుల కోరుతున్నారు.

### మీడియాపై విఆర్వో ఓవర్ యాక్షన్..

ఈ కబ్జా వ్యవహారంపై పై చినగదిలి మండలం వీఆర్వో దొర ను వివరణ అడిగిన మీడియా ప్రతినిధులపై రుస రుసలాడారు. ఆయన మాట తీరు, వ్యవహార శైలి చూస్తుంటే కబ్జాదారులకు కొమ్ముకాస్తున్నట్లు ఉందని స్థానిక ప్రజలే ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఖాళీ భూములను కబ్జాదారులకు అప్పనంగా అప్పజెప్పడంలో వీఆర్వో ప్రమేయం ఉందని పలువురు అంటున్నారు. ఈ వ్యవహారంపై నిలదీసి అడిగితే అంతా నా ఇష్టం, నాకు నచ్చినట్లు ఉంటాను, నాకు నచ్చినట్లు చేస్తాను, నన్ను ఎవరు ఏమి చేయలేరు, మీకు నచ్చింది రాసుకోండి, మీరు నన్ను ఏమీ చేయలేరు అంటూ మీడియాపై ధ్వజమెత్తారు. ఒక విషయంపై వివరణ అడిగితే దానికి అవునో లేక కాదనో సమాధానం చెప్పాల్సింది పోయి మీడియాపై రెచ్చిపోవడం ఆయనకే చెల్లిందంటూ పలువురు మీడియా ప్రతినిధులు పేర్కొంటున్నారు. కబ్జాదారుల నుంచి పెద్ద ఎత్తున ముడుపులు రావడం వల్ల వీఆర్వో వారికి కొమ్ముకాస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

### బినామీ పేర్లతో వీఆర్వో ఆక్రమణలు..?

ఈ ప్రాంతంలో విఆర్వో గా చక్రం తిప్పుతూ బినామీ పేర్లతో ఆక్రమణలకు పాల్పడుతున్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. ఈ ప్రాంతంలో ప్రభుత్వ స్థలం కబ్జా చేయాలంటే వీఆర్వోనే సంప్రదించాలనే ప్రచారం కూడా జరుగుతుండడం విశేషం. రైల్వే జోన్ ప్రాంతంలో ఈయన పేరుమీద నాలుగు స్థలాలు బినామీ పేర్లతో ఉన్నట్లు సమాచారం. ఇంతకుముందు ప్రభుత్వం ఈయన అరాచకాలు గురించి తెలుసుకుని పద్మనాభం మండలం పంపించేశారు.

ఇప్పుడు స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు అండతో రెచ్చిపోతూ కబ్జాదారులకు సహకరిస్తూ వస్తున్నారు. అడ్డగోలుగా అక్రమ సంపాదన చేస్తూ ఆస్తులు కూడబెడుతున్నారు. 13 వ వార్డు పైనాపిల్ కాలనీ కామాక్షి నగర్ లో బినామీ పేరుతో ఒక ఇల్లు ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. దారపాలెంలో జరుగుతున్న భూగబ్జాపై అలాగే వీఆర్వో తో పాటు రూరల్ తహశీల్దార్ పాల కిరణ్ ఈ అక్రమాలపై దృష్టి సారించి, కేసులు నమోదు చేసి, కబ్జా చేసిన ప్రభుత్వ స్థలాలను స్వాధీనం చేసుకోవాలని పలువురు స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ సమగ్ర దర్యాప్తు చేసి అధికారులు మరియు ప్రభుత్వ భూమి కాపాడాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# విశాఖలో దారుణం..!

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

విశాఖలో దారుణం చోటు చేసుకుంది. కంచరపాలెం సంజీవయ్య కాలనీలో జరిగిన ఓ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. అప్పుడే పుట్టిన పసికందును నిర్దాక్షిణ్యంగా ముక్కలు చేసి కాలువలో పడేసారు నిందితులు. ఒక్కో శరీర భాగం కాలువలు ఒక్కోచోట కనిపించడం స్థానికంగా కలకలం రేపింది. అయితే తల బాగా మాత్రం అక్కడ ఎక్కడా కనిపించలేదు. సభ్య సమాజం తలదించుకునే విధంగా ఇంత దారుణానికి ఒడిగట్టిన వారిపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అప్పుడే పుట్టిన పసికందును ఎవరికైనా ఇస్తే పెంచుకునేవారు కదా ఇలా దారుణంగా కాలువలో పడేయడం విచారకరమంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



### కాలువలో బొమ్మగా భావించిన చిన్నారి..

సంజీవయ్య కాలనీలో గురువారం తాత సింహాచలంతో ఈ ఉదయం కొండ మెట్లు దిగుతున్న చిన్నారి కాలువలో శిశువును చూసిన బొమ్మ అని భావించింది. కాలువలో చూసి 'తాత బొమ్మ కావాలి' అని అడిగింది చిన్నారి. బురదలో ఉన్న బొమ్మ ఎందుకమ్మా అని చెప్పి ఆ తాత కాలువలో తొంగి చూసేసరికి శిశువు శరీర భాగాలు ఉన్నట్టు గుర్తించి వెంటనే షాక్ కు గురయ్యాడు. ఈ విషయాన్ని స్థానికులకు తెలియజేయడంతో స్థానిక సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. తాత సింహాచలం మాత్రం ఆ ఘటన చూసి నిర్ఘాంత పోయాడు. తానే మొదటగా శిశువు శరీర భాగాలను చూసినట్లు వెల్లడించారు. ఎవరో శిశువును ముక్కలుగా చేసి అక్కడ పడేసారని ఆవేదన వ్యక్తం చేశారు. అలా చేయాలన్న ఆలోచన ఎలా వచ్చిందో అర్థం కావడం లేదని వాపోయారు. నా మనమరాలు బొమ్మ కావాలని అడిగితే కాలువలో చూసానని అప్పుడే శిశువు శరీర భాగాలు చూడడం జరిగిందన్నారు.

### గుర్తించలేని విధంగా శరీర భాగాలు..

కంచరపాలెం సంజీవయ్య కాలనీలోని కాలువలో గుర్తించిన శిశువు శరీర భాగాలు గుర్తుపట్టలేని విధంగా ఉన్నాయి. కాళ్ళు, చేతులు ముక్కలుగా లభ్యమయ్యాయి. ఆ పరిసర ప్రాంతాలలో ఆశీస్సులు తలభాగం ఎక్కడ కనిపించలేదు. పసికందులు ఇంత దారుణంగా ముక్కలుగా చేసిన చేసిన వారు ఎవరైనా సరే వారిని కఠినంగా శిక్షించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### స్థానికుల భయాందోళన..

సంజీవయ్య కాలనీలో శిశువు ముక్కల ఘటనపై స్థానికుల్లో భయాందోళన మొదలైంది. ముక్కలుగా ఉన్న శిశువును చూసి ఆవేదన వ్యక్తం చేశారు. అర్ధరాత్రి కుక్కలు అరిచాయని కొందరు స్థానికులు చెబుతున్నారు. ఆ సమయంలోనే ఎవరో పడేసి ఉంటారనే అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు. శిశువు వద్దనుకుంటే ఎవరికైనా దత్తత గానీ, అనాథ ఆశ్రమంగాని ఇస్తే బాగుండేదని చెబుతున్నారు. ఇలా అమానుషంగా ముక్కలు చేయాలన్న ఆలోచన దారుణమని అంటున్నారు. ఘటనకు, అమావాస్య ఘడియలకు కారణముందా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

### సీఐ మహా నిర్లక్ష్యం..?

ఈ ఘటనలో స్థానిక సీఐ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందట స్థానికుల ఆరోపిస్తున్నారు. ఉదయం సమాచారం తెలియగానే పోలీసులు వచ్చారు. తర్వాత క్లూస్ టీం కూడా వచ్చింది. డాగ్స్ స్క్వాడ్ మాత్రం రాలేదు. సాయంత్రం 5 తర్వాత తీసుకొచ్చారు. డాగ్స్ ఉన్న పోలీసులు ఘటనా స్థలానికి వెంటనే తీసుకురాలేదు. పొద్దుపోయాక సాయంత్రం డ్రాగ్ స్క్వాడ్ వచ్చి ఇప్పుడు తనిఖీలు చేయడం పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని స్థానికులు అంటున్నారు.

10 గంటల తర్వాత డాగ్ స్క్వాడ్ వచ్చిన ఆధారాలు చేరిగిపోతాయని ఈ కేసులో సీఐ మహా నిర్లక్ష్యం వహించినట్లు తెలుస్తోందని స్థానికులు చెబుతున్నారు.

### ఘటనపై పూర్తి దర్యాప్తు జరగాలి..

ఈ ఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరగాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. చాలా దారుణంగా పసికందును ముక్కలు చేసి కాలువలు పడేయడం హేయమైనా చర్యలు చెబుతున్నారు. వేరే ఎక్కడైనా ముక్కలుగా చేసి ఇక్కడ తీసుకొచ్చి పడేసారా, లేదా ఇక్కడే ఆ పని చేసి కాలువలో పడేసారా అనేదానిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలని కోరుతున్నారు.

### ఆరా తీస్తున్న ఆశా కార్యకర్తలు..!

ఈ ఘటనతో అప్రమత్తమైన ఆశా కార్యకర్తలు స్థానికంగా ఆరా తీస్తున్నారు. స్థానికంగా నలుగురు గర్భిణీలు, మరో ఇద్దరు బాలింతలను గుర్తించారు. అందరిని సంప్రదించి పూర్తిస్థాయిలో ఆశా కార్యకర్తలు ఆరా తీస్తున్నారు. బయట నుంచి వచ్చిన వారి పనే అయి ఉంటుందని అనుమానిస్తున్నారు.

### పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాం..

ఈ కట్టనుపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టామని సి ఐ రవికుమార్ తెలిపారు. అప్పుడే పుట్టిన శిశువు గా గుర్తించినట్లు తెలిపారు. ముక్కలుగా కోసి బాగాలను కాలువలు పడేసిన దుండగులను కచ్చితంగా పట్టుకుంటామని పేర్కొన్నారు. అమానుషంగా శిశువును ముక్కలు చేసి పడేయడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. స్థానికంగా ఉన్న గర్భిణీల వివరాలు ఆరా తీయాలని ఆశ కార్యకర్తలకు సూచించామని చెప్పారు.

### స్థానికుల పనా..?

బయట నుంచి ఎవరైనా వచ్చి ఇక్కడ పడేసి వెళ్లిపోయారా అనేదానిపై తేలాల్సి ఉందన్నారు. శిశువు శరీర భాగాలను పోస్టుమార్టం కోసం తరలించినట్లు చెప్పారు. డిఎన్ఏ ఆధారంగా శిశువు ఎవరిది అనేది తెలుస్తుందని పేర్కొన్నారు.

## నేడు శాసన సభాపక్ష పిటీషన్ల కమిటీ పర్యటన




**విశాఖ సిటీ, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ కె. రఘురామ కృష్ణరాజు అధ్యక్షతన శాసన సభాపక్ష పిటీషన్ల కమిటీ నేడు విశాఖపట్నం జిల్లాలో పర్యటించనుంది. సమగ్ర భూ సర్వే అంశంపై చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చేసిన ఫిర్యాదు పరిశీలనలో భాగంగా జిల్లాకు వస్తున్న కమిటీ ఉదయం 11.00 గంటలకు కలెక్టరేట్ మీటింగు హాలులో జిల్లా అధికారులతో సమావేశం కానుంది. సమగ్ర భూ రీసర్వే, ఇతర భూ సంబంధిత అంశాలపై సర్వే అండ్ ల్యాండ్ రికార్డు విభాగం, రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్షించి, ఫిర్యాదులు స్వీకరించనుంది. కమిటీ అధ్యక్షుడు, డిప్యూటీ స్పీకర్ కె. రఘురామ కృష్ణరాజు, సభ్యులు గంటా శ్రీనివాసరావు, గురజాల జగన్ మోహన్, కొణతాల రామకృష్ణ, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, పల్లా శ్రీనివాసరావు, పి. విష్ణుకుమార్ రాజు విచ్చేస్తున్నారు. కమిటీ పర్యటనకు తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు.

## అనంత పద్మనాభ స్వామి హుండీ లెక్కింపు

మొదటిపేజీ తరువాయి



అనంత పద్మనాభ స్వామి వారి హుండీ లెక్కింపు కార్యక్రమం గురువారం ఉదయం 11 గంటలకు నిర్వహించారు. హుండీల ద్వారా 4,11,660 రూపాయలు, దర్శనం టికెట్స్ మరియు విరాళాలు ద్వారా 2,37,360 రూపాయలు మొత్తం 6,49,020 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి పి ఎల్ ఎన్ రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల అధ్యక్షుడు కాళ్ళ నగేష్ కుమార్, ఆలయ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కంటుబోతు సుమంత్ నాయుడు, కూటమి నాయకులు బుగత వెంకట్రావు,హంస మహేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఏయూ డెల్టా స్టడీస్ ఇనిస్టిట్యూట్ కు ఓఎన్ జి సి పరిశోధన ప్రాజెక్ట్

**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** చమురు సహజ వాయువు సంస్థ ఓఎన్ జిసి కృష్ణా గోదావరి బేసిన్ రాజమహేంద్రవరంకు సంబంధించిన భారీ పరిశోధన ప్రాజెక్టును ఆంధ్రవిశ్వవిద్యాలయం డెల్టా అధ్యయన సంస్థ కు అందించింది. ప్రతిష్టాత్మకమైన 1.1 కోట్ల రూపాయల పరిశోధన ప్రాజెక్టను ల భించడం పట్ల ఏయూ వీసీ ఆచార్య జి.పి. రాజశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. కృష్ణా-గోదావరి కె.జి, పి. జి బేసిన్ డెల్టా ప్రాంతాలలో హైడ్రోకార్బన్ అన్వేషణ వినియోగం కారణంగా సంభవించే భూమి కుంగిపోయే అవకాశం ఉన్న ప్రాంతాలను అధ్యయనం చేసి, గుర్తించడం ఈ పరిశోధన ప్రధాన ఉద్దేశ్యం. ఈ ప్రాజెక్ట్ ఐదు సంవత్సరాల కాలపరిమితి కలిగి ఉంది. అదే విధంగా కెజి బేసిన్ అంతటా ఏర్పాటు చేయబడిన పర్యవేక్షణ కేంద్రాల మానిటరింగ్ స్టేషన్స్ వద్ద పరిశోధనలు చేస్తుంది. భూమి యొక్క నిలువు కదలికలను వెర్టికల్ మూవ్మెంట్ కచ్చితంగా పర్యవేక్షించడానికి అంచనా వేయడానికి సింథటిక్ అపెర్చర్ రాడార్ ఎస్ ఏ ఆర్ ఇంటర్ఫెరోమెట్రీ మరియు కెజిపిఎస్. కె జి పి ఎస్. ఆధారిత ఫీల్డ్ అధ్యయనాలు వంటి అధునాతన సాధనాలను ఉపయోగిస్తారు. ఈ సాంకేతికతలు భూమి కుంగిపోయే నమూనాలను సబ్సిడెన్స్ పట్టెర్న్అర్థం చేసుకోవడానికి కీలకమైన ఖచ్చితమైన డేటాను అందిస్తాయని భావిస్తున్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలు జరపుకుంటున్న సంవత్సరంలో ఇటువంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టు లభించడం పట్ల ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పి. రాజశేఖర్, ఏయూ డెల్టా స్టడీస్ సెంటర్ సంచాలకులు ఆచార్య కె. సత్యనారాయణ రెడ్డిని ఈ సందర్భంగా అభినందించారు.

# నేడు మహా కౌన్సిల్

**విశాఖపట్నం, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** నగరంలో స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్లు రానున్నాయి. చిరువ్యాపారులకు చేయూతనిచ్చేలా ఆకర్షణీయంగా ఫుడ్ జోన్లు ఏర్పాటు కానున్నాయి. తొలి దశలో విశాఖ పాత జైల్ రోడ్డు, ఎండాడ, దువ్వాడ ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేయాలని జీవీఎంసీ అధికారులు నిర్ణయించారు. దీనిపై కౌన్సిల్‌లో చర్చించి ఆమోదించడానికి అజెండాలో చేర్చారు. నగర మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం శుక్రవారం జరగనుంది. ఉదయం 11 గంటలకు జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో నిర్వహించనున్నారు. ఇందులో చర్చించేందుకు 90 అంశాలతో అజెండాను సిద్ధం చేశారు. దీంతో పాటు మరికొన్ని అంశాలతో టేబుల్ అజెండాను కూడా సిద్ధం చేశారు. ఈ అజెండాలో స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్ల అంశాలతో పాటు పొరుగు సేవల ఉద్యోగుల వేతనాలు, నగరంలో పలు వార్డుల్లో రహదారుల నిర్మాణాలు, కొన్ని చోట్ల రోడ్ల మరమ్మతులు, ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన అంశాలను చేర్చారు.

**మూడు చోట్ల స్మార్ట్ మార్కెట్లు..**ఆపరేషన్ లంగ్స్ పేరుతో జీవీఎంసీ అధికారులు నగరంలో రోడ్లపై ఉన్న బడ్డీలను తొలగించారు. దీంతో చిరు వ్యాపారుల జీవనాధారం దూరమైందని అందరూ ఆందోళన చెందారు. వీటి స్థానంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేకంగా స్థలాలను గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో అన్ని హంగులు, సౌకర్యాలతో జీవీఎంసీ స్వయంగా స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందులో పాత జైలు రోడ్డులో రూ.6 కోట్లతో 110 యూనిట్లు నెలకొల్పనున్నారు. ప్రతి యూనిట్ 8“10 విస్తీర్ణంలో మాడ్యులర్ కంటైనర్ మోడల్‌లో నిర్మించనున్నారు. అలాగే ఇందులో సోలార్ శక్తితో లైటింగ్, డిజిటల్ చెల్లింపుల సదుపాయాం, వ్యర్థ నిర్వహణ, శానిటేషన్ సౌకర్యాలు, తాగునీరు, విశ్రాంత స్థలం, సీసీ కెమెరా భద్రత, బ్రాండింగ్/సైన్‌బోర్డ్ స్థలం, పచ్చదనంతో కూడిన పరిసరాల అభివృద్ధి, వ్యాపారుల డిజిటల్ రిజిస్ట్రేషన్, శిక్షణ, ఎఫ్ఎస్ఎస్ఏఐ సర్టిఫికేషన్ వంటి సదుపాయాలు కల్పించనున్నారు. అలాగే దువ్వాడ ఫ్లై ఓవర్ కింద రూ.4 కోట్లతో 70 యూనిట్లు, ఎండాడ వద్ద ఆర్ఆర్ఆర్ సెంటర్ సమీపంలో రూ.4 కోట్లతో 70 యూనిట్లు ఏర్పాటు చేయనున్నారు. వీటిపై శుక్రవారం జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో చర్చించి ఆమోదించనున్నారు. వీటితో పాటు రెండో దశలో మరికొన్ని ప్రాంతాల్లో కూడా ఈ స్మార్ట్ మార్కెట్లను అభివృద్ధి చేయనున్నారు.

**మౌలిక సదుపాయాలపై దృష్టి..**నగరంలో పలు రహదారుల అభివృద్ధి, మరమ్మతులకు సంబంధించిన అంశాలను అజెండాలో చేర్చారు. ప్రధానంగా దీర్ఘకాలంగా అభివృద్ధికి నోచుకోని వేపగుంట బీఆర్‌టీఎస్ రోడ్డు నుంచి జుత్తాడకు 80 అడుగుల రోడ్డును నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అలాగే వేపగుంట నుంచి పినగాడి మధ్య 3.3 కిలోమీటర్లు రహదారి నిర్మాణానికి పరిపాలన అనుమతులు, ఇలా అనేక ప్రాంతాల్లో రోడ్ల విస్తరణ, మరమ్మతులు, ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన అంశాలపై చర్చించి ఆమోద ముద్ర వేయనున్నారు.

# భాగస్వామ్య సదస్సు విజయం అందరిదీ

**విశాఖ సిటీ, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** ఈ నెల 14, 15 తేదీల్లో జరిగిన భాగస్వామ్య సదస్సు జయప్రదానికి క్రింది ఉద్యోగి నుండి పై స్థాయి, ఆ పై ఉన్నతాధికారుల సమష్ఠి కృషి వల్లనే విజయవంతమైందని జిల్లా కలక్టర్ ఎం ఎన్ హరిద్ర ప్రసాద్ కొనియాడారు. బుధవారం రాత్రి వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాలో అభినందన సభ నిర్వహించారు. సదస్సు విజయవంతంలో అందరి శ్రమ దాగి ఉందని వారందరికీ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అభినందనలు,కృతజ్ఞతలు తెలిపారు. పోలీస్ కమిషనర్, జీవీఎంసీ కమిషనర్, జాయింట్ కలెక్టర్ తనవెంట ఉన్నందున కార్యక్రమం విజయవంతంగా ముగిసిందన్నారు. వారు అన్నివేళలా వెన్నుదన్నుగా నిలిచారని గుర్తు చేసుకున్నారు. అటు అధికార యంత్రాంగం, ఇటు సీఐఐ ప్రతినిధులు సమన్వయం వహించారని, పరస్పరం సహకారం అందించారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా అధికార యంత్రాంగానికి తగిన విధంగా మార్గదర్శకాలు జారీ చేశామని, తగిన విధంగా అధికార యంత్రాంగం అభినందనీయ పాత్ర పోషించిందని కొనియాడారు. పేరుపేరునా ప్రతి ఒక్కరికీ ఈ వేదిక నుంచి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జాయింట్




కలెక్టర్ కె. మయూర్ అశోక్ లు మాట్లాడారు. కార్య క్రమ నిర్వహణలో వారి అనుభవాలను పంచుకున్నారు. జిల్లా కలెక్టర్ సరైన మార్గదర్శకత్వంలో అందరినీ నడిపించారని గుర్తు చేశారు. అనంతరం భాగస్వామ్య సదస్సు నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచిన అధికారులకు, ఇతర ఉద్యోగులకు కలెక్టర్, సీపీ, జేసీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు.

# వచ్చే ఐఎఫ్ఆర్ ను సమన్వయంతో విజయవంతం చేద్దాం

**విశాఖ సిటీ, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** 2025 ఫిబ్రవరి 15 నుంచి 20 వరకు జరగనున్న ఐఎఫ్ఆర్ (ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ) ను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా, నేవీ యంత్రాంగం సమన్వయంతో కలిసి కట్టుగా పని చేయాలని జిల్లా కలక్టర్, నేవీ ఉన్నతాధికారులు ఆదేశించారు. విశాఖపట్నం జిల్లా కలెక్టరేట్ మీటింగు హాలులో గురువారం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధ్యక్షతన ఐఎఫ్ఆర్ సమీక్షా సమావేశం జరిగింది. సమావేశంలో జేసీ కె. మయూర్ అశోక్, వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్, డీసీపీ మణికంఠ చందోలు, నేవీ ఉన్నతాధికారులు కమొండర్స్ అమీ మాథ్యూ, రజ్నీష్ శర్మ, కెప్టెన్ ఎండీ అనూప్రజ్, కమాండర్లు వైకె కిశోర్, ప్రవీణ్ కుమార్, మనోజ్ కుమార్, కె.ఎన్. మొహంతే, లెఫ్టినెంట్ కమాండర్ వీరేందర్ కుమార్ తదితర అధికారులు ఉన్నారు. ఇరు డిపార్ట్ మెంట్లు చేయాల్సిన ఏర్పాట్లపై సుదీర్ఘంగా సమావేశంలో చర్చించారు. రాష్ట్రపతి, ప్రధాని, రక్షణ మంత్రి, గవర్నర్, ముఖ్యమంత్రి, ఇతర రాజకీయ, అధికార ప్రముఖులు రానున్న నేపథ్యంలో సంబంధిత భద్రతా ఏర్పాట్లపై సుదీర్ఘంగా సమీక్షించుకున్నారు. ఎవరెవరు ఏయే పనులు చేయాలో, ఏ విధంగా సమన్వయం చేసుకోవాలో ప్రాథమికంగా నిర్ణయించారు. కమెండర్ అమీ మాథ్యూ ఫ్లీట్ రివ్యూ -2026, మిలాన్ నిర్వహణ, అథితుల రాక తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. సుమారు 100 మిత్ర దేశాల నుంచి అతిథులు విచ్చేస్తారని వారందరికీ రవాణా, వసతి సదుపాయం కల్పించాల్సి ఉందన్నారు. ఫిబ్రవరి 15 నుంచి 20వ తేదీ వరకు మిలాన్ విలేజ్ కార్యక్రమం కొనసాగుతుందని, 18న రాష్ట్రపతి ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ, 19న సిటీ పరేడ్ తో పాటు, మిలాన్ ప్రారంభోత్సవం ఉంటుందని చెప్పారు. 19, 20వ తేదీల్లో మిలాన్ హార్బర్ ఫేజ్ ఉండగా, 21 నుంచి 25వ తేదీల వరకు సీ ఫేజ్ ఉంటుందని స్పష్టం చేశారు. ఐఎఫ్ఆర్ - 20226, మిలాన్ నేపథ్యంలో కాన్వెంట్ జంక్షన్ నుంచి మారుతీ జంక్షన్ వరకు, అక్కడి నుంచి నేవల్ ఫేస్, హార్బర్ ఫేస్ వరకు ఎన్.హెచ్.ఎ.ఐ., పోర్టు పరిధిలోని రోడ్ల అభివృద్ధి పనులు పూర్తి చేయాల్సి ఉందని కలక్టర్ పేర్కొన్నారు. ఫ్లై ఓవర్ పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. సివిల్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ పక్కాగా చేయాలని, పార్కింగ్, శానిటేషన్, సిటీ బ్యూటిఫికేషన్ పనులు సమన్వయంతో చేయాల్సి ఉందన్నారు. పలు అంశాలపై జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ జిల్లాలోని వివిధ విభాగాల అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇప్పటి నుంచే సంబంధిత పనులను పూర్తి చేసుకోవాలని సూచించారు. ఐఎఫ్ఆర్ తో పాటు, మిలాన్ వేడుకలు కూడా జరుగుతాయి కాబట్టి, దానికి సంబంధించిన ఏర్పాట్లు కూడా చేసుకోవాలన్నారు. ఎన్.హెచ్.ఎ.ఐ., గెయిల్, హెచ్పీసీఎల్ తదితర సంస్థల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని నిర్దేశించారు. రోడ్లు, డ్రెయిన్లు, కాలువల ఆధునికీకరణ, ప్రస్తుతం పోర్టు రోడ్డులో మారుతీ జంక్షన్ వద్ద చేపడుతున్న వంతెన, కల్వర్టుల పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఆయల్, గ్యాస్ పైప్ లైన్ల మార్పులు, కేబుళ్ల మార్పు, ఇతర ప్రక్రియలను ప్రణాళికాయుతంగా చేపట్టాలని చెప్పారు. భద్రతాపరమైన చర్యలు పకడ్బందీగా ఉండాలని, కేంద్ర సంస్థల ప్రతినిధులు, పోలీసులతో సమన్వయం చేసుకోవాలని, ఎలాంటి లోపాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. సమావేశంలో ఇండియన్ నేవీ, పోలీసు, ఎన్.హెచ్.ఎ.ఐ., గెయిల్, హెచ్పీసీఎల్, బీపీసీఎల్ ప్రతినిధులతో పాటు, ఇన్చార్జి ఆర్డీవో సుధాసాగర్, ఎన్.హెచ్.ఎ.ఐ. పీడీ ప్రభత్ రంజన్, ఇతర విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 10 వేల జరిమానా



**రామభద్రపురం, నవంబరు 20 (మేజర్ న్యూస్) :** ఇటీవల జరిపిన వాహన తనిఖీల్లో మద్యం సేవించి వాహనం నడిపిన సాలూరు పట్టణంలోని గాడివీధికి చెందిన అయ్యల సోమయాజుల అజయ్కుమార్కు సాలూరు కోర్టులో రూ. 10 వేల జరిమానా విధిస్తున్న తీర్పు వెల్లడైనట్టు ఎస్ఐ వెలమల ప్రసాదరావు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అలాగే హెల్మెట్ తప్పనిస1గా ధరించాలని కోరారు.

## కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంఈఓ



**తెర్లాం నవంబర్ 20 మేజర్ న్యూస్ :** స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు గురువారం పాఠశాలలో జరుగు ఎస్. ఎ-1 పరీక్ష తీరు పరిశీలించారు. ఈ సందర్భంగా పదవ తరగతి బాలికలు వచ్చే ఏడాది జరుగు పబ్లిక్ పరీక్షలకు వారు ఏ విధమైన ప్రిపరేషన్ తీసుకుంటున్నారు ప్రత్యేక అధికారిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా హాజరు పట్టి స్టోర్ రూము స్టాక్ వివరాలు బాలికల ఆరోగ్య స్థితిగతులపైన అడిగి తెలుసు కున్నారు. అనంతరం వసతి భోజన సౌకర్యంపైన పిల్లలని అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్ల నిర్వహణ తాగునీరు పరిశుభ్రత వాటిపై దృష్టి సారించి పిల్లలకు ఎలాంటి అనారోగ్య పరిస్థితుల రాకుండా ఎప్పటికప్పుడు వారికి వైద్య పరీక్షలు జరిపించి ఆరోగ్యవంతులుగా ఉండేలా చూడాలని ఆయన కేజీబీవీ పాఠశాల ప్రత్యేక అధికారిణి కి సూచించారు. అన్ని రకాల పరిశీలనపై పాఠశాల నిర్వహణ బాగుందని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అతనితోపాటు ప్రత్యేక అధికారిణి మహిళ ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

## కాళికాదేవికి ప్రత్యేక పూజలు



**పూసపాటిరేగ, నవంబర్ 20, మేజర్ న్యూస్ :** మండలంలోని పురాతన ద్వాదశ దేవాలయం చేసి ఉన్న శ్రీ కాళికాదేవి అమ్మవారికి కార్తీక అమావాస్య పర్వదిన సందర్భంగా ప్రత్యేక పూజలను గురువారం నిర్వహించారు. ప్రతినెల అమావాస్యతో పాటు పౌర్ణమి పర్వదినాలలో అమ్మవారికి ప్రత్యేక పూజలను ఆలియా దేవస్థానం నిర్వహిస్తూ వస్తోంది. అందులో భాగంగా కార్తీక మాసం చివరి అమావాస్య పర్వదినం కావడంతో అమ్మవారికి వివిధ వర్ణాలతో కూడిన శుద్ధోదక స్నానాన్ని ఆలయ ప్రధాన అర్చకులు కొమ్మాపల్లి కామేశ్వర శర్మ ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. అనంతరం అమ్మవారికి ప్రత్యేక అలంకరణ నిర్వహించి దేవి ఖడ్గమాలతో పాటు అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలను కూడా ఆలయ ప్రధాన అర్చకులు కామేశ్వర శర్మ అందజేశారు.

# నువ్వా నేనా సై

- మూంజేరు కాలువ సమస్య తీవ్ర ఉద్రిక్తత
- రెండు వర్గాల మధ్య బీభత్స పోరు
- కారాలు, రాళ్లతో దాడులు







**భోగాపురం, నవంబర్ 20, మేజర్ న్యూస్ :** ప్రశాంత వాతావరణంలో ఉన్న ఆ గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. చరిత్రలో లేనివిధంగా అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. భోగాపురం మండలం ముంజేరు పంచాయతీలోఒక కాలువ సమస్య రెండు వర్గాల మధ్య కొట్లాటకు దారితీసింది. ఇదే గ్రామంలో సిద్దార్ధనగర్ కాలనీ వైపు కాలువ నిర్మాణానికి ఒక వర్గం ప్రయత్నించగా, మరో వర్గం ససేమీరా ఒప్పుకోలేదు. రెండు రోజుల క్రితం తమకు న్యాయస్థానం నుంచి నిర్మాణానికి ఆర్డర్స్ వచ్చాయని ఒక వర్గం కాలువ నిర్మించేందుకు ముందుకొచ్చారు. అయితే దానిని అడ్డుకోవడంలో మరో వర్గం విశ్వ ప్రయత్నాలు చేసి అడ్డుకోగలిగింది. దీనిపై రెవెన్యూ పోలీసు శాఖ అధికారులు కలసి చర్చించారు. ఇంతలో గురువారం ఉదయం ఒకసారిగా ఒక వర్గానికి చెందినవారు కాలువ నిర్మాణాన్ని చేపట్టేందుకు ముందుకు రావడంతో మరో వర్గీయులు ఎదురు దాడికి దిగారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య తీవ్ర తోపులాటలు జరిగాయి. పోలీసులు సైతం జోక్యం చేసుకుని ఇరువర్గాలను ఆపినప్పటికీ కూడా వారంతా సహనం కోల్పోయి మరి ఒకరి మీద ఒకరు కాలు దువ్వకున్నారు. ఇంతలో కొందరు మహిళలు తమపై దాడి చేస్తున్నారా అంటూ కారం తెచ్చి వారి మీద జల్లే ప్రయత్నం చేయగా, మరికొందరు వాళ్లు రువ్వే పరిస్థితికి దిగారు. కాలువ నిర్మాణానికి ఎలాగూ తగ్గడం లేదని కొందరు జిల్లా కేంద్రానికి వెళ్లి ఎస్సీ కమిషనర్ను కలిసి ఫిర్యాదు చేశారు. అక్కడినుండి ఎస్పీని కలసి జరుగుతున్న అన్యాయాన్ని గూర్చి ఫిర్యాదు మూలకంగా తెలియజేశారు. ఇక కాలువ నిర్మాణానికి సంబంధించి, జరుగుతున్న ఉద్రిక్తత పై ఉన్నతాధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

# అనధికార లేఅవుట్లపై టౌన్ ప్లానింగ్ అధికారుల కొరడా





**విజయనగరం కార్పొరేషన్ నవంబర్ 20 మేజర్ న్యూస్ :** నగరంలో అనధికార లే అవుట్లపై టౌన్ ప్లానింగ్ అధికారులు కొరడా ఝులిపించారు. నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాలతో రంగంలోకి దిగిన ప్రణాళిక సిబ్బంది గురువారం నగరంలోని కే ఎల్ పురం ప్రాంతంలో అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన లేఅవుట్ హద్దు రాళ్ళను తొలగించారు. అలాగే ప్రధాన రహదారి హద్దులను ఆక్రమించి వేసిన సిమెంట్ పోల్స్ ను, ఫెన్సింగ్ ను తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ ప నల్లనయ్య మాట్లాడుతూ లే అవుట్లు వేయాలంటే తప్పనిసరిగా ప్రణాళిక విభాగం నుండి అనుమతులు తీసుకోవాల్సిందేనని చెప్పారు. అయితే కొందరు ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ అనధికారికంగా లే అవుట్లు వేస్తున్నట్లు గుర్తించామన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో తెలుసుకున్న అంశాలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ప్రణాళిక విభాగ అధికారులు, సిబ్బందికి ఆదేశించామన్నారు. దీంతో కేఎల్ పురంలో అనధికారికంగా ఏర్పాటు చేసిన లేఅవుట్ ను తొలగించామన్నారు. నోటీసులు కూడా జారీ చేస్తామన్నారు.

## పచ్చదనం, పరిశుభ్రత గ్రామాలుగా తీర్చిదిద్దాలి



**నెల్లిమర్ల, నవంబరు 20, మేజర్ న్యూస్ :** పచ్చదనం, పరిశుభ్రత గ్రామాలను తీర్చిదిద్దడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీఓ రామకృష్ణ రాజు వెల్లడించారు. నెల్లిమర్ల మండల పరిషత్ కార్యాలయంలో గ్రామైఖ్య సంఘాలకు పచ్చదనం, పరిశుభ్రతపై గురువారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామపంచాయతీలను పరిశుభ్రంగా మార్చాలని పిలుపునిచ్చారు. రాష్ట్రస్థాయి మార్గదర్శకత్వంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ శిక్షణా సంస్థ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. అందులో భాగంగా గ్రామాల పరిశుభ్రత, చెత్తను సంపదగా మలచడం, పర్యావరణ స్థిరత్వం సాధన వంటి అంశాలపై విపులంగా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని వెల్లడించాడు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కేన్సర్ వంటి ప్రాణాంతక జబ్బులు వస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యపై ఏకాగ్రత ఉండాలి తద్వార ఉన్నత లక్ష్యాలు



**చీపురుపల్లి నవంబర్ 20, మేజర్ న్యూస్ :** విద్యార్థులు ఏకగ్రతతో విద్యను అభ్యసించడం ద్వారా ఉన్నత లక్ష్యాలు సాధించగలరని ఎంపీడీవో ఇప్పల వలస సురేష్ అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా చీపురుపల్లి శాఖ గ్రంథాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదివిన సమయం తక్కువగా ఉన్నప్పటికీ ఏకగ్రతతో చదివి భవిష్యత్తులో ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వివిధ రకాల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బూసి నాయుడు, లైబ్రేరియన్ ఎం ఉషారాణి మాట్లాడుతూ విద్యార్థులు తరగతి పాఠాలతో పాటు గ్రంథాలయంలో గల పుస్తకాలను చదువుకోవడం వలన భవిష్యత్తులో పోటీ పరీక్షలను సులువుగా ఎదుర్కో గలరన్నారు. గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్, విద్యాశాఖ సిబ్బంది, గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రత్యక్ష దైవం సూర్యనారాయణ స్వామివారి ఉత్సవాలకు జాగ్రత్తల సమీక్ష

- వేడి భారీ రద్దీని దృష్టిలో పెట్టుకుని సమగ్ర చర్యలు
- శాంతిభద్రతలపై అధికారులు ప్రత్యేక దృష్టి
- అధికారులతో కలిసి స్థల పరిశీలన చేసిన ఎస్పీ మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే గోండు శంకర్



**శ్రీకాకుళం, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** ప్రత్యక్ష దైవం శ్రీ సూర్యనారాయణ స్వామివారి రథసప్తమి వేడుకలు సమీపిస్తున్న నేపథ్యంలో, ఉత్సవాలు ఎలాంటి అంతరాయం లేకుండా, భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా నిర్వహించేందుకు అధికారులు కసరత్తులు ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ మహేశ్వర్ రెడ్డి, శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే గోండు శంకర్ గురువారం ఆలయ పరిసర ప్రాంతాలను సందర్శించి జరుగుతున్న ఏర్పాట్లను సమీక్షించారు. భారీ భక్త జనసందోహం రావడం, వాహన రద్దీ అధికంగా ఉండే అవకాశాలను దృష్టిలో పెట్టుకుని, ట్రాఫిక్ డైవర్షన్లు, భక్తుల రాకపోకలు సులభం అయ్యేలా ప్రత్యేక మార్గాలు, పార్కింగ్ స్థలాలు, అత్యవసర సేవలు, ఆరోగ్య బృందాలు, వైద్య శిబిరాలు, అగ్నిమాపక సిబ్బంది వంటి అన్ని విభాగాల ఏర్పాట్లను వారు ప్రత్యక్షంగా పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లపై ఎస్పీ దృష్టి ఎస్పీ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ "ప్రతి సంవత్సరం రథసప్తమి రోజున భారీ రద్దీ నమోదవుతుంది. గతంలో ఎక్కడ సమస్యలు ఎదురయ్యాయో అవి రిపోర్టుల రూపంలో మా వద్ద ఉన్నాయి. వాటిని అధ్యయనం చేసి ఈసారి మరింత కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నాం. భక్తుల భద్రత మా ప్రథమ కర్తవ్యం. పోలీసులు, ట్రాఫిక్ సిబ్బంది, ప్రత్యేక బృందాలు 24 గంటలు విధుల్లో ఉంటాయి" అని పేర్కొన్నారు.

**- అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలి : ఎమ్మెల్యే గోండు శంకర్ మాట్లాడుతూ**

"సూర్యనారాయణ స్వామివారి రథసప్తమి జిల్లా ప్రజలకు అత్యంత ముఖ్యమైన ఉత్సవం. భక్తుల సౌకర్యం కోసం నీరు, శానిటేషన్, టెంట్లు, విశ్రాంతి గదులు, వైద్య సేవలు, ప్రకటనా వ్యవస్థ వంటి అన్ని శాశ్వత, తాత్కాలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నాం. ఏ శాఖలోనూ నిర్లక్ష్యం ఉండకుండా ప్రతి అధికారి తమ బాధ్యతను సమర్థంగా నిర్వర్తించాలి" అని అధికారులను ఆదేశించారు. అదనపు పోలీసు సిబ్బందిని ఇతర మండలాల నుండి కేటాయించడం, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ, డ్రోన్ కెమెరాల ద్వారా జనసందోహంపై నిఘా, ట్రాఫిక్ నియంత్రణ కోసం బారికేడింగ్, అత్యవసర మార్గాలను ఖాళీగా ఉంచడం వంటి కీలక అంశాలను ఎస్పీ స్వయంగా పరిశీలించారు. ఉత్సవానికి వచ్చే భక్తుల సౌకర్యం కోసం తాగునీటి బండ్లు, వైద్య బృందాలు, అంబులెన్సులు, హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలని అధికారులు స్థానిక సిబ్బందికి సూచనలు ఇచ్చారు. అదేవిధంగా, మహిళల భద్రత కోసం ప్రత్యేక షీ టీమ్స్, చైల్డ్ హెల్ప్ బూత్స్ కూడా ఏర్పాటు చేయాలని ఎస్పీ ఆదేశించారు. భక్తుల రద్దీకి ప్రత్యేక చర్యలు %జూ% జీ.వి. ప్రసాద్ మాట్లాడుతూ "రథసప్తమి రోజున లక్షల్లో భక్తులు వచ్చే అవకాశం ఉంది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శాశ్వత, తాత్కాలిక సదుపాయాలను విస్తృతంగా ఏర్పాటు చేస్తున్నాం. క్యూలైన్ షెల్టర్లు, తాగునీటి సదుపాయాలు, అత్యవసర వైద్య సేవలు, పార్కింగ్ ప్రాంతాలు, స్నాన ఘాట్లు, శానిటేషన్ ఏర్పాట్లు అన్నీ సమగ్రంగా చేయబడుతున్నాయి" అని తెలిపారు. స్థానిక అధికారులు, దేవస్థాన కమిటీ సభ్యులు, పోలీసు ఉన్నతాధికారులు ఈ పరిశీలనలో పాల్గొన్నారు. రథసప్తమి రోజున భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసేలా అధికార యంత్రాంగం సన్నద్ధమవుతోంది.

# మెడికల్ కాలేజీల ప్రైవేటు కరణ ను వ్యతిరేకిద్దాం

- రచ్చబండ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి




**పాతపట్నం, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో వైయస్సార్ పార్టీ నిర్వహిస్తున్న రచ్చబండ కార్యక్రమం ద్వారా కోటి సంతకాల సేకరణ చేస్తూ మెడికల్ కళాశాలల ను ప్రైవేటీకరణను వ్యతిరేకించి జగనన్నకు అండగా నిలుద్దాం అంటూ రచ్చబండ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి పిలుపునిచ్చారు పాతపట్నం పంచాయితీ అచ్యుతాపురంలో గురువారము జరిగిన రచ్చబండ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పేద విద్యార్థి వైద్య విద్య పొందేందుకుగాను అదే విధంగా నిరుపేద కుటుంబాలు వైద్యం పొందేందుకు ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ఎంతో అవసరమని ఇటువంటి వాటిని ప్రైవేటు కరణ చేయడం రాష్ట్ర ప్రజల దురదృష్టకరంగా భావించాలని అన్నారు అచ్యుతాపురం లో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో ప్రతి ఒక్కరిచే అభిప్రాయ సేకరణ చేసి సంతకాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు సవిరి గాన ప్రదీప్ ఆర్టిఐ నియోజకవర్గ అధ్యక్షులు ఏనుగు తల సూర్యం కల్చరల్ చైర్మన్ పద్ద నేతాజీ మండల పార్టీ ఉపాధ్యక్షులు గోకవలస రాము పలుకు మోహనరావులు మజ్జి వరదరాజు మజ్జి తిరుపతిరావు ఎంపీటీసీ ప్రతినిధి అమర వెంకట రమణ ఇప్పి నారాయణరావు హిరమండలం మండల పార్టీ అధ్యక్షుడు మీసాల రామకృష్ణ కొత్తూరు మండల పార్టీ అధ్యక్షులు ఆనందరావు చింతాడ త్రినాధరావు గేదెల గోవిందరావు తమ్మిరెడ్డి వంశీ పిన్నింటి ఫల్గుణ రావు సింహాద్రి పెద్దింటి నాగేశ్వరరావు పైల కిరణ్ కుమార్ లతోపాటు వైసిపి కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# మురుగు కాలువలు శుభ్రం చేయించిన సర్పంచ్

**కొత్తూరు, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ అభివృద్ధి అధికారి నీరజ సూచనలు మేరకు మండలం పరిధి లో గల కర్లెమ్మ పంచాయతీ యన్ యన్ కాలనీకి వెళ్లే రహదారి కి ఆనుకొని ఉన్నా మురుగు కాలువలో పేరుకు పోయిన వ్యర్థాలను సర్పంచ్ యల్ భగవాన్ దాసు నాయుడు పర్యవేక్షనలో తొలగించారు. కాలువ లో పంచాయతీ పరిధిలో గల చిరు వ్యాపారస్తులు వ్యర్థాలు వేస్తే కఠిన చర్యలు తీసుకొంటామని సర్పంచ్ భగవాన్ దాసు నాయుడు హెచ్చరించారు. పారిశుధ్య కార్మికులు వ్యర్థాలు తొలగిస్తున్నా వ్యాపారులు వ్యర్థాలు కాలువలో వేస్తున్నారని ఆయన మండి పడ్డారు. కాలువలో వేస్తున్న ప్లాస్టిక్ వ్యర్థాలు వేయడం వలన అనేక ఇబ్బందులు కాలనీ వాసులు పడుతున్నారని ఆయనన్నారు.ఈ కాలువ లో వ్యర్థాలు పేరుకు పోవడం వలన కాలువ ద్వారా పంట పొలాలకు వెళ్లే నీరు ప్రవహించడం లేక పోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ అన్నారు. కాలనీ వాసులు ఇండ్లలోని చెత్త కాలువ లో వేయకుండా చెత్త వాహనం లో వేయాలని అన్నారు. కాలనీ వాసులు కాలువ లో చెత్త వేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.కాలువ శుభ్రం చేయించిన సర్పంచ్ కు యంపిడిఓ నీరజ అభినందించారు.








## వెంకన్న సేవలో అచ్చెన్న దంపతులు



**కోటబొమ్మాళి , నవంబరు 20, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సతీసమేతంగా గురువారం దర్శించుకున్నారు. ఆయన వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో శ్రీవారి సేవలో పాల్గొన్నారు. తితిదే అధికారులు ఆయనను సాంప్రదాయకంగా స్వాగతం పలికి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీవారి దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో అచ్చెన్న దంపతులకు పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి, మంత్రి దంపతులను సత్కరించారు. ఆయన తితిదే ఉన్నతాధికారులతో ముచ్చటించి భక్తుల సౌకర్యాలను, ఆలయ విశిష్టతను తెలుసుకున్నారు.

## ప్రతి ఇంటికి త్రాగునీరు అందించటమే జల జీవన లక్ష్యం

- ఎచ్చర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్



**రణస్థలం, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** రణస్థలం మండలం రణస్థలం పంచాయతీ లో గురువారం జల జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి త్రాగునీరు అందించే లక్ష్యంగా భూమి పూజను ఎచ్చెర్ల నియోజకవర్గం శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు ( ఎన్ ఏ ఆర్ ) చేశారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి త్రాగునీరు అందించడమే జలజీవన్ మిషన్ లక్ష్యము అని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు , మాజీ ఎంపీపీ డిజిఎం ఆనందరావు ,పిసిని జగన్నాధం నాయుడు ,బెండు మల్లేశ్వరరావు, మజ్జి వెంకటరమణ, కెల్ల హేమంత్, స్థానిక నాయకులు, పెద్దలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ ఫిర్యాదుకు చర్యలు శూన్యం..

- అనుమతి లేని నిర్మాణాన్ని అడ్డుకోలేని వైనం



**నరసన్నపేట, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని ఇందిరానగర్ ప్రాంతంలో అనుమతి లేకుండా నిర్మిస్తున్న అపార్ట్మెంట్ నిర్మాణం పై నరసన్నపేట పోలీసులకు బిల్డింగ్స్ సొసైటీ అధ్యక్షులు చింతు రామారావు ఫిర్యాదు చేశారు. బిల్డింగ్ సొసైటీ నియమాలకు అతీతంగా నిర్మాణాలు చేపడుతున్నారని, గ్రామపంచాయతీ బిల్డింగ్స్ సొసైటీ ఎన్ఓసి లేకుండా గృహేతర ఉపయోగాలకు నిర్మాణాలకు ఒప్పందం చేసుకోవడం బిల్డింగ్ సొసైటీ నియమాలు ఉల్లంఘిస్తూ చేపడుతున్న పనులను తక్షణమే నిలిపివేయాలని నరసన్నపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరము జిల్లా గ్రీవెన్స్ ఫిర్యాదుల విభాగంలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలియజేశారు. గ్రామపంచాయతీ ఈవోకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని, రెవెన్యూ అధికారులకు కూడా అనుమతులైన నిర్మాణాలపై ఫిర్యాదులు చేసినట్లు ఆయన తెలియజేశారు. నరసన్నపేట నడిబొడ్డున కడుతున్న ఈ అక్రమ కట్టడానికి ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు జోరుగా సాగుతున్న మేజర్ పంచాయితీ రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఫిర్యాదుల పేర్కొన్నారు తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# ఎమినెంట్ ఇంజనీర్ గా ఆచార్య వి.వి.ఎస్ ప్రసాద్ కు పురస్కారం




**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 11, మేజర్‌న్యూస్:** ది ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజినీర్స్ (ఇండియా) - మెరైన్ విభాగం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సులో మెరైన్ ఇంజినీరింగ్ రంగంలో ప్రముఖవిద్యావేత్త, పరిశోధకులు డా. వి.వి.ఎస్. ప్రసాద్ ని సన్మానించారు. ఈ గౌరవం ఆయన ఇంజినీరింగ్ విద్య, పరిశోధన మరియు వృత్తిపర అభివృద్ధి రంగాలలో చేసిన అసాధారణ కృషిని గుర్తిస్తూ అందించారు. ఈ సందర్భంగా ఆచార్య ప్రసాద్ను ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ తన కార్యాలయంలో అభినందించారు. డా.ప్రసాద్ గారు ఇప్పటివరకు 21 మంది పీహెచ్.డి విద్యార్థులను, 170మందికి పైగా ఎం.టెక్. విద్యార్థులకు మార్గనిర్దేశనం చేశారు. దేశీయ మరియు అంతర్జాతీయ ఖ్యాతిగల జర్నల్స్లో 153 పరిశోధనా వ్యాసాలుప్రచురించారు. 17 పేటెంట్లను సాధించి, 6 పాఠ్యపుస్తకాలను రచించారు. అలాగే, 21 జాతీయ అంతర్జాతీయ సదస్సులను విజయవంతంగా నిర్వహించారు. ఆయన విశిష్ట విద్యా ప్రావీణ్యం అనేక పురస్కారాల ద్వారా గుర్తించబడింది. వాటిలో నాలుగు స్వర్ణ పతకాలు పొందారు, ముఖ్యంగా ఇంజినీరింగ్ మరియు సాంకేతిక పరిశోధనలో విశిష్ట కృషికి ఇచ్చే ప్రతిష్ఠాత్మక కల్నల్ బి.ఎన్. బజ్వాయ్ గోల్డ్ మెడల్, నేషనల్ అవార్డ్ ఫర్ అవుట్ స్టాండింగ్ రీసెర్చ్ ఇన్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, ప్రతిభా పురస్కార అవార్డులను అందుకున్నారు.

# సుందర్ నగర్ లో సంతకాల సేకరణ

**- వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు**



**ఆరిలోవ, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు , విశాఖ తూర్పు సమన్వయకర్త మొల్లి అప్పారావు నాయకత్వంలో జీవీఎంసీ, 10 వ వార్డు వైసిపి అధ్యక్షులు పతివాడ కనకరాజు 75వ బూత్ సుందర్ నగర్ లో బూత్ కన్వీనర్లు గంగుల ఆనందబాబు, ఎమ్ . భగవతి రావు, కె.నర్సింగరావు లతో కలసి గడప గడపకు వెళ్ళి మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను వ్యతిరేకంగా ప్రజాభిప్రాయం తెలిపే కోటి సంతకాల సేకరణ లో భాగంగా సంతకాల సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ విభాగం అధ్యక్షులు అబ్దుల్ సయ్యద్ రావుఫ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయనగరం రైల్వే స్టేషన్‌లో ప్రజల ఉపయోగం కోసం అత్యవసర వైద్య గది

- **ప్రయాణికులు అత్యవసర చికిత్స కోసం ఏర్పాటు**
- **ప్రయాణికులు ఆరోగ్య బద్రత పై డిఆర్ఎం చొరవ**



**(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)**

ప్రయాణికుల భద్రత మరియు సంక్షేమం కోసం ప్రధాన చొరవగా, నెల్లిమర్లలోని మహారాజాస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎంఐఎంఎస్ హాస్పిటల్) సహకారంతో విజయనగరం రైల్వే స్టేషన్‌లోని ప్లాట్‌ఫారమ్ నంబర్ 2..3పై తూర్పు కోస్ట్ రైల్వేలోని వాల్తేర్ డివిజన్ అత్యవసర వైద్య గది (ఈఎంఆర్)ను ఏర్పాటు చేసింది. ఈ స్టేషన్‌లో రైల్వే ప్రయాణీకులకు 24 గంటలూ అత్యవసర వైద్య సంరక్షణ అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ముఖ్యమైన అత్యవసర సేవను అమలు చేయడంలో చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ డి. శరత్ బాబు మరియు వైద్య విభాగం అంకితభావంతో చేసిన కృషిని డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా ప్రశంసించారు. ఈ ప్రాంతంలోని ఇతర ముఖ్యమైన రైల్వే స్టేషన్లకు ఇలాంటి వైద్య సౌకర్యాలు విస్తరిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రైల్వేలు సజావుగా వైద్య సేవలను పొందేందుకు సంబంధిత అధికారులు కోరినప్పుడు ప్రయాణికులు చెల్లుబాటు అయ్యే పత్రాలను సమర్పించాలని డిఆర్ఎం సూచించారు. ప్రమాదాలు, పడిపోవడం లేదా ఇతర ఊహించని సంఘటనల కారణంగా రైలు ప్రయాణాలలో గాయపడిన ప్రయాణీకులకు తక్షణ ప్రథమ చికిత్స మరియు అత్యవసర సహాయం అందించడం ఈఎంఆర్ యొక్క ప్రాథమిక లక్ష్యం. ఈఎంఆర్ అర్హత కలిగిన వైద్య సిబ్బందితో 24/7 పనిచేస్తుంది. అవసరమైన అన్ని అత్యవసర సంరక్షణ వనరులను కలిగి ఉంటుందన్నారు.ఈఎంఆర్ గాయపడిన ప్రయాణీకులందరికీ ప్రాధాన్యత చికిత్సను అందిస్తుంది, అవసరమైతే సమీపంలోని ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆసుపత్రులకు వెంటనే వెళ్లేలా, అందుబాటులో లేకపోతే ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. రైల్వే ప్రమాదాలలో గాయపడిన భారతీయ రైల్వే చట్టం ప్రకారం, కాలానుగుణంగా సవరించబడిన మందులు మరియు అంబులెన్స్ సేవలు వంటి నిజాయితీగల ప్రయాణీకులకు వైద్య సంరక్షణను ఈఎంఆర్ బృందం ఉచితంగా అందిస్తుంది.రైళ్లలో ప్రయాణీకులు కోరుకునే ప్రమాదానికి సంబంధించిన వైద్య సహాయం కోసం, రోగికి రూ. 100 నామమాత్రపు రుసుము అదనపు ఛార్జీ టికెట్ (ఈఎఫ్టి) ద్వారా వసూలు చేయబడుతుందని డిఆర్ఎం చెప్పారు.దీనితో పాటు పంపిణీ చేయబడిన మందుల వాస్తవ ధరను వసూలు చేస్తారన్నారు. ఈఎంఆర్ లోపల ఒక చిన్న ఫార్మసీ పనిచేస్తుందని తెలిపారు. ఇతర ప్రయాణీకులకు ప్రైవేట్ వైద్య సంప్రదింపులు కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం సిజిహెచ్ఎస్ రేట్ల నిబంధనలు మరియు నిబంధనల ప్రకారం అందించబడతాయని తెలుయజేశారు.ప్రయాణికులు తమ రైలు ప్రయాణాల సమయంలో భద్రత మరియు సంరక్షణను పెంచే లక్ష్యంతో ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.




# రాష్ట్రస్థాయి ఖో ఖో క్రీడలుకు సిర్లపాలెం విద్యార్థులు



**అనంతపురం, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా లంకిలపాలెం జిల్లా పర్షిత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ( విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి) స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14 ఇయర్స్ బాల బాలికల ఖో ఖో సెలక్షన్స్ లో భీమిలి డివిజన్ తరపున సిర్లపాలెం జిల్లా పర్షిత్ ఉన్నత పాఠశాల కు చెందిన 9 వ తరగతి చదువుచున్న రేగాని శృతిక, సారిక పవిత్ర, యర్ర హరణి, సిర్ల చైత్రహర్షిని మంచి ప్రతిభ కనబర్చి ఉమ్మడి విశాఖపట్నం జిల్లా టీం కి ఎంపిక అయి రాష్ట్రస్తాయి లో ఆడడానికి ఎంపిక అయ్యారు. మరియు ఇటీవల ఆనందపురం హైస్కూల్ లో జరిగిన సీనియర్స్ ఖో ఖో విభాగం లో ఉమ్మడి విశాఖపట్నం తరుపున రాష్ట్రస్తాయి ఆడడానికి బాలురు విభాగం లో చందక మహేష్, బలికిల విభాగం లో బంటుంబల్లి సుజిన, కోట్ల దిక్షిత, రేగాని శృతిక ఎంపిక కాగా, రగ్బి గేమ్ కు బంటుబిల్లి రేవతి, వాలీబాల్ గేమ్ కు పాసల శ్యామసుందర్, మారిక వంశీ ఎంపిక కాబడి త్వరలో రాష్ట్రస్తాయి లో విజయనగరం, నెల్లూరు, తూర్పుగోదావరి జిల్లా లో పాల్గొబోతున్నారని పాఠశాల పీడీ బుత్తల సత్యం తెలియజేశారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయరాలు శారద మా విద్యార్థులుకు విద్య తో పాటు క్రీడలను ప్రోత్సహించడం వల్ల ఇంత ఎక్కవ మంది రాష్ట్రస్తాయి లో అడగల్గు తున్నాము అని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేసారు. క్రీడాకారులును పాఠశాల సిబ్బంది, పాఠశాల చైర్మన్ కోరాడ గౌరీ, గ్రామ సర్పంచ్ సిర్ల అప్పలనాయుడు, ఎంపీటీసీ బోని అప్పలనాయుడు, మాజీ చైర్మన్ బుర్లే వెంకటరమణ, గ్రామస్థులు అభినందనలు తెలియజేసారు

# సమాజానికి సేవ చేయాలనే ఆలోచన యువత కలిగి ఉండాలి

**- రక్తదానం చేయడం సమాజ సేవ చేయడం**
**- రక్తదానం అత్యుత్తమ మానవతా సేవ**



**విశాఖఎడ్యుకేషన్, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** ఐకమత్యం సమైక్యత లక్షణాలను యువతలో పెంపొందించే విధంగా ఎన్సీసి పనిచేస్తోందని ఎన్.సి.సి డిప్యూటి డైరెక్టర్ జనరల్ (ఏపీ-తెలంగాణ) ఎయిర్ కమోడోర్ నర్సింగ్ సైలాని అన్నారు. గురువారం ఏయూ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో ఎన్ సిసి దినోత్సవ వేడుకలు, ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రక్తదానం చేస్తున్న విద్యార్థులను అభినందించి, అనంతరం వారితో మాట్లాడారు. యువత సమాజానికి సేవ చేయాలనే ఆలోచనతో ప నిచేయాలని సూచించారు. ఎన్.సి.సి 77వ ఆవిర్భావ దినోత్సవాలలో భాగంగా రక్తదాన శిబిరాలు విశాఖ, విజయనగరం, శ్రీకాకుళంలో ఏక కాలంలో నిర్వహించడం జరుగుతోంద. న్నారు. ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందం ప్రత్యేక ప్రదర్శన, విద్యార్థులకు రక్షణ రంగాల ఉద్యోగాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలు ఏర్పాటు చేయడం వారిలో మరింత స్ఫూర్తిని నింపుతాయ న్నారు. రక్తదానం పట్ల విస్తృత అవగాహన పెంచాలన్నారు. క్రమశిక్షణతో పాటు విద్యార్థులలో సామాజిక సేవ దిశగా వారి ఆలోచనలు పెంచడానికి కార్యక్రమం ఉపకరిస్తుందన్నారు. యువత సృజనాత్మక ఆలోచనలు, దేశంకోసం పనిచేయాలనే తపమ ఎంతో సంతోషాన్ని ఇస్తున్నాయన్నారు.రక్తదానం చేయడం అత్యుత్తము మానవతా సేవ చేయడంతో సమానమని ఆంధ్రవిశ్వవిద్యాల యం ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ అన్నారు. విద్యార్థులు చేసే రక్తదానం మరొకరి ప్రాణాలను రక్షిస్తుందన్నారు. నిబద్ధతతో యువతను ధైర్యంగా దేశం కోసం నడిపించే బాధ్యత ను ఎన్.సి.సి సమర్ధవంతంగా నిర్వహిస్తోందన్నారు. భవిష్యత్ తరాలకు మీ అనుభవాలను పందాలని చెప్పారు. విపత్తులు సంభవించిన సమయంలో ఎన్.డి. ఆర్.ఎఫ్. ఎన్.సి.సి కేడెట్లు అందించే సేవలను అభినందనీయమన్నారు. ఎన్.డి.ఆర్.ఎఫ్ సేవలు, ఎస్.ఎస్.బి మోటివేష సీ గైడెన్స్, పోస్టర్ ప్రిపరేషన్ పోటీలు మరింత ఉత్సాహాన్ని విద్యార్థులతో నింపాయన్నారు. యువతను భవిష్యత్ సవాళ్లను ప్రేరణ కలిగించే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పోస్టర్ తయారీ, స్లోగన్ రైటింగ్ పోటీల విజేతలకు బ హుమతులను ప్రధానం చేశారు. ఎన్ సిసి కాడెట్లతో పాటు పలువురు ఏయూ విద్యార్థులు, విదేశీ విద్యార్థులు రక్తదానం చేశారు. గ్రూప్ కమాండర్ ఎన్.సి.సి గ్రూప్ హెడ్ క్వార్టర్ కమోడోర్ సుమంత రాయ్, కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టనెంట్ కల్నల్ య.కార్తీక్, ఏయూ ఎన్ సి.సి అధికారి డాక్టర్ ఎన్.ఎం యుగంధర్, ఎన్ సిసి అధికారులు, సిబ్బంది, క్యాడెట్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి టి.టి పోటీలలో గీతం విద్యార్థుల ప్రతిభ



**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేధికగా నిర్వహించిన రాష్ట్రస్థాయి టేబుల్‌టెన్నిస్(టి.టి) పోటీలలో గీతం విద్యార్థులు విశాఖ జట్టు తరపున పాల్గొని ప్రతిభను చాటారు. ఈ పోటీలలో పురుషులు సింగిల్స్ విభాగంలో ప్రథమ స్థానం సాధించిన విశాఖ జట్టులో గీతం విద్యార్థులు కుశాల్ దాస్, సూర్య, రోహిత్ హల్దర్ ప్రతిభను కనబరిచి పతకాలు అందుకున్నారు. మహిళల సింగిల్స్ విభాగంలో పి.హసని కాంస్య పతకం సాధించారు. ఈ సందర్భంగా గీతం విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, శాప్ డైరక్టర్ ఎండి రమేష్‌కుమార్, జివిఎమ్‌సి స్పోర్ట్స్ డైరక్టర్ ఇ.అప్పలరాజు చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గీతం అసిస్టెంట్ డీన్ అరుణ్‌కార్తిక్, ఏపి టేబుల్ టెన్నిస్ సంఘం సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్, జిల్లా టేబుల్ టెన్నిస్ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ డి.వి.ఎస్.వై.శర్మ, వివిధ జిల్లా క్రిడాకారులు, కోచ్‌లు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.




# ధాన్యం కొనుగోలు కోసం మిల్లర్లు అవసరమైన ఏర్పాట్లు చేయాలి

**– జాయింట్ కలెక్టర్ ఎమ్.జాహ్నవి**

**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** జిల్లాలో వరికోతలు ప్రారంభమైనందున రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ ఎమ్.జాహ్నవి తెలిపారు. గురువారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ తమ చాంభర్ లో పౌర సరఫరాల సంస్థ ఏర్పాటు చేసిన ఖరీఫ్ 2025–26 లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న రైస్ మిల్లర్లతో కలిసి సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి రైస్ మిల్లర్లు అందరు కూడా ఈ– బ్యాంక్ గ్యారంటీలను పౌర సరఫరాల శాఖకు వెంటనే సమర్పించాలని మరియు నాణ్యమైన ధాన్యం సంచులను సిద్ధం చేసుకోని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు పంపించాలన్నారు. ఖరీఫ్ ధాన్యం కొనుగోలు సీజన్ కోసం తీసుకోవాల్సిన ఏర్పాట్లు, సమన్వయం మరియు మిల్లింగ్ ప్రక్రియపై చర్చించారు. అదే విధంగా రైతు సేవా కేంద్రాల నుంచి ఇండెంట్ అందిన వెంటనే మిల్లర్లు నాణ్యమైన సంచులు మాత్రమే వారికి అందజేయాలన్నారు. రైతుల వద్ద నుండి ధాన్యం సేకరణ సమయంలో రైసు మిల్లర్ల వద్ద ఉన్న మాయిస్చర్ మీటర్లను ఉపయోగించి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సాఫీగా జరపాలన్నారు. రైస్ మిల్లుల్లో కూడా మాయిస్చర్ మీటర్లు ఉన్నందున తేమ శాతం విషయంలో గాని నాణ్యతా ప్రమాణాలలో గాని ఎటువంటి సమస్యలు తలెత్తకుండా రైస్ మిల్లర్లు, అధికారులు, ధాన్యం కొనుగోలు సిబ్బంది సమన్వంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి మూర్తి, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ పి.జయంతి, రైసు మిల్లర్స్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ యంత్రాల తయారీ యూనిట్‌కు ఏపీ ప్రభుత్వం ఆమోదం

**– దోజ్కో కంపెనీ ప్రతినిధులు స్పీకర్ అయ్యన్నపాత్రుడి గారు తో భేటీలి**



**నర్సీపట్నం, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ ఎర్త్‌మూవింగ్ పరికరాలు మరియు వాటి విడిభాగాల తయారీ యూనిట్‌ను స్థాపించడానికి ప్రముఖ సంస్థ దోజ్కో (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ కు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఆమోదం తెలిపింది. ఈ భారీ ప్రాజెక్ట్‌ను అనకాపల్లి జిల్లాలోని మాకవరపాలెం వద్ద సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో నెలకొల్పడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సుమారు ?1234 కోట్ల భారీ పెట్టుబడితో ఏర్పాటు కానున్న ఈ కంపెనీ కార్యకలాపాలు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో, దోజ్కో కంపెనీ ప్రతినిధులు గురువారం నాడు గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారి క్యాంపు కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. కంపెనీ తరపున జీఎం (జనరల్ మేనేజర్) ఫైనాన్స్ చంద్రశేఖర్ మరియు ఏజీఎం (అసిస్టెంట్ జనరల్ మేనేజర్) రామారావు గారు ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి, ముఖ్యంగా అనకాపల్లి జిల్లా మాకవరపాలెం పరిశ్రమలకు హాబ్‌గా మారనున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. పరిశ్రమలు ఈ ప్రాంతానికి రావడం వలన యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పన జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ చింతకాయల రాజేష్ ఉన్నారు.

## ఉమ్మలాడ పంట కాలువ ఆక్రమణ




**మునగపాక, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** మండలంలో ఉమ్మలాడ గ్రామంలో నాగులపల్లి – అగ్రహారం వెళ్లే పంట కాలువను రియల్ ఎస్టేట్ వ్యాపారులు కాలువను కప్పేసి రోడ్డును వేయటం వలన పొలాలకు నీరు వెళ్లకుండా చేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని గురువారం మండల తహసీల్దార్ పి సత్యనారాయణకు ఉమ్మలాడ రైతులు ఫిర్యాదు చేశారు, ఇరిగేషన్, అనుమతుల లేకుండా, పంట కాలవను కప్పేసిన వారిపై చర్య తీసుకోవాలని ఫిర్యాదు చేశారు, ఈ కార్యక్రమంలో మొల్లేటి నారాయణరావు, మల్లేటి అచ్చం నాయుడు, మొల్లేటి వినోద్, పల్లె అప్పలనాయుడు, విల్లూరి సత్తిబాబు, శతవాడ శ్రీనివాసరావు, మంద రాము, పల్లి శ్రీనివాసరావు కరోతి వెంకటేష్, పాల్గొన్నారు.

## ప్రజల వద్దకు వెళ్లి ప్రజా సమస్యల పరిష్కార వేదికగా పరిష్కరిస్తాం

**– పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు**



**పరవాడ, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** ప్రజల వద్దకు వెళ్లి ప్రజా సమస్యల పరిష్కార వేదికగా పరిష్కరిస్తాం. మన గ్రామానికి – మన ఎమ్మెల్యే కార్యక్రమంలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ అన్నారు. గురువారం పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలంలో కలపాక గ్రామపంచాయతీ, భరణికం, గ్రామపంచాయతీ మరియు తానం గ్రామపంచాయతీల లో మండల స్థాయి అధికారులను వెంటబెట్టుకొని గ్రామాలలో పర్యటించారు. 2024 ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రజల రుణం తీర్చుకోవడానికి గెలిచినప్పటి నుండి ఉమ్మడి కూటమి ప్రభుత్వం పని చేస్తుందని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అన్నారు. మన గ్రామానికి మన ఎమ్మెల్యే కార్యక్రమం భాగంగా గ్రామాల్లో పర్యటించి ప్రజల ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటూ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు రెండు కళ్ళు లాగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఈ రాష్ట్రంలో కార్యక్రమాలు త్వరితగతిన జరుగుతున్నాయి అన్నారు. ఎమ్మెల్యే పర్యటించిన గ్రామాల్లో రాంకీ ఫార్మసిటీ ,ఎన్టిపిసి, హిందూజా పవర్ ప్లాంట్ నుండి వస్తున్న కాలుష్యం పైన, అదేవిధంగా స్థానిక పరిశ్రమల్లో ఉపాధి ఉద్యోగ అవకాశాలపై చాలా అర్జీలు వచ్చాయి, అదేవిధంగా కొన్ని శాఖల్లో గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలు, రోడ్లు, భూగర్భ జలాల కాలుష్యంపై గాని వచ్చిన అన్ని ఫిర్యాదులను పరిష్కరించి ప్రజలకు నచ్చే విధంగా ప్రజలు మెచ్చే విధంగా కార్యక్రమాలు చేస్తామన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో భవిష్యత్తులో ప్రతి సమస్యను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా భరణికం గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులను సాలువాతో సత్కరించి స్వీట్లను అందజేశారు. ఈ కార్యక్రమాలలో పరవాడ మండలం ప్రజా పరిషత్ అధికారి రమేష్ నాయుడు , తాసిల్దార్ నాగరాజు , ఎమ్మెల్యే సోదరుడు పంచకర్ల ప్రసాద్ రావు , మాజీ జెడ్పిటిసి సభ్యులు పైలా జగన్నాథ రావు , పరవాడ మండలం జనసేన పార్టీ అధ్యక్షులు మండల పార్టీ అధ్యక్షులు బొద్దపు శ్రీనివాసరావు , టిడిపి మండల పార్టీ కన్నూరు వెంకటరమణ , జనసేన మండల ఉపాధ్యక్షులు వర్రీ పరదేశి నాయుడు,కలపాక గ్రామ నాయకులు ఇందల అశోక్ నాగిరెడ్డి చిన్నారావు , భరణికం గ్రామం నుండి పెదిశెట్టి సత్య రావు , పెదిశెట్టి రామారావు , మాజీ సర్పంచ్ బోండా తాతారావు, తానం గ్రామ సర్పంచ్ కన్నూరి దేవి వెంకట రమణ,రావాడ గ్రామ సర్పంచ్ మోటూరు సన్యాసి నాయుడు ,ముత్యాలంపాలెం గ్రామ సీనియర్ నాయకులు చింతకాయల ముత్యాలు తదితరులతో పాటు మూడు గ్రామాల గ్రామ పెద్దలు వార్డు మెంబర్లు ఉమ్మడి ఎన్డీఏ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాళాలు బద్దలు కొట్టి ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే కొణతాల

**- మండల పరిషత్ నిధులతో అంగన్వాడీ భవన నిర్మాణం**
**- ప్రోటోకాల్ ఉల్లంఘన పై వైసీపీ శ్రేణులు ఆగ్రహం**
**- ఎంపీపీ, ఎంపీటీసీలకు తెలియకుండానే ప్రారంభం**

**అనకాపల్లి, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** ఎవరైనా ప్రారంభోత్సవం ఆర్భాటంగా చేస్తారు. కానీ తాళాలు బద్దలు కొట్టి బీభత్సంగా ప్రారంభోత్సవం చేసిన ఘనత ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కు దక్కుతుంది. వివరాల్లోకి వెళితే... మండలంలోని తగరంపూడి గ్రామంలో ఎస్సీ కాలనీలో అసంపూర్ణంగా ఉన్న అంగన్వాడీ భవనానికి ఏడాది క్రితం మండల పరిషత్ నిధులు రూ. 4.60 లక్షలతో అంగన్వాడీ భవనం ఆధునీకరణ పేరుతో టైల్స్, వైరింగ్, పెయింటింగ్, ట్యాప్ పనులు పూర్తయ్యి మూడు నెలలుగా ప్రారంభానికి సిద్ధంగా ఉంది. వైస్ ఎంపీపీ, గ్రామ ఎంపీటీసీ అయితా రాము ద్వారా ఎంపీపీ గొర్లి సూరిబాబు సూచనల మేరకు మండల అధికారులు ఈ భవనాన్ని ప్రారంభించాలని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ను కోరడం జరిగింది. మూడు నెలలు గడిచినా ప్రారంభోత్సవంకు ఎమ్మెల్యే కొణతాల డేట్ ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో గురువారం ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ పలు అభివృద్ధి పనుల్లో భాగంగా గ్రామానికి వచ్చారు. ఈ సందర్భంగా అంగన్వాడీ భవనం ప్రారంభోత్సవంకు నోచుకోని విషయాన్ని పలువురు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఆయన సదరు భవనానికి ఉన్న



తాళాలు పగులగొట్టి ప్రారంభోత్సవం చేసి అందరికీ షాక్ ఇచ్చారు.

**– ప్రోటోకాల్ ఉల్లంఘన పై వైసీపీ ఆగ్రహం...**

ప్రోటోకాల్ పాటించకుండా అంగన్వాడీ భవనం ప్రారంభోత్సవం పై వైసీపీ శ్రేణులు మండిపడుతున్నారు. మండల పరిషత్ నిధులతో నిర్మించిన భవన ప్రారంభోత్సవానికి శిలాఫలకం లేదు. ఎంపీపీ, ఎంపీటీసీలకు కనీస ఆహ్వానం లేదు. వైసీపీ హయాంలో మంజూరు అయిన నిధులతో నిర్మించిన భవనం విషయంలో ప్రోటోకాల్ పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించిన ఎమ్మెల్యే కొణతాల తీరు కూటమి ప్రభుత్వ పారదర్శక పాలనకు నిదర్శనమని ఎద్దేవా చేస్తున్నారు. మంచి రాజకీయ నాయకునికి గుర్తింపు తెచ్చుకున్న ఎమ్మెల్యే కొణతాల తీరుపై గ్రామ ప్రజలు కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## స్కూల్ విద్యార్థులుతో ర్యాలీ కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన సదస్సు

**: సి ఐ వి వి ఎస్ ఎస్ చంద్రశేఖర్ రావు : ఎస్ ఐ సుధాకర్**

**అచ్చుతాపురం, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** కొత్త క్రిమినల్ చట్టాలపై స్థానిక సీఐ ఆర్ వివిఎస్ఎస్ చంద్రశేఖరరావు అచ్యుతాపురం మండలం పూడిమడక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ కొత్త క్రిమినల్ చట్టాల పై అవగాహన అవసరమని,పాత చట్టాలు స్థానంలో కొత్త చట్టాలు రావడం జరిగిందని, భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం చట్టాలపై పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.






## 5320 కేజీల పిడిఎఫ్ బియ్యం సీజ్



**సీతానగరం నవంబర్ 20 మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు 5320 కేజీల పిడిఎఫ్ బియ్యాన్ని సీజ్ చేసినట్లు ఎస్సై ఎం.రాజేష్ తెలియజేశారు. ఈమేరకు ఆయన అందించిన వివరాలు ప్రకారం మండలం చెల్లమనాయుడు వలస గ్రామంలో కొట్టానా శ్రీనివాసరావు అనే వ్యక్తి ఇంటిలో అక్రమంగా నిల్వ ఉంచిన 133 బస్తాలతో కూడిన సుమారు 5320 కేజీల పిడిఎఫ్ బియ్యాన్ని సీజ్ చేయడం జరిగిందని ఇవి పిడిఎస్ రైస్ ప్రజా పంపిణీకి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న బియ్యంగా గుర్తించడం జరిగిందని దీనిపై తదుపరి చర్యలు నిమిత్తం మండల తాసిల్దార్‌కి బియ్యాన్ని. ముద్దాయిని అప్పగించడం జరిగిందని తెలిపారు.

## మీడియా ప్రతినిధుల వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కలెక్టర్




**పార్వతీపురం, నవంబర్ 20 : మేజర్ న్యూస్ :** సమాజానికి నిరంతరం సేవ చేస్తున్న మీడియా ప్రతినిధుల ఆరోగ్య సంరక్షణ ముఖ్యమని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి సహకారంతో జిల్లా ఆసుపత్రిలో మీడియా ప్రతినిధుల కొరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరంలో మెడికల్, సర్జికల్, ఆర్థో, కంటి, డెంటల్, ఈఎన్టి, స్కిన్ చెకప్ తో పాటు ఈసీజీ, అల్ట్రా సౌండ్, ఎక్స్ రే, సీటీ స్కాన్ వంటివి ఉచితంగా చేస్తారని అన్నారు. నిరంతరం ఒత్తిడితో, క్షేత్ర స్థాయిలో పనిచేసే మీడియా ప్రతినిధులందరికీ సమగ్ర ఆరోగ్య పరీక్షలు అందించే దిశగా ఈ శిబిరాన్ని ఏర్పాటుచేయడం జరిగిందని అన్నారు.



జిల్లాలోని ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన విలేకరులు, ఫొటోగ్రాఫర్లు, కెమెరామెన్లు మరియు ఇతర ప్రతినిధులు అందరూ ఈ ప్రత్యేక శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మీతో పాటు మీ కుటుంబ సభ్యులకు ఆరోగ్య పరీక్షలు చేయించి, వైద్య నిపుణులతో సలహాలు, సూచనలు పొందాలని, అవసరమైతే ఉచితంగా మందులను తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి జి.నాగభూషణ రావు, డా. టి.జగన్మోహన రావు, ఇతర వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పోలిపాడ్యమికి ఏర్పాట్లు పూర్తి

- తోటపల్లి ఈవో బండ్లమూడి శ్రీనివాస్ వెల్లడి - నాగావళి నదిపరివాహక ప్రాంతంలో ప్రత్యేక ఏర్పాట్లు

- ఆలయం నుంచి నాగావళి నది వరకు ప్రత్యేక విద్యుత్ అలంకరణ









**గరుగుబిల్లి, నవంబర్ 20, మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్రలో చిన తిరుపతిగా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో పోలిపాడ్యమికి దేవస్థానం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈమేరకు పోలిపాడ్యమి కార్యక్రమానికి గురువారం అర్ధరాత్రి నుంచి ఆయా ప్రాంతాల నుంచి తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంకు భక్తులు పెద్ద ఎత్తున రానున్న నేపథ్యంలో ఇందుకు తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి మరియు, శ్రీకోదండరామస్వామి ఆలయాల కార్యనిర్వహణాధికారి బండ్లమూడి శ్రీనివాస్ వెల్లడించారు.ప్రతి సంవత్సరం కార్తీకమాసం ముగిసిన అనంతరం పవిత్ర నాగావళి నది ఒడ్డున పోలిపాడ్యమి కార్యక్రమంను ఘనంగా నిర్వహించడం జరు గుతుందన్నారు. ఈమేరకు పోలి పాడ్యమి సందర్భంగా నాగావళి నది ఒడ్డున యంత్రాలతో చదును చేయించడం జరిగిందని తెలిపారు. తోటపల్లి శ్రీవెంక టేశ్వరస్వామి ఆలయం నుంచి నాగావళి నది ఒడ్డు వరకు ప్రత్యేక విద్యుత్తు దీపాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. పవిత్ర నాగావళి నదిలో భక్తులు అరటి తెప్పలపై దీపాలు వదులు కునేందుకు వీలుగా నది పరివాహక ప్రాంత పరిసరాలను యంత్రాలతో శుభ్రం చేయించామన్నారు. భక్తులు ఎటువంటి అసౌక ర్యానికి గురికాకుండా ఉండేలా ప్రత్యేక క్యూలైన్ లను ఏర్పాటు చేశామన్నారు. పోలిపాడ్యమి పర్వదినం సందర్భంగా పవిత్ర నాగావళి నదికి నది హారతి కార్యక్రమంను ఆలయ ప్రధాన అర్చకులు వి వి అప్పలా చార్యులు ఆధ్వర్యంలో నిర్వహించనున్నామని ఈవో శ్రీనివాస్ పేర్కొన్నారు.

## నదిలో పడి వ్యక్తి గల్లంతు..



**కొమరాడ/పార్వతిపురం, నవంబర్ 20, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం కళ్లికోట వద్ద నాగావళి నది దాటుతున్న వ్యక్తి గల్లంతు అయ్యారు. కురుపాం మండలం బియ్యాలవలస గ్రామానికి చెందిన మండంగి అన్నపు రాయుడుగా పోలీస్లు గుర్తించారు. సంఘటన స్థలం లో పోలీసు, అగ్ని మాపక శాఖ పర్యవేక్షిస్తున్నారు. డ్రోన్ సాయంతో నదిని జల్లెడ పట్టారు . చీకటి పడేవరకు గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ మృతదేహం లభ్యం కాలేదు . ఎస్సై నీలకంఠం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 600 లీటర్లు బెల్లం ఊటలు ధ్వంసం

– ఎస్ఐ అమ్మన్న రావు



**సీతంపేట నవంబర్ 20మేజర్ న్యూస్ :** నాటు సారాకు ఉపయోగించే ముడిసరుకు ఆరు డ్రమ్ములు తో నున్న 600లీటర్లు బెల్లం ఊటలను ద్వసం చేశామని స్థానిక ఎస్ఐ అమ్మన్న రావు తెలిపారు. గురువారం తమ సిబ్బందితో దిగువ దారబలో తమ సిబ్బందితో రైడ్ చేయగా బెల్లం ఊటలు కనిపించాయని వాటిని ధ్వంసం చేశామన్నారు.

## గజిలి రీ సర్వేను పరిశీంచిన డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసురెడ్డి



**సీతంపేట నవంబర్ 20 మేజర్ న్యూస్ :** రిసర్వే ప్రక్రియను పరిశీలించిన డిప్యూటీ డైరెక్టర్ సెంట్రల్ మంగళగిరి టి శ్రీనివాసులు రెడ్డి సీతంపేట మండలం గజిలి గ్రామంలో ఈ సర్వే భూములను కొలతలను ఫేజ్ 3 పరిశీలించారు భూతగాదాలు లేకుండా గ్రామాల్లో రైతులకు గ్రామ సభలు పెట్టి సర్వేన సక్రమంగా పూర్తి చేయాలని తెలిపారు అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎల్ఓ పి.లక్ష్మణ రావు, రిసర్వే డిప్యూటీ తాసిల్దార్ శ్రీవిద్య రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థి ఇంటికే ఉపాధ్యాయులు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి నాగభూషణం మరియు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, సంస్కృత పండితులు బౌరోతు శంకర రావు ఓని గ్రామం సందర్శించడమైనది. బడికి రాని పిల్లల ఇంటికి వెళ్లి తల్లిదండ్రులతో గ్రామ ప్రజలతో మమేకమై బడికి రాకపోవడానికి గల కారణాలేమిటో శ్రద్ధగా విన్నారు. ప్రతి తల్లిదండ్రులు బడికి పంపించే పిల్లల విషయంలో చాలా బాధ్యత వహించాలని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. విద్యార్థుల జీవితాలు బాగుపడాలంటే ఉపాధ్యాయులమైన మాతోపాటు తల్లిదండ్రులు చుట్టుపక్క ఉన్నటువంటి బంధువులు కూడా ఈ విషయంలో సహకరించాలని తెలియజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు నెలలో రెండు సార్లు అయినా పాఠశాలకు వచ్చి అందరితో కలిసి విద్యార్థి ఏ స్థాయిలో ఉన్నాడో తెలుసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉన్నదని శంకర్రావు తెలియచేశారు.

## వయోజనులను శతశాతం
## అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయం



**నెల్లిమర్ల, నవంబరు 20, మేజర్ న్యూస్ :** వయోజనులను శతశాతం అక్షరాస్యులుగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని నెల్లిమర్ల నగర పంచాయతీ చైర్ పర్సన్ బంగారు సరోజిని, కమిషనర్ టి జయరాం చెప్పారు. స్థానిక బయిరెడ్డి సూర్యనారాయణ కల్యాణ మండపంలో గురు వారం స్వయం సహాయక సంఘాలకు అక్షరాంధ్ర కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు చదువుకుంటే కుటుంబాన్ని చక్కదిద్దుతుందని చెప్పారు. ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ బంగారు సరోజిని, కమిషనర్ జయరాంతో కలిసి మెప్మా ఆధ్వర్యంలో అమలు చేస్తున్న కార్యక్రమాల సంచిక అవని పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎఎంసి డైరెక్టర్ ఎంఎం నాయుడు, మెప్మా సిఎంఎం గేదెల రాము పాల్గొన్నారు.

## మామిడి పంట సాగులో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి



**నెల్లిమర్ల, నవంబరు 20, మేజర్ న్యూస్ :** మామిడి పంటలో ఎరువుల యాజమాన్యం పూత, పిందె రాలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాస్తకుంటబాయి కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త ఎస్ శ్రీనువాసరావు సూచించారు. మండలంలో పారసాం పంచాయతీ కార్యాలయంలో ఉద్యాన శాఖ అధికారి డి జోత్స్నరాణి ఆధ్వర్యంలో గురువారం రైతులకు మామిడిపంటపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనువాసరావు రైతులతో ముఖాముయ చర్చి నిర్వహించి వారి సందేహాలకు పరిష్కారానికి సూచనలు ఇచ్చారు. క్లస్టర్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా మామిడి పంట ఎంపికైనందుకు మామిడిలో విలువ ఆధారిత ఉత్పత్తులు మార్కెటింగ్ సదుపాయాలు వంటి పరిశ్రమలు రాబోతున్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు జగన్నాథం, ఉద్యాన విస్తరణ అధికారి ఎస్ సుజాత, రైతులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో అలసత్వం వద్దు



**చీపురుపల్లి నవంబర్ 20 మేజర్ న్యూస్ :** రైతులు వద్ద నుంచి ధాన్యం కొనుగోలు కార్యక్రమంలో నిర్లక్ష్యం, అలసత్వం ప్రదర్శించిన పక్షంలో సంబంధిత సిబ్బందిపై తగిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ ధర్మ రాజు, మండల వ్యవసాయ శాఖ అధికారిణి సూర్యకుమారి హెచ్చరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ధర్మరాజు, మండల వ్యవసాయ శాఖ అధికారిణి సూర్యకుమారి అధ్యక్షతన రైస్ మిల్లర్లు, కస్టోడియన్ అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ధాన్యం తేమ శాతం 10 నుంచి 12 శాతం మధ్య ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని స్పష్టంగా సూచించారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన వరి పరిమాణం మేరకే ట్రక్ షీట్‌ను రూపొందించాలని, కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి ఆలస్యం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

## బాడంగిలో ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు



**బాడంగి, నవంబర్ 20, మేజర్ న్యూస్ :** స్థానిక గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు గురు వారం ఘనంగా ముగిశాయి. గ్రంథాలయా ధికారి ఆర్. దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ సభ్యులు రౌతు రామూర్తి నాయుడు, ఎంపీడీఓ ఎస్ రామకృష్ణ, సర్పంచ్ కండి రమేష్, ఎంఈఓ రాజేశ్వరి, ప్రిన్సిపల్ విజయ్ కుమారి హైస్కూల్ హెచ్ ఎం సత్యనారాయణ తదితరులు హాజరయ్యారు. గ్రంథాలయాలు జ్ఞాన భాండాగారాలని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో అన్నారువారోత్సవాల్లో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. గ్రంథాలయం ఉపయోగించి ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన విద్యార్థిని నిర్మల, విద్యార్థి రాజును ప్రత్యేకంగా సత్కరించారు.

గ్రంథాలయానికి అవసరమైన సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుం టామని రామూర్తి నాయుడు తెలిపారు. గ్రంథాలయము అభివృద్ధికి ఎంపీడీవో ఎస్ రామకృష్ణ ఈ ఏడాది విలువైన పుస్తకాలే ఇవ్వటమే కాకుండా అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తున్నందుకుగాను ఎంపీడీవోకు ఘనంగా సన్మానం చేశారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైతు శ్రేయస్సే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన



**గుర్ల,నవంబర్ 20 మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని తెగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మాలిక్ నాయుడు అన్నారు.రాష్ట్ర బిసి సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెన్ను సన్యాసి నాయుడు అధ్యక్షత న జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన తెట్టంగి పిఎసిఎస్‌లో ధాన్యం కొను గోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీ బావలో భాగంగా ఇరవై వేల రూపాయలు జమ చేస్తామని విషయం అందులో భాగంగా రెండు విడతలుగా ఏడు వేల రూపాయలు చొప్పున జమచేయడం జరిగిందన్నారు. మూడో విడతగా మరో ఆరు వేల రూపాయలు తరువాత జమచేయడం జరుగుతుందన్నారు. ధాన్యం కొనుగులు జరిగిన 48 గంటల్లోనే రైతుల ఖాతాకు డబ్బులు జమచేయడం జరుగుతుందన్నారు.

నాటి పాలకులు రైతులను విస్మరించి,పరిశ్రమలు వెనక్కి వెళ్లే విధంగా చేశారని చెబుతూ నేడు చంద్రబాబు నాయుడు కృషితో రాష్ట్రానికి మంచి పరిశ్రమలు వస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ తిరుముల రాజు కిరణ్ కుమార్ మాట్లడుతూ దళారి దారులనీ నమ్మి రైతులు మోసపోవద్దన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం లోనే ధాన్యం అమ్మాలని సూచించారు.గత ఏడాది 19 వేల మెట్రిక్ టన్ను ధాన్యాన్ని సేకరించగా,ఈ సంవత్సరం22వేల మెట్రిక్ టన్ను ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యం నిర్ణయించు కోవడం జరిగిందని వ్యవసాయా శాఖ అధికారి తిరుపతి రావు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చనమల మహేశ్, గూడెం సొసైటీ చైర్మన్ పిల్ల.అప్పల నాయుడు,ఏఎంసి వైస్ చైర్మన్ దాసరి శివ ప్రసాద్, డైరెక్టర్ గేదిల సూర్య నారాయణ,తహసీల్దార్ ఆది లక్ష్మీ కనిమెరక కృష్ణ, సిఈ ఓ.రాము నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ అట్రాసిటీ చట్టాన్ని సక్రమంగా అమలుచేయాలి

### – డిబిఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.చిట్టిబాబు



**విజయనగరం కార్పొరేషన్ నవంబర్ 20: మేజర్ న్యూస్ :** ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలు తీరుపై సిటిజన్స్ ఆడిట్ నివేదిక 2023 ను రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్ ఆవిష్కరించారు. ఈ మేరకు దళిత బహుజన శ్రామిక యూనియన్ (డిబిఎస్ యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.చిట్టిబాబు ఒక వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ ఎస్టీలపై అత్యాచారాలదాడులు ఎక్కువ జరుగుతున్నాయని, బాధితులు ,సాక్షుల హక్కులు పరిరక్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

అట్రాసిటీ బాధితులకు రూల్ 12 ప్రకారం వారం రోజుల్లో రిలీఫ్ , పునరావాసం సహాయాలు అందించాలని, బాధితులకు కేసు విచారణ ,ట్రయల్ సమయాలలో ప్రయాణ , భోజన ఖర్చులు చెల్లించాలని, జిల్లాలో కొనసాగుతున్న అంటరానితనం వివక్షత వంటి రూపాల పై నిర్దిష్టమైన చర్యలు చేపట్టి దళితుల ఆత్మగౌరవణ కాపాడాలని కోరారు. అదేవిధంగా సబ్ ప్లాన్ చట్టం ప్రకారం జనాభా నిష్పత్తి ప్రకారం నిధులు కేటాయించి, సబ్ ప్లాన్ నిధులపై పథకాలపై సోషల్ ఆడిట్ నిర్వహించాలని డిమాండ్ చేసి,వినతి పత్రం సమర్పించారు. ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ మాట్లాడుతూ జిల్లా అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన శ్రామిక యూనియన్ జిల్లా కార్యదర్శి ఎంపీ రాజు, ఉదరపల్లి రాము, జి సుందరరావు, టి చిన్నయ్య కోరుకొండ వరలక్ష్మి, జాన్ కెన్నెడీ తదితరు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు ద్వారా విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

### – కెవి సూర్యనారాయణ రాజు



**గుర్ల,నవంబర్ 20, మేజర్ న్యూస్ :** గ్రంథాలయాల ద్వారా విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని రాష్ట్ర వైసిపి కార్యదర్శి,రాజాం నియోజక వర్గం ఇంచార్జ్ కెవి సూర్యనారాయణ రాజు అన్నారు.స్థానిక శాఖా గ్రంథాలయంలో గురువారం జరిగిన 58వ గ్రంథాలు వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రంథాలయ అధికారి రామారావు అధ్యక్షుడు జరిగిన ఈ కార్యక్రమంలో వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీల విజేతలకు పులి రాజు బహుమతులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రంథాలయాల ద్వారా ఎంతో మంది ప్రముఖులు గా తయారు కాబడ్డారన్నారు గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని అభివర్ణించారు. గ్రంథాలయాల్లో అన్ని రకాల పుస్తకాలతో పాటు పోటీ పరీక్షల పుస్తకాలు కూడా ఉచితంగా లభిస్తాయని, విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షల్లో విజేతలుగా నిలిచి అటు విద్యాలయానికి ఇటు తల్లిదండ్రులకు మంచి పేరు గడించాలన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు,గుర్ల ఎస్సై నారాయణరావు, ఎంఈఓ భాను ప్రకాష్, ఇన్చార్జిఈఓ పిఆర్డి వరప్రసాద్, గ్రంథాలయ అధికారి రామారావు, గు ర్ల, గోశాడ సర్పంచ్ లు తదితర నాయకులు ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

# విజయవంతంగా గ్రంథాలయ ముగింపు ఉత్సవాలు





**తెర్లాం, నవంబర్ 20 మేజర్ న్యూస్ :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14 నుంచి 20 తేది వరకు నిర్వహించిన సంగతి పాఠకులకు విదితమే. అందులో భాగంగా గురువారం స్థానిక గ్రంథాలయంలో ముగింపు ఉత్సవాలను గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి విశిష్ట అతిథిగా స్థానిక ఎస్సై సాగర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషికి జ్ఞానం అత్యున్నతమైనదని ఆ జ్ఞానాన్ని పెంపొందించుకోవడం కోసం గ్రంథాలను వచ్చి పుస్తక పఠనం ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చునని అన్నారు. కేవలం మనిషికి కావలసినది విజ్ఞానం ఆ విజ్ఞానం పుస్తకాల ద్వారానే సాధ్యపడుతుందన్నారు. అలాగే మండల విద్యాశాఖ అధికారి జై త్రినాధ రావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా గ్రంథాలయాలకు వచ్చి పుస్తక పఠనం చేస్తే విజ్ఞానంతో పాటు మనోవికాసం కలుగుతుందన్నారు. అదేవిధంగా పోటీ పరీక్షలకు కావలసిన పుస్తకాలు గ్రంథాలయంలో లభించడం ద్వారా ఉన్నతమైన విద్య కోసం ఉపయోగపడుతుందన్నారు. అలాగే విశ్రాంతి మండల విద్యాశాఖ అధికారి ఎం.సత్యనారాయణ మాట్లాడుతూ పిల్లలను గ్రంథాలయంలో మెంబర్షిప్ తీసుకొని వారికి కావలసిన పుస్తకాలను చదివేందుకు వీలు కలుగుతుందని ఆయన తమ అభిప్రాయాన్ని తెలియజేశారు అదేవిధంగా స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ఎంఎస్ రమేష్ ఎంపీ. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బి.నాగభూషణరావు విశ్రాంతీ ఉపాధ్యాయులు సత్యనారాయణ పలువురు గ్రంథాలయాల విశిష్టమైన పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు జడ్పీ ఉన్నత పాఠశాల పీఈటి పి రమాదేవి పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనగా ఈ వారం రోజుల పాటు జరిగిన వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎస్సై సాగర్ బాబు మండల విద్యాశాఖ అధికారి జె.. త్రినాధ రావు విశ్రాంతి మండల విద్యాశాఖ అధికారి ఎం. సత్యనారాయణ పలువురు చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.

# తప్పుడు ప్రకటనలతో మభ్యపెడుతున్న ఎంపిడిఓ సిబ్బంది

**– లేని ఎంపిడిఓ అధ్యక్షత వహించారంటూ అబద్ధపు మాటలు – సర్పంచులుకు, ఉప సర్పంచులు మీటింగ్ అంటూ కలరింగ్**



**మెరకముడిదాం నవంబరు 20 మేజర్ న్యూస్ :** కంచే చేనుమేసిన చందాన మెరకముడిదాం మండల పరిషత్ కార్యాలయం ఉద్యోగులు తయారయ్యారని జరుగుతున్న సంఘటనలు అద్దం పడుతున్నాయి. అత్యుత్సాహమో, లేదా తాము ఏది చెబితే అదే నిజమని ప్రజలు నమ్మే స్తారని అనుకుంటున్నారో, ఏమో తెలియదు గానీ, మండల పరిషత్ అధికారులు పత్రికలుకు ఇచ్చే సమాచారం ఇటీవల కాలంలో వివాదాస్పదం అవుతోంది. ఇదివరలో జరిగే ఒక కార్యక్రమానికి వార్తలు కవర్ చేయడానికి పిలవబోయే, బోజనానికి రండని ఇచ్చిన ప్రకటన పై విమర్శలు వచ్చాయి. మరలా సీన్ రిపీట్ బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగే సమావేశంలో శుద్ధ అబద్దం ఆడేశారు." పేదరికం లేని మెరుగైన జీవనోపాధి గ్రామాలు" తయారు చేసేందుకు, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బుధవారం మండలం లోని 29 పంచాయతీల సర్పంచులకు, 29 ఉప సర్పంచులకు 25 పంచాయితీ కార్యదర్శులతో పాటు వెలుగు సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి సుధాకర్ పట్నాయక్ అధ్యక్షత వహించారు. అయితే ఇక్కడ అధికారులు పత్రికలకు ఇచ్చిన ప్రెస్ నోట్‌లో గౌరవ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గొర్లె భాస్కర రావు అధ్యక్షత వహించినట్లు ఉంది. వాస్తవానికి బుధవారం ఎంపిడిఓ మండల కేంద్రం నకు రాలేదని సమాచారం. బాధ్యతాయుతమైన ఉద్యోగులు ఇలా తప్పుడు సమాచారం ఇస్తూ ప్రజలకు ఏమి మెసేజ్ ఇవ్వదలచు కున్నారో వారికే తెలియాలి. ఇందులో ఇంకో అబద్ధం. సర్పంచులు ,ఉపసర్పంచలు కలసి 58 మంది ఈ శిక్షణకు హాజరు కావాల్సి ఉంది. కానీ ఈ శిక్షణకు పట్టుమని పది మంది సర్పంచులు, ఉప సర్పంచులు హాజరు కాలేదు. అయినా సర్పంచులు కు శిక్షణ అంటూ, పత్రికా ప్రకటనలో తప్పుడు అంకెలు ఇచ్చి పైఅధికారులను తప్పు తోవ పట్టిస్తున్నారు. ఇలా హాజరు కాని వారిని ఉన్నట్లు చెబుతుంటే అర్థం ఏముందని ముక్కున వేలేసు కొంటున్నారు. బుధవారం జరిగే రోజు శిక్షణా తరగతులకు అడ్మినిస్ట్రేటివ్ అధికారి సుధాకర్ పట్నాయక్‌నే అధ్యక్షత వహించారు. నిజానికి ఎంపీడీఓ గొర్లె . భాస్కర రావు ఆ రోజు మండల పరిషత్ కార్యాలయానికి హాజరు కాలేదని ఆయనకూ తెలుసు. ఒక బాధ్యతాయుతమైన ఉద్యోగి ఎంపీడీఓ లేకుండా, ఇలా లేని ఎంపీడీఓ ఉన్నట్లు, అధ్యక్షత వహించినట్లు తప్పుగా ప్రకటన విడుదల చేయడం హాస్యాస్పదం. కార్యదర్శులు కూడా ఇదే తరహాలో తమ, తమ కార్యాలయాల్లో జరిగే సమావేశాలు, శిక్షణలు జరిపే అవకాశం లేకపోలేదని పలువురి అభిప్రాయం. విధుల్లో అధికారుల నిర్లక్ష్యానికి, అలసత్వానికి ఇంతకన్నా నిదర్శనం ఏముందని ప్రజలు అధికారుల తీరును ఖండిస్తున్నారు.

# వైభవం శ్రీ సత్య సాయి బాబా శత వర్ష జయంతి

## - 60 వసంతాలు నిండిన వారికి సన్మానం



**లక్కవరపుకోట, నవంబర్ 20 (మేజర్ న్యూస్) :** మండలంలోని ఎల్.కోట కోమటి వీధిలో గల భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతవరస జయంతి ఉత్సవాలను బుధవారం సాయి భక్తులు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రత్యేక భజనలు పూజా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు బాబా భక్తులలో 60 వసంతాలు నిండిన 15 మందిని ఉత్సవాల సందర్భంగా భజన మండలి సభ్యులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సాయి భక్తులు మాట్లాడుతూ సత్య సాయి బాబా ప్రపంచ శాంతిని కోరుకోవడం తోపాటు నిరుపేదలను అభాగ్యులను ఆదుకునేందుకు ఎన్నో సేవా సంస్థలను నిర్మించి భక్తుల విరాళాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని తిరిగి భక్తులు నిర్భాగ్యుల సేవకు వినియోగించి ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందారని మానవసేవే మాధవసేవ అనే తత్వాన్ని బాబా తన భక్తులకు బోధించి తద్వారా ప్రతి ఒక్కరు మనసులో దేవునిగా కొలువై పూజలు అందుకుంటున్నారని ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని బాబాను నమ్ముకున్న వారికి కష్టాలు దరి చేరవని ఆయన నిత్యం వెన్నంటి ఉంటాడని నమ్మకం తమలో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనాథ్ పెదబాబు రాజు మాస్టర్ భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చెత్తను సంపదగా మలిచి గ్రామాలనుపరిశుభ్ర-పచ్చదనంగా ఉంచాలి

## ఎంపీడీవో ఎస్.రామకృష్ణ



**బాడంగి, నవంబర్ 20 (మేజర్ న్యూస్) :** గ్రామీణ అభివృద్ధిలో పరిశుభ్రత, పచ్చదనం ముఖ్యం అనే సందేశాన్ని స్పష్టంగా చాటి చెప్పుతూ పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ థీమ్-5 లక్ష్యాల అమలుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ అభివృద్ధి మరియు పంచాయతీరాజ్ శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో నవంబర్ 3 నుండి 29 వరకు రాష్ట్రవ్యాప్తంగా శిక్షణా కార్యక్రమాలు జరుగుతున్నాయి. అదే కార్యాచరణలో బాగంగా రెండవరోజు గురువారం బాడంగి మండల పరిషత్ సమావేశ భవనంలో వెలుగు వివోలు, వివో ఏ లుకు అవసరమైన పరిజ్ఞానం, నైపుణ్యాలను అందించేందుకు రెండు పూటలా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో ఎస్. రామకృష్ణ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి గ్రామాల పరిశుభ్రత నిర్వహణ, చెత్తను సంపదగా మలచే విధానాలు, పర్యావరణ స్థిరత్వానికి గ్రామాలు తీసుకోవాల్సిన చర్యలు వంటి అంశాలపై విపులంగా అవగాహన కల్పించారు. విజన్-2047 లక్ష్యాలను గ్రామస్థాయిలో సాకారం చేసేందుకు ఈ శిక్షణలు మార్గదర్శకంగా నిలుస్తాయని డిప్యూటీ ఎంపీడీఓ పి. దేవి కూమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఏవో శ్రీలక్ష్మి వెలుగు ఏపీఎం రత్నకుమార్. తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో బాధ్యతగా ఉండండి : కార్యదర్శులకు కమిషనర్ నల్లనయ్య ఆదేశం



**విజయనగరం కార్పొరేషన్ నవంబర్ 20: మేజర్ న్యూస్ :** విధి నిర్వహణలో కార్యదర్శులు బాధ్యతగా ఉండాలని నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు.నగరంలోని జమ్ము ప్రాంతంలో ఉన్న 7వ నెంబరు వార్డు సచివాలయాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యదర్శులహాజరు పట్టిక తోపాటు రికార్డులను కూడా పరిశీలించారు. సకాలంలో కార్యదర్శులు విధులకు హాజరవుతున్నారా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. విధుల పట్ల ఉదాసీనంగా ఉన్న కార్యదర్శులను మందలించారు. ఇటువంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలని చెప్పిన ఆయన ప్రతిరోజు సచివాలయాల పరిధిలో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. అలాగే ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు తక్షణమే పరిష్కారమయ్యే దిశగా కృషి చేయాలన్నారు.

# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి



**విజయనగరం కార్పొరేషన్ నవంబర్ 20: మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన,బిజెపి ప్రభుత్వం అట్రాసిటీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని, దీనిలోభాగంగా విజయవాడ స్వరాజ్యమైదానంలో 4%ా%4 కోట్ల వ్యయంతో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం, అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మక చేపట్టిన అంబేద్కర్ స్మృతి వనంపై నిర్లక్ష్యం చేస్తుందని అంబేద్కర్ రైట్స్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు బొంగ భానుమూర్తి అన్నారు. ఈ మేరకు జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జోహార్ కు వినతిపత్రం అందజేశారు. గత 18 నెలలుగా రాష్ట్రంలో అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం ద్వారా రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు కావడం లేదని, ఎస్సీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై వేధింపులు జరుగుతున్నాయని కమిషన్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో దారాల వెంకటేష్ లోపింటి రామకృష్ణ, నిమ్మకాయల శంకరమ్మ, పట్టా కనకరాజు, బండి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ ఉద్యోగి దుర్గా ప్రసాద్‌కు ఘన నివాళి

## ప్రభుత్వ లాంఛనాలతో స్వగ్రామంలో అంత్యక్రియలు! శోక సంద్రంలో కుటుంబ సభ్యులు!





**మెరకముడిదాం నవంబర్ 20 మేజర్ న్యూస్ :** అస్సాం రాష్ట్రంలో ఆర్మీ జవానుగా ఉద్యోగ విధులు నిర్వహిస్తూ, రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆర్మీ జవాన్ దివంగత అడ్డూరి దుర్గాప్రసాద్ కు మెరకముడిదాం మండలం స్వగ్రామమైన గొల్లలవలసలో ప్రభుత్వ లాంఛనాలతో, కుటుంబ సభ్యుల సమక్షంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, వందలాదిమంది జన సమూహం మధ్య గురువారం అంత్యక్రియలు నిర్వహించారు. దేశరక్షణ కోసం తానున్నానని, 2024 లో అగ్ని వీర్ లో ఉద్యోగం పొంది అర్ధాంతరంగా తనువు చాలించటంతో కుటుంబ సభ్యులు కన్నీరు పర్యంతమయ్యారు. మెరకముడిదాం మండలం గొల్లలవలస గ్రామానికి చెందిన అడ్డూరి. పాపారావు , లక్ష్మీ దంపతులు జన్మించిన దుర్గా ప్రసాద్ అర్ధాంతరంగా తనువు చాలించడంతో తల్లిదండ్రులు, తోబుట్టువులు శోకసముద్రంలో మునిగారు. మంగళవారం తన తోటి జవాన్ తో కలిసి రోజు వారీ ఉద్యోగ విధులు నిర్వహించేందుకు ద్విచక్ర వాహనం పై వెళు తుండగా, ఆర్మీ వాహనం ఢీకొని దుర్గా ప్రసాద్ మృతి చెందిన విషయం తెలిసిందే. ఆర్మీ హెడ్ క్వార్టర్స్ నుంచి దుర్గాప్రసాద్ మృతి చెందినట్లు మంగళవారం రాత్రి మృతిని తల్లిదండ్రులకు సమాచారం అందింది. ఈ వార్త తెలుసుకున్న గ్రామస్తులు కుటుంబ సభ్యులు దుర్గాప్రసాద్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతని వ్యక్తం చేశారు. 19 ఏళ్లకే ఉద్యోగంలో చేరిన దుర్గాప్రసాద్, సంవత్సర కాలంలోనే మరణించడం కుటుంబ సభ్యులను గ్రామస్తులను కలచివేస్తుంది. ఇదిలా ఉండగా చీపురుపల్లి నుంచి గురువారం భారీ ఊరేగింపుతో మృతుని దేహం పై జాతీయ జెండాను కప్పి సైనిక లాంఛనాలతో గొల్లలవలస గ్రామానికి తీసుకువచ్చి అధికారులు అంత్యక్రియలు నిర్వహించారు. మెరకముడిదాం మండలం గొల్లలవలస గ్రామానికి చెందిన అడ్డూరి దుర్గపసాద్ వయస్సు 20 అగ్ని వీర్ అస్సాం బెటాలియన్ లో ప్రమాదుశాత్తు మరణించిన ప్రసాద్ వారి యొక్క పార్ధవదేహానికి భారత ప్రభుత్వ ఆర్మీ వారి లాంఛనాల ప్రకారం స్థానిక శాసనసభ్యులు కిమిడి. కళా వెంకటరావు, చీపురుపల్లి ఇంచార్జీ రెవెన్యూ డివిజనల్ అధికారి పి. ప్రమీల గాంధీ , మరియు మెరకముడిదాం రెవెన్యూ అధికారిని ఆకుల.సులోచన రాణి బుధరాయవలస సబ్ ఇన్స్పెక్టర్ లోకేష్ కుమార్ సంతకవిటి ఎస్సై ఆర్. గోపాల రావు, రేగడి అమదాలవలస ఎస్సై, ప్రభుత్వ అధికారులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం : డీఎస్పీ ఎస్ రాఘవులు



**చీపురుపల్లి నవంబర్ 20 మేజర్ న్యూస్ :** రహదార్లపై నిత్యం ఆటోలను నడుపుతూ జీవనం సాగిస్తున్న ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను తప్పని సరిగా పాటించడం ద్వారా ప్రమాదాలకు గురి కాకుండా ఉండవచ్చని చీపురుపల్లి డీఎస్పీ ఎస్ రాఘవులు అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో గురువారం రహదారి భద్రత పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురి కావడం వలన ప్రాణాలు కోల్పోతే ఆయా కుటుంబాలు రోడ్డున పడతాయని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రత్యేకించి సెల్ ఫోన్, మద్యపానం సేవించి వాహనాలు నడపడం, మైనర్లకు వాహనాలు ఇవ్వడం, రికార్డులు లేకుండా వాహనాలు నడపడం వంటివి చట్టరీత్యా నేర పరిధిలోకి వస్తాయన్నారు. ఆటోలలో పెద్దపెద్ద సౌండ్లతో ఎటువంటి అనుమతులు లేకుండా పాటల బాక్సులను ఏర్పాటు చేయకూడద న్నారు. నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. అదే విధంగా నిత్యం ప్రయాణాలు సాగించే ఆటో డ్రైవర్లు అనుమానస్పద వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా సమాజంలో జరుగుతున్న పలు రకాల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మాదక ద్రవ్యాలకు బానిసలు కాకూడదని, అక్రమ రవాణాలకు పాల్పడకూడదని కోరారు. సైబర్ నేరాల పట్ల అవగాహన పెంచుకుని సైబర్ నేరాల్లో ఇరుక్కోకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎల్ దామోదర్ రావు, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఫోటోలు చిత్రీకరించిన

# విలేకరిని బెదిరించిన ఉపాధ్యాయుడు.!

### – డిలీట్ చేయకపోతే అంతు చూస్తానని హెచ్చరిక! – తీవ్రంగా ఖండించిన మండల విలేకరుల సంఘం.!



**మెరకముడిదాం నవంబర్ 20 మేజర్ న్యూస్ :** శాతంవలస పాఠశాలలో మధ్యాహ్న భోజన శాలలో కుక్కలు సంచరిస్తున్న ఫోటో తీసిన విశాలాంధ్ర విలేఖరి ని ఫోటోలు డిలీట్ చేయకపోతే నీ అంతు చూస్తామని శాతంవలస ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల సిబ్బంది హెచ్చరించి, సెల్ లాక్కొని నేల కేసి కొట్టారని మెరకముడిదాం మండల విశాలాంధ్ర విలేకరి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనను మండల విలేకరుల సంఘం తీవ్రంగా ఖండించింది. మండలంలో శాతంవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలలో ఎన్నడూ లేనివిధంగా కనీవిని ఎరుగని రీతిలో అపరి శుభ్రమైన వాతావరణంలో, వీధి కుక్కల నడుమ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్న వైనాన్ని సెల్ లో ఫోటోలు బంధిస్తున్న విశాలాంధ్ర విలేకరిపై ఉపాధ్యాయ సిబ్బంది భౌతికంగా మూకుమ్మడిగా దాడి చేసేందుకు యత్నించడమే కాకుండా, సెల్ లాక్కొని నేలకు కొట్టి, నీ దిక్కున్న కాడ చెప్పుకో అనడం, విద్యాబుద్ధులు నేర్పాల్సిన గురువులు ఏ స్థాయికి దిగజారారో అర్థం అవుతోందని బాధిత విశాలాంధ్ర విలేకరి అన్నారు. దీంతో ఉపాధ్యాయులు ఎంతకు దిగజారన్నది అవగతం అవుతుందని, ఉపాధ్యాయులు ఇలా చేయడం దారుణమన్నారు. జరిగిన సంఘటనపై సంబంధిత ఉపాధ్యాయులు తక్షణమే విలేకరులకు క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో జిల్లా, రాష్ట్ర విలేకరుల సంఘం దృష్టికి తీసుకురావాల్సి వస్తుందని మండల విలేకరుల సంఘం తెలిపింది.

**మండల విద్యాశాఖ అధికారి వివరణ :** శాతమ వలస పాఠశాలలో గురువారం, చోటు చేసుకున్న సంఘటనలపై మండల విద్యాశాఖ అధికారి ఎం చంద్రశేఖర్ ను విలేకరులు వివరణ కోరగా ఈ విషయంపై విచారణ జరిపి, వివరాలు వెల్లడిస్తామన్నారు.

# హరినామ సంకీర్తనతో మారుమోగిన పాతరేగ



**రామభద్రపురం నవంబర్ 20 మేజర్ న్యూస్ :** మండల పరిధిలో పాతరేగ గ్రామంలో గురువారంతెల్లవారుజాము 5 గంటల నుండి తొమ్మిది గంటల వరకు గోమాతను పసుపు కుంకుమలతో పూజిస్తూ తిరువీధుల్లో ఓం నమశ్శివాయ నామకరణంతో భక్తి పాటలు పాడుకుంటూ కార్యక్రమం నిర్వహించారు. కార్తీక మాసంలో గోమాత పూజిస్తేసకల దేవతలను పూజించినట్లు భక్తులు యొక్క నమ్మకము ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పియూసి సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బేబీనాయన



బొబ్బిలి, నవంబర్ 20: మేజర్ న్యూస్ : వైఎస్ఆర్ కడప జిల్లా, ఎర్రగుంట్ల గ్రామంలో ఉన్న రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్‌లి ను ఈరోజు గౌరవ పియూసి చైర్మన్ కూన రవికుమార్ అధ్యక్షతన కమిటీ సభ్యులు సందర్శిం చడం జరిగింది. అనంతరం పియుసి కమిటీ సభ్యులైన శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కమిటీ పరిశీలనలో భాగంగా, ప్రాజెక్టులో సాంకేతిక పనితీరు, విద్యుత్ ఉత్పత్తి, పరిష్కరించవలసిన సమస్యలను గురించి చర్చించడం జరిగింది.

## ధాన్యం కొనుగోలు కేంద్రం

# నిర్వహనపై సిబ్బందికి శిక్షణ



**లక్కవరపుకోట నవంబర్ 20 (మేజర్ న్యూస్)** రైతుల నుంచి ధాన్యాన్ని సేకరించెందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై సిబ్బందికి అవగాహన కల్పించేందుకు బుధవారం ఎల్ కోట ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎల్ కోట వేపాడ మండలాలకు చెందిన వ్యవసాయ శాఖ అధికారులకు సిబ్బందికి శిక్షణా కార్యక్రమం ఇన్చార్జి ఏడిఏ డాక్టర్ హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రతీ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల నుంచి ధాన్యం ఏవిధంగా సేకరించి నాణ్యత ప్రమాణాలు వున్నా వారికి తగిన మతద్దరు ఇవ్వాలి అని దళారుల వద్ద కు రైతులు వెళ్లి మోస పోకుండా ఎలా రైతులకు అవగాహన కల్పించాలోతదితర విషయాలు వివరించారు ఈ క్రాప్‌లో పంట నమోదు అలాగే ఈకెవైసి చేసుకున్న ప్రతి రైతు వద్ద నుంచి ముందస్తు టోకెన్ ప్రకారం రైతుల వద్ద కి వెళ్లి ధాన్యం కొనుగోలు ఏ విదంగా చేయాలి తెలిపారు. ధాన్యం కొనుగోలు సమయం లో ప్రతి రైతు నుంచి బయోమెట్రిక్ తీసుకొని ఫండ్ ట్రాన్స్ఫర్ స్లిఫ్ ఇవ్వడం ద్వారా కొనుగోలు పూర్తి అవుతుంది అని మద్దత్తు ధర కంటే తక్కువ ధరకు రైతులు మిల్లర్‌ల వద్ద కు వెళ్లి అమ్ముకోవలసిన అవసరం లేకుండా చూడాలి అని హరి కృష్ణ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎల్.కోట వేపాడ, రెండు మండలాల అగ్రికల్చర్ అసిటెంట్స్, టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు మరియు పిఏ సి ఎస్ సిబ్బంది మరియు ఫార్మర్ ప్రొడ్యూస్ ఆర్గనైజషన్ సభ్యులు, లక్కవరపుకోట మండల వ్యవసాయాధికారి హరికృష్ణ, ,వేపాడ మండల వ్యసాయధికారి స్వాతికుమారి పాల్గొన్నారు.

## పచ్చదనం, పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంఎల్ఎన్ ప్రసాద్**



**సీతానగరం, నవంబర్ 20, మేజర్ న్యూస్ :** సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లోని థీమ్–5 క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్‌పై స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వెలుగు వీఓఏ లు మరియు డ్వాక్రా సంఘం మహిళలకు ఎంఓటిలు శశి భూషణ్ సంతోష్ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈమేరకు ఎంపీడీఓ ప్రసాద్ మాట్లాడుతూ స్వచ్ఛ రథం త్వరలో మన మండలానికి కేటాయిస్తారని ప్రజలు వారి దగ్గర నిల్వ ఉంచిన ప్లాస్టిక్, ఇనుము, అల్యూమినియం, కాగితపు వ్యర్థాలు ఇచ్చి తమకు నచ్చిన నిత్యావసర సరుకులు తీసుకోవచ్చని పచ్చదనం. పరిశుభ్రమైన గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్లాస్టిక్ విని యోగానికి స్వస్తి పలికి ప్రత్యామ్నాయంగా మార్గాలు అనుసరించాలని పిలుపునిచ్చారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంతో ఆరోగ్యానికి, పర్యావరణానికి ఎంతో హాని కలిగిస్తుందని వీటికి ప్రత్యామ్నా యంగా క్లాత్ మెటీరియల్ తో తయారైన సంచులు,పేపర్ కవర్స్, మెటల్,స్టీల్ వాటర్ బాటిల్స్ విని యోగానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నా రు. ప్లాస్టిక్ క్రమేణా చిన్న మైక్రో ప్లాస్టిక్ గా విచ్ఛిన్నమై నీరు,గాలి, ఆహారం ద్వారా మనలో ప్రవేశించి ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపు తుందన్నారు.ప్రస్తుతం ఎదుర్కొంటు న్న ప్రాణాం తక వ్యాధి క్యాన్సర్ కు ప్రధాన కారణ భూతం ప్లాస్టిక్ కాలుష్యమని తెలిపారు.ప్లాస్టిక్ ప్యాకింగ్ తో ఉన్న వేడి ఆహార పదార్థాలు తీసుకోవడం ఎక్కువ అనర్థం కలుగుతుందన్నారు అనంతరం శిక్షణ కార్యక్రమాన్ని డిఎల్పిఓ నాగభూషణ్ పరిశీలించి శిక్షణ తరగతులు హాజరైన వాళ్ళకి ధ్రువీకరి పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఈవోపీఆర్డి ఎం సురేష్. వెలుగు ఏపీఎం భారతి. పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధి లక్షణాలు గుర్తించే లక్ష్యంగా సర్వేలు చేపట్టాలి

**ఎన్.సి.డి పిఓ డాక్టర్ జగన్ మోహన్**



**సీతానగరం, నవంబర్20 :** వ్యాధి లక్షణాలు గుర్తించేందుకే ఆరోగ్య సర్వేలు అని జిల్లా ఎన్.సి.డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్ మోహన రావు స్పష్టం చేశారు. బాలగుడబ హెల్త్&వెల్నెస్ కేంద్రాన్ని గురు వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య తనిఖీలు, సర్వేల రికార్డులు, ఆన్లైన్ నమోదు పరిశీలించారు. ఏమేరకు వ్యాధి లక్షణాలు గుర్తిస్తున్నారు. చికిత్స, పర్యవేక్షణ వివరాలు తెలుసు కున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎన్.సి.డి సర్వే, ఆర్ బి.ఎస్.కె స్క్రీనింగ్ ల తీరుపై పరిశీలించారు. అసంక్రమిత వ్యాదులు గుర్తించేందుకు ఎన్.సిడి సర్వే అని, రక్తపోటు, మధుమేహం, హృద్రోగ సమస్యలతో పాటు ముఖ్యంగా క్యాన్సర్ లక్షణాలు గుర్తించడంలో ఎక్కువ శ్రద్ధ వహించాలన్నారు. నోటి,రొమ్ము,సర్వైకల్ క్యాన్సర్ అనుమానిత లక్షణాలు ముందస్తుగా గుర్తించి క్యాన్సర్ ముప్పు నుండి తప్పించే దిశగా కృషి చేయాలన్నారు. ఎన్ఎఫ్.హెచ్ఎస్ సర్వే నిర్దేశించిన లక్ష్యాలను చేరాలన్నారు.

అలాగే స్కూల్, అంగన్వాడీ పిల్లల స్క్రీనింగ్ పై ఆరా తీశారు. 4డి లు అయినటువంటి పుట్టుక,ఎదుగుదల లోపాలు,వైకల్యాలు, ఆలస్యాలు,దృష్టి, వినికిడి,సంభాషణ,మానసిక సమస్యలు గుర్తించే లక్ష్యంగా ఆర్.బి.ఎస్.కె స్క్రీనింగ్ జరపాలన్నారు.నిర్దేశించిన లక్ష్యాలు ఏమేరకు చేరుకున్నారు సంబంధిత యాప్ లలో తనిఖీ చేశారు.గుర్తించిన లక్షణాలను వైద్యాధి కారులు వ్యాధి నిర్ధారణ చేయాలన్నారు.లెప్రసీ సర్వే జరుగుతున్న తీరుపై తెలుసుకున్నారు.గ్రామంలో సీజనల్ వ్యాదులు ఏమైనా గుర్తించారా,డ్రైడే కార్యక్రమాల అమలుపై ఆరా తీశారు. అనంతరం కేంద్రంలో మందులు లభ్యతపై తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సిహెచ్ఓ జగదీష్, ఏఎన్ఎమ్ స్వాతి ముత్యం,ఆశ కార్యకర్తలు, సిహెచ్.డబ్ల్యులు ఉన్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

**– మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి – విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేత**

**– శాఖ గ్రంథాలయ నిర్వాహకులు మధుసూదనరావు**



**గరుగుబిల్లి, నవంబర్ 20, మేజర్ న్యూస్ :** గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి గిరడపల్లి పైడి తల్లి అన్నారు.మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో వారం రోజులు పాటు నిర్వహించిన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భముగా గురువారం నిర్వ హించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి మాట్లాడారు.గ్రంథాలయ వారోత్స వాలు సందర్భంగా శాఖా గ్రంథాలయ నిర్వాహకులు నల్ల మధుసూదన రావు ఆధ్వర్యంలో గరుగుబిల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురు కుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ అరసాడ రజనీకుమారి పర్యవేక్షణలో విద్యార్థులకు వ్యాస రచన మరియు క్విజ్ పోటీలను నిర్వహించారు.ఇందులో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఎంపీడీవో జి పైడితల్లి చేతులు మీదుగా బహు మతులను అందజేశారు.అనంతరం జరిగిన సమావేశంలో మండల పరి షత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాల యాలను ఉపయోగించుకోవాలని ఈసందర్భంగా కోరారు.మండల విద్యాశాఖ అధికారి పల్లి జోగారావు మాట్లాడుతూ గ్రంథాలయాల్లో పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు ఉన్నాయని వీటిని నిరుద్యోగ యువత ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు.గరుగుబిల్లి జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు కె తేజస్విని మాట్లాడుతూ గ్రంథాలయాలు ఆధునిక దేవాల యాలని తెలిపారు.విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో శాఖా గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు,శ్రీసాయి నికేతన్ హై స్కూల్ కరస్పాండెంట్ పక్కి సదా శివరావు,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల మరియు కళాశాల ఉపాధ్యాయులు పాటూరు వరలక్ష్మి, లైబ్రేరియన్ కె.మాధవి, సిఆర్పి బోను రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కార్తీకమాసం ముగిసిన తదుపరి వచ్చే పాడ్యమి "పోలి పాడ్యమి"

**– జ్యోతిష్య ప్రవీణ వివిఎస్ఎల్ఎన్ శర్మ వెల్లడి – నేడు పోలిపాడ్యమి : వివిఎస్ఎల్ఎన్ శర్మ**



**గరుగుబిల్లి, నవంబర్ 20, మేజర్ న్యూస్ :** పోలిపాడ్యమి...కార్తీకమాసం ముగిసిన తర్వాత వచ్చిన పాడ్యమి రోజు...దీన్ని పోలి స్వర్గం అని కూడా అంటారు... పూర్వము ఒక మహిళ కార్తీకమాసం నెల రోజులు క్రమం తప్పకుండా నియమనిష్టలతో దీపా రాధన చేసి పరమశివుని పూజించి మోక్షము పొందిం దని... పోలి పాడ్య మి రోజున స్వర్గ ప్రాప్తి పొందిందని పురాణంలో చెప్పబడిందని వేమకోటి జ్యోతిష్యాలయం జ్యోతిష్య ప్రవీణ, వాస్తు ఆచార్య, సంఖ్యాశాస్త్ర విశారద,సువర్ణ ఘంటా కంకణ ధారణ సన్మాన గ్రహీత వేమకోటి సుబ్బలక్ష్మీనరసింహశర్మ వెల్లడించా రు.పోలిపాడ్యమి కార్తీక అమావాస్య తరువాత రోజు వచ్చే రోజు పోలి పాడ్యమి అని తెలిపారు. ఈ రోజు నుండి మార్గశిర మాసం ప్రారంభమ వుతుందన్నారు. కార్తీక మాసంలో శివుడిని పూజిస్తారని అదే విధము గా మార్గశిర మాసంలో విష్ణుమూర్తిని పూజిస్తారని జ్యోతిష్య ప్రవీణ వేమకోటి సుబ్బలక్ష్మీ నరసింహశర్మ భక్తులకు వివరించారు. ముఖ్యంగా కార్తీక మాసంలో చేసిన వ్రతములు, దానములు, దీప దానాలు,వ్రత నియమాలు అన్ని పోలి పాడ్యమితో పూర్తవు తాయని పేర్కొన్నారు.నదీ స్నానములు మరియు సముద్రంలో స్నానములు చేసి దీప దానములు ఇవ్వడం,అరటి దొప్పల యందు ఉంచి నదిలో విడిచిపెట్టి దానధర్మంలు చేస్తారో వారికి శివకేశవుల యొ క్క అనుగ్రహము కలిగి స్వర్గలోక ప్రాప్తి కలుగుతుందని కార్తీక పురా ణంలో చెప్పడం జరిగిందని జ్యోతిష్య ప్రవీణ వి ఎస్ ఎల్ ఎన్ శర్మ తెలిపారు. 21వ తేదీ శుక్రవారం నుండి మార్గశిర మాసం ప్రారంభమై వచ్చే నెల 19వ తేదీ వరకు ఉంటుం దని చెప్పారు.అన్ని మాసంలలో కెల్లా శ్రేష్టమైన,ఇష్టమైన మాసముగా శ్రీకృష్ణ పరమాత్మ భగవద్గీతలో మార్గ శీర్షోహం అని స్వయంగా చెప్పడం జరిగిందని జ్యోతిష్య ప్రవీణ వి ఎస్ ఎల్ ఎన్ శర్మ భక్తులకు ఉద్భోధించారు.

# పంచ తంత్రం, పెదబాల శిక్ష, రామాయణం వంటి పుస్తకాలు చదవండి

**– ఎంఈఓ ఆనందరావు**



**సీతంపేట నవంబర్ 20మేజర్ న్యూస్ :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఈరోజు చివరి రోజు గురువారం ముగింపు కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.సీతంపేట మండల విద్యాశాఖాధికారి ముడిదాన ఆనందరావు మాట్లాడుతూ పిల్లలు పంచతంత్రం ,భగవద్గీత, వింగ్స్ ఆఫ్ ఫైర్ లాంటి పుస్తకాలు లైబ్రరీలో పుస్తకాలు చదవాలి. అని పెద్ద బాలశిక్ష రామాయణం. స్టోరీ కాకుండా ఫిక్షన్ మరియు నాన్ఫిక్షన్ కథలు చదవాలని అవి చదివితే విజ్ఞానం పెరుగుతుంది అని అలా మనకు పుస్తకాలు చదవడం అలవాటుగా మారుతుందని రచయితలు విషయాన్ని వాళ్ళు పుస్తకాల్లో వారి జీవితాల్లో జరిగిన కొన్ని మంచి విషయాలు చెబుతారు అందులో కొన్ని తప్పులు విడిచి పెట్టి వారితో పాటు మన జీవించినట్లే ఆ తప్పులు మనం చేయకుండా మనకు ఏమి అయితే సపోర్ట్ చేస్తావో అవి మనం గ్రహించుకోవాలి. ఇవే కాకుండా ఒక ప్రదేశం కోసం రాసిన పుస్తకం చదివి మంచి విషయం గ్రహించుకోవచ్చు అని ఓ పుస్తకం చదివిన తర్వాత దాని నుంచి మనం ఏమి నేర్చుకున్నాము అతి ముఖ్యం అని, ప్రధానమంత్రి రాష్ట్రపతులు పెద్దపెద్ద వాళ్లు మనకు తరగతి పుస్తకాలే కాకుండా మిగతా పుస్తకాలు చదవమని చెబుతారు. అలాగే ప్రధాన ఉపాధ్యాయుడు వెంకట రావు మాట్లాడుతూ యోజన మ్యాగజైన్ పత్రిక చదవాలని ప్రపంచంలో ఏం జరుగుతుందో తెలుస్తుంది అని కొత్త విషయాలను ఎలా డీల్ చేయాలో తెలుస్తాయి అని తెలిపారు. అటు తర్వాత విజేతలకు బహుమతి ప్రధానం వ్యాస రచన పోటీలో మొదటి బహుమతి %ఎ%. లక్ష్మీ ప్రణీత,9వ తరగతి, %ఖ+దీఎ% స్కూల్, రెండవ బహుమతి %ు%. జ్యోతిర్మయి, 10వ తరగతి, గవర్నమెంట్ హై స్కూల్, మూడవ బహుమతి %+%. అలేఖ్య, 10 వ తరగతి, గవర్నమెంట్ హై స్కూల్, డ్రాయింగ్ పోటీలు %ూ%. కావ్య 10 వ తరగతి గవర్నమెంట్ హై స్కూల్, రెండవ బహుమతి %ూ%. శ్రావ్య 8వ తరగతి, %ఖ+దీఎ% స్కూల్, మూడవ బహుమతి %దీ%.మౌనిక 10 వ తరగతి గవర్నమెంట్ హై స్కూల్. ముగ్గుల పోటీలు మొదటి బహుమతి %ూ%. అలకనందన, 9వ తరగతి, %ఖ+దీఎ% స్కూల్, రెండవ బహుమతి %ూ%. సన్నీ గ్రేస్ గవర్నమెంట్ హైస్కూల్, మూడవ బహుమతి బి. బాలచంద్రిక, 8వ తరగతి %ఖ+దీఎ% స్కూల్ బహుమతి ప్రధానం చేశారు. రిటైర్ గ్రంథాలయ అధికారి పి. శ్రీరాములుని సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలోగవర్నమెంట్ హై స్కూల్ మరియు కేజీబివి స్కూల్,పాఠశాల పిల్లలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు %ఎ%.వెంకట రావు,స్కూల్ అసిస్టెంట్లు %వీ%.శివకుమార్,అభిమన్యు ,%చీ%. వెంకట రత్నం,%ూ% .గౌరీ శంకర్ మరియు స్కూల్ పిల్లలు స్థానిక గ్రంథాలయ అధికారి బబ్బూరు గణేష్ బాబు సహాయకుడు రామకృష్ణ పాల్గొన్నారు.

# దుగ్గేరు పవర్ ప్లాంట్ అనుమతులు రద్దు చేయాలి

- అనుమతులు రద్దు చేస్తున్నట్లు మంత్రి స్పష్టమైన ప్రకటన చేయాలి - ఈ నెల 22న దుగ్గేరులో జరగనున్న సభకు గిరిజన హాజరుకావాలని ప్రజా సంఘాల పిలుపు - పిసా చట్టాన్ని ముల్లంగించి పవర్ ప్లాంట్ నిర్మాణానికి అనుమతులు
- పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం జరిగితే గిరిజన జీవితంలో నాశనమే! - వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొల్లి గంగునాయుడు



**మక్కువ, నవంబర్ 20, (మేజర్ న్యూస్) :** సాలూరు నియోజకవర్గ పరిధిలో గల మక్కువ మండలం దుగ్గేరు పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నవంబరు 22వ తేదీన దుగ్గేరు లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరనున్న సభకు గిరిజనులు అధిక సంఖ్యలో హాజరుకావాలని వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు కొల్లి గంగు నాయుడు పిలుపునిచ్చారు . ఈ నేపథ్యంలో ఆదివాసి గిరిజన సంఘం, ఏపీ రైతు సంఘం, కౌలు రైతుల సంఘం , వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 22 వ తేదీన దుగ్గేరు లో జరపనున్న సమావేశానికి హాజరు కావాలని కోరుతూ గిరిజన గ్రామాల్లో సంఘాల నాయకులు ప్రచారం చేయడం జరిగిందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లి గంగునాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుగ్గేరు పంప్డ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్లాంట్ కు జీవో నెంబర్ 84 అనుమతులు ఇచ్చారు. ఈ పవర్ ప్లాంట్ కు అవసరమైన నీటిని వెంగళరాయ , తోటపల్లి ప్రాజెక్టు నుండి 24 మిలియన్ క్యూబిక్ మీటర్ల నీటిని తరలించడానికి అనుమతులు కూడా ఇచ్చారని ఆయన ఆరోపించారు. 25 వేల కోట్లతో 2000 మెగావాట్లు తయారు చేసే పవర్ ప్లాంట్ దుగ్గేరు ప్రాంతంలో నిర్మాణం చేస్తే ఈ ప్రాంతంలో పనసభద్ర పంచాయతీలో గల గ్రామాలన్నీ బయటకు తరలించాల్సి వస్తుంది. గిరిజన గ్రామాల్లో ఏదైనా ప్రాజెక్టు నిర్మాణం చేస్తే పీసా చట్టం ప్రకారం, షెడ్యూల్ చట్టం ప్రకారం గ్రామసభల ఆమోదం తీసుకోవాల్సివుంది. కానీ కనీస నివాస గిరిజన గ్రామాల ప్రజల అభిప్రాయాలైనా తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా దుగ్గేరు హైడ్రో పవర్ ప్లాంట్ అనుమతులు ఇవ్వడం దుర్మార్గమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దుగ్గేరు పంప్డ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్లాంట్ నిర్మాణం చేస్తే ఇటు గిరిజనలు బతుకులను నాశనం అవ్వడమే గాక, వెంగళ రాయి సాగర్ ప్రాజెక్టు తోటపల్లి ప్రాజెక్టుల పరిధిలో గల ఆయికట్టు రైతుల ప్రయోజనాల దెబ్బతింటాయని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం హైడ్రో పవర్ ప్లాంట్ల పేరుతో గిరిజన ప్రాంతం మొత్తాన్ని అదానీ ,అంబానీ కార్పొరేట్ పెట్టుబడుదారులకు అప్పచెబుతున్నారు. పవర్ ప్రాజెక్టు వ్యతిరేకిస్తూ దుగ్గేరు ప్రాంత గిరిజనులు , గిరిజనలు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి దృష్టికి తీసుకు వెళితే, ప్రజా అభిప్రాయం మేరకు ముందుకూ వెళతామని మంత్రి సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని కొల్లి దొంగ నాయుడు ఆరోపించారు. మంత్రి వ్యవహార శైలి సరైనది కాదని, మీరు ఏ ప్రజా అభిప్రాయం తో జి ఓ నంబర్ 84 ను అనుమతులకు ఇచ్చారని ఆయన ప్రశ్నిస్తున్నారు. ప్రజాభిప్రాయం లేకుండా పవర్ ప్లాంట్ నిర్మాణానికి ఇచ్చిన జీవోను రద్దు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేస్తున్నారు. దుగ్గేరు పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ కు వ్యతిరేకంగా గిరిజనులు, రైతులు కలిసికట్టుగా ఉద్యమించి, ప్రాజెక్టుకు వ్యతిరేకంగా పోరాటానికి నాంది పలకడానికి నవంబర్ 22వ తేదీన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగే సమావేశానికి ప్రజలందరూ హాజరుకావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎన్వై నాయుడు , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి ఈశ్వరరావు , గిరిజన సంఘం నాయకులు కొండ గొర్రె ఆనంద్ , సిదరపు పాపారావు, కొండటామర మాలతీ, సీదరపు పోలయ్య, కొండతామర సన్యాసి, కొండటామర రాజయ్య పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో బైక్ దొంగ



**పాలకొండ,మేజర్ న్యూస్ :** మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడిన వ్యక్తిని గురువారం అదుపులోకి తీసుకోవడం జరిగిం దని పాలకొండ డిఎస్పీ ఎం.రాంబాబు తెలిపారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా మాట్లాడుతు తోట ప్రసాద్ అనే ఈ వ్యక్తి వ్యసనాలకు బానిసై తన సంపాదన అవసరాలకు సరిపోక పోవడంతో మోటార్ సైకిల్ దొంగతనాలకు అలవాటు పడ్డాడు. పాలకొండ పట్టణంతో పాటు శ్రీకాకుళం జిల్లా జలుమూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగాధరపేట గ్రామంలోనూ మొత్తం ఐదు మోటార్ సైకిల్ను ఈ నిందితుడే చోరీ చేసినట్లు గుర్తించాము.

గురువారం ఉదయం 07.30 గంటల సమయంలో పాలకొండ ఎస్సై మరియు అతని సిబ్బంది పాలకొండ పట్టణంలోని ఎన్కె రాజపురం జంక్షన్ వద్ద వాహ నాలు తనిఖీలు చేస్తుండగా సదరు వ్యక్తి తోట ప్రసాద్ శ్రీకాకుళ వైపు నుంచి పాలకొండ వైపు వస్తున్నాడు. అతను వస్తున్న మోటార్ సైకిల్ ను ఆపి దాని నెంబర్ను పరిశీలించగా అది పాలకొండ పోలీస్ స్టేషన్ %జతీ. చీశీ%. 135/2025 లో గల మోటర్ సైకిల్ అయి ఉండి %ఞూ30౧ూూ%2310 అయి ఉంది. అంతటి ఎస్ఐ సదరు వ్యక్తిని పట్టుకొని విచారించగా మొత్తం పాలకొండ పట్టణంలో నాలుగు మోటార్ సైకిల్ ను, జలుమూరు పోలీస్ స్టేషన్ పరిదిలో ఒక మోటార్ సైకిల్ ను దొంగిలించినట్లు అంగీకరించినాడు అంతట అతను వద్ద ఉన్న మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకుని మిగిలిన మోటార్ సైకిల్ గురించి వాకబు చేయగా, తను దొంగతనం చేసిన మోటార్ సైకిల్ పాలకొండ మండలం వెలగవాడ గ్రామ పరిసరాలో గల తుప్పలో ఉంచివాను అని చెప్పగా మధ్యవర్తుల సమక్షంలో వెలగవాడ గ్రామం గల సొదలాలలో గల మిగిలిన నాలుగు మోటర్ సైకిల్ను తోట ప్రసాద్ ను అదుపులోకి తీసుకోవడం జరిగింది. అని అన్నారు. మీడియా సమావేశంలో డిఎస్పి ఎం.రాంబాబు మాట్లాడుతూ మరికొంత మంది తాళాలు విడిచి పెట్టిస్తున్నారు. చాలా మంది తమ మోటార్ సైకిల్ను ఇంటి బయట పార్క్ చేసి వాటికి సరిగా హ్యాండ్ లాక్ను చేయటం లేదు మోటార్ సైకిల్కు పెట్రోల్ ట్యాంకు లాకులు వేసుకున్న కూడా చాలావరకు దొంగతనాలను నివారించవచ్చు. మోటార్ సైకిల్ గాని ఇతర వాహనాలకు గానీ జీపిఎస్ అమర్చుకున్న ట్లయితే దొంగతనాలను చేదించవచ్చునని డిఎస్పి ఎం రాంబాబు అన్నారు. అనంతరం రాజేష్ రమేష్ సాహులకు రివార్డులు అందించారు. ఈ కార్యక్రమంలో సిఐ ఏ ప్రసాద్ రావు, ఎస్సై ప్రయోగ మూర్తి, పి ఎస్ఐ హేమలత, హెచ్ సి రాజారత్నం, పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శక్తి టీమ్ అవగాహనా కార్యక్రమం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** మహిళలు, బాల బాలికల రక్షణ కొరకు రూపొందించబడిన శక్తియాప్ గూర్చి పాలకొండ శక్తి టీమ్ ఆధ్వర్యంలో స్థానిక అన్నవరం గ్రామం లోని మహిళలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ ఏఎస్ఐ ఝాన్సీ బాయి మాట్లాడుతూ మహిళలు, బాలికల రక్షణ కొరకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. ఆపదలో ఉన్న సమయంలో 112 నెంబర్ కు కాల్ చేసి తక్షణ సహాయం పొందగలరని చెప్పారు. సైబర్ క్రైమ్, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాల పై అవగాహన కల్పించారు. గ్రామం లోకీ కొత్త వ్యక్తులు ఎవరైనా వస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు.

బాలబాలికల రక్షణ కోసం 1098 : సైబర్ క్రైమ్ కొరకు 1930 డ్రగ్ కొరకు 1972 నంబర్లను సంప్రదించాలని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు, మహిళా ఏఎస్ఐ జి.ఝాన్సీ భాయ్, ప్రకృతంబ కానిస్టేబుల్స్, ఏ.రాము, గణపతి, గణేష్ బాబు పాల్గొన్నారు.

## ప్రమాద వశాత్తు పొయ్యిలో పడి కాలిపోయి గాయాల పాలైన గిరిజన మహిళ



**కొమరాడ/పార్వతీపురం, నవంబర్ 20, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం ఉలిపిరి పంచాయితీ కూ నేరు రామభద్రపురం గ్రామానికి చెందిన మండంగి పార్వతి తమ కన్నవారి ఇంటికి దేవు కోన పంచాయతీ అంటి వలస గ్రామానికి ఆదివారం రావడం జరిగిందని గురువారం ఉదయం కర్రల పొయ్యి వద్ద అగ్గి ముట్టించి వంట చేయడానికి సిద్ధమవుతున్న సందర్భంగా ఆ పొయ్యి మీద పడిపోవడంతో తీవ్రగాయాలైన పార్వతిని తమ భర్త దాలయ్య,,కూతురు సుగుణ వెంటనే 108 కి ఫోన్ చేసి పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించడం జరిగింది. పార్వతీపురం జిల్లా ఆస్పత్రిలో కొంతవరకు వైద్యం అందించిన పిమ్మట మెరుగైన వైద్యం కోసం విజయనగరం జిల్లా మహారాజ్ ఆసుపత్రికి తరలించగా అక్కడినుండి ఇంకా మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం కెజిహెచ్ ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఈ విషయం పార్వతమ్మ కూతురు సుగుణ సిపిఎం నాయకుడు కొల్లి సాంబమూర్తికి తెలియ చేశారు. ఈ సమాచారం తెలిసిన వెంటనే కే జి హెచ్ వద్ద ఉన్న ట్రైబల్ సెల్ వద్ద ఉన్న డాక్టర్ మేడం తో సాంబమూర్తి వెంటనేమాట్లాడి మెరుగైన వైద్యం అందించే విధంగా చూడాలని కోరగా వెంటనే మేడంగారు వైద్యం తక్షణమే అందే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కొమరాడ ఎస్సై నీలకంఠం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

## ఉన్నత శిఖరాలకు బాటలు వేసే మార్గదర్శి మంచి పుస్తకం



**విజయనగరం టౌన్ నవంబరు 20 మేజర్ న్యూస్ :** ఉన్నత శిఖరాలకు బాటలు వేసే మార్గదర్శి మంచి పుస్తకం అని, పుస్తక పఠనం వల్ల బుద్ధి కుశలత ఏకాగ్రత పెరుగు తుందని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం విజయ నగరం జిల్లా శాఖ అధ్యక్షులు సముద్రాల గురు ప్రసాద్ పేర్కొన్నారు. సీతం కళాశాల బుక్ రీడర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన పుస్తక సమీక్ష పోటీల్లో సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ అసిస్టెంట్ లైబ్రేరియన్ డాక్టర్ నారాయణ తో పాటు న్యాయ నిర్ణేతగా పాల్గొని మాట్లాడుతూ పుస్తక పఠనం మనసుని వికసింప చేస్తుందని మనోవికాసాన్ని పెంచు తుందని గతాన్ని వర్తమానానికి , వర్తమానాన్ని భవిష్యత్తుకు అను సంధానం చేసే అద్భుత శక్తి పుస్తకం అని అన్నారు పోటీలలో అధ్యాపక విభాగంలో ఎం.ప్రసన్న ,విద్యార్థి విభాగంలో జి.ఉమా దాక్షాయిని విజేతగా నిలిచారు.గత ఏడాది కాలంలో వివిధ రంగాలలో ప్రతిభను కనబరిచిన 30 మంది విద్యార్థులకు ఆంధ్ర ప్రదేశ్ గ్రంథాలయ సంఘం జిల్లా శాఖ అధ్యక్షులు సముద్రాల గురు ప్రసాద్, కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ ఎం శశిభూషణరావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డివి రామ్మూర్తి పాల్గొన్నారు.

## ఉల్లిభద్ర పాఠశాలలో ముస్తాబు కార్యక్రమం : ప్రధానోపాధ్యాయులు ఏగేటి శంకర్రావు వెల్లడి



**గరుగుబిల్లి, నవంబర్ 20, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలోని మండల పరిషత్ ప్రాథ మిక ఉన్నత పాఠశాలలో పార్వతి పురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు ముస్తాబు కార్యక్రమమును ప్రతి రోజు నిర్వహిస్తున్నారు. ఈమేరకు గురువారం "ముస్తాబు"కార్యక్రమం లో భాగంగా పాఠశాలకు వస్తున్న విద్యార్థులు చక్కగా ఉండేలా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు ఏగేటి శంక ర్రావు తెలిపారు.అదే విధంగా విద్యా ర్థులు భోజనాలు ముందు చేతులు శుభ్రం చేయించడం జరుగుతుంద న్నారు.అదే విధంగా పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని ఉపాధ్యాయులు ఏగేటి శంకర్రావు తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్‌ను సత్కరించిన ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర



**పార్వతీపురం రూరల్, నవంబర్ 20 మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్ ను పార్వతీపురం నియోజకవర్గ శాసనసభ్యులు బోనెల విజయచంద్ర గురువారం మర్యాద పూర్వం కలుసుకున్నారు. ముందుగా పార్వతీపురం మండలం నర్సిపురం ఎమ్మెల్యే స్వగ్రామంలో ఘనంగా స్వాగతం పలికారు. చైర్మన్ కు పూలమాల వేసి స్వాగతం పలికారు. అనంతరం పార్వతీపురం పట్టణం లో గల బైపాస్ రోడ్ లో నూతనంగా నిర్మించిన ప్యాలెస్ లో కమిషన్ చైర్మన్ ను ఎమ్మెల్యే విజయ్ చంద్ర మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మొదటిసారిగా మన్యం జిల్లాకు విచ్చేసిన కె ఎస్ జవహర్ ను ఎమ్మెల్యే విజయచంద్ర శాలువా కప్పి, పుష్పగుచ్చం అందించి ఘనంగా సత్కరించారు.

## అతి వైభవంగా సత్య సాయి మహా నగర సంకీర్తన

**పాలకొండ, మేజర్ న్యూస్ :** భగవాన్ శ్రీ సత్యసాయి 100వ జన్మదినము సందర్బంగా నీలమ్మ కాలనీ సమీపంలోని సాయి మందిరం ఆధ్వర్యంలో గురువారం శ్రీ సత్య సాయి మహా నగర సంకీర్తన అతి వైభవంగా జరిగింది. మహిళా విభాగంచే శ్రీ సాయి నామ సంకీర్తనలు పాలకొండ నగర పురవీధుల్లో మారు మారు మోగుతుంది. పటిష్టమైన పోలీస్ భద్రతలో పాలకొండ ఏరియా హాస్పిటల్ వద్ద నున్న సాయి మందిరం నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమం సీతంపేట రోడ్డు గుండా ఏలాం జంక్షన్, కోటదుర్గమ్మ తల్లి గుడి నుంచి మేదరవీధి వయా యాదవ వీధి జంక్షన్ దేవర పేట వయా వెంకటరాయని కోనేరు రోడ్డు నుంచి మరల స్వామి మందిరం వద్ద ముగింపు జరిగింది. మేళతాలాలు, మంగళ వాయిద్యాలు, మహిళా కోలాటం, తప్పేడు గుళ్ళు ఆటలతో, సాయి భక్తులక్రమశిక్షణ మధ్య శ్రీ సత్య సాయి ఊరేగింపు ఘనంగా జరిగింది.

## 22న ఉపాధి హామీ ప్రత్యేక గ్రామసభలు : ఏపీవో బాలకృష్ణ



**సీతానగరం నవంబర్ 20, మేజర్ న్యూస్ :** మండలంలో ఈనెల 22వ తేదీన అన్ని గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీ యొక్క పత్యేక గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఉపాధి హామీ బాలకృష్ణ తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ గ్రామసభలో మూడు అంశాల పైన పెట్టాలని దీనిపైన క్షేత్ర సహాయకులకు ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగిందని, కొత్తగా ఎవరికైనా జాబ్ కార్డు కావాలన్నా గ్రామసభ లో విడిగా దరఖాస్తు పెట్టుకోవచ్చని పనులు కావాల్సిన వాళ్ళు డిమాండ్ ఇస్తే పనులు కల్పించటం జరుగుతుందని అలాగే అందుబాటులో ఉన్న పనుల వివరాలు గ్రామ సభలోనే తెలియజేయడం జరుగుతుందని . జాబ్ కార్డు ఉండి ఏ కారణం తో డిలీట్ చేయటం జరిగిన వాళ్ళు మరల ఆ కార్డు కావాలి అంటే వాళ్ళకి మరల యాక్టివ్ చేసి ఇవ్వటం జరుగుతుందని అలంటివాళ్ళు గ్రామ సభ లో దరఖాస్తు చేసుకోవాలని డిలేట్ అయిన లిస్ట్ అన్ని పంచాయతీ లలో నోటీసు బోర్డ్స్ లలో అతికించడం జరిగిందని ప్రతి ఒక్కరు ఆయా పంచాయితీ సచివాలయ కార్యాలయాలలో వెళ్లి నోటీసు బోర్డులో ఉన్న లిస్టులను చదువుకొని వివరాలు తెలుసుకోవాలని తెలిపారు, ఈ సమావేశంలో ఉపాధి హామీ క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి





**సీతానగరం నవంబర్ 20 మేజర్ న్యూస్ :** ఎన్నికల మేనిఫెస్టోలు ఇచ్చిన హామీ ప్రకారం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి సంక్షేమ పథకాలు అమలు చేయాలి నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని సిఐటియు. భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ దగ్గర ధర్నా నిర్వహించి డిఆర్ఓ అదనపు మెజిస్ట్రేట్ కే హేమలతకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కే గౌరీశ్వరరావు .కార్యదర్శి రాయి పిల్లి రాము, సిఐటియు జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శి దావల రమణారావు , యమ్మల మన్మధరావు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది భవన నిర్మాణ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు.

పార్వతీపురం మన్యం జిల్లాలో 15వేల మంది. ఈ రంగం పై ఆధారపడి జీవిస్తున్నారు గత వైసిపి ప్రభుత్వం హయాంలో ఇసుక క్వారీలు ఆపేసి కార్మికులకు పనులు లేకుండా చేశారు భావన నిర్మాణ కార్మికుల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డు ద్వారా గత అనేక సంవత్సరాలు అమలవుతున్న సంక్షేమ పథకాలు ఆపేస్తూ గత వైసిపి ప్రభుత్వం 12 14 మెమో జారీ చేసింది పలి తంగా లక్షలాది మంది నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు గత ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరిస్తామని బోర్డు ద్వారా సంక్షేమ పథకాల అమలు చేయిస్తామని హామీ ఇచ్చారు హామీ మేరకు కూటమి ప్రభుత్వానికి భవన నిర్మాణ కార్మికులు ఓట్లు వేసి గెలిపించారు 16 నెలలు అవుతున్న భవన్ నిర్మాణ కార్మికులు సమస్యలు పట్టించుకోలేదు కూటమి ప్రభుత్వం భావన నిర్మాణ కార్మికుల కు వెల్ఫేర్ బోర్డు పునరుద్ధరించి పెండింగ్ క్లైములు పరిష్కారం చేసి 12 34 మెమో రద్దు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలి కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న భవన నిర్మాణ కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడ్లు రద్దు చేయాలి, వివిధ సందర్భంలో గత ప్రభుత్వాల అక్రమంగా తీసుకున్న వెల్ఫేర్ బోర్డు నిధులను తక్షణమే తిరిగి చెల్లించాలి. మెరుగైన సంక్షేమ పథకాలు అమలు చేయాలి కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్లు ఇవ్వాలి పెన్షన్ సౌకర్యం కల్పించాలి , ఈ కార్యక్రమంలో సిఐటియు కోశాధికారి గొర్లి వెంకటరమణ, ఉపాధ్యక్షులు వి ఇందిరా, సూరిబాబు, గవర వెంకటరమణ, గురుమూర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రీసర్వేతో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం

### – జిల్లా ప్రత్యేక అధికారి శ్రీనివాసరెడ్డి వెల్లడి – తోటపల్లిలో రీసర్వే కార్యక్రమం పరిశీలించిన శ్రీనివాసరెడ్డి



**గరుగుబిల్లి, నవంబర్ 20, మేజర్ న్యూస్ :** రీసర్వేతో రైతుల భూములకు సంబంధించిన భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం జరుగుతుందని రాష్ట్ర సర్వే శాఖ డిప్యూటీ డైరెక్టర్ మరియు పార్వతీపురం మన్యం జిల్లా రీసర్వే కార్యక్రమం ప్రత్యేక అధికారి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో జరుగుతున్న రీసర్వే కార్యక్రమమును గురువారం పార్వతీపురం మన్యం జిల్లా సర్వే శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పి లక్ష్మణ రావుతో కలిసి పరిశీలించారు. ప్రస్తు తం తోటపల్లి గ్రామంలో చేపడు తున్న రీసర్వే కార్యక్రమం గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు అదే విధంగా సర్వే అధికారులతో పాటు గ్రామ రెవెన్యూ అధికారులు అందుబాటులో ఉంటు న్నారా లేదా అనే విషయమును రాష్ట్ర సర్వే శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస రెడ్డి రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సర్వే శాఖ డిప్యూటీ డైరెక్టర్ మరియు జిల్లా ప్రత్యేక అధికారి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రైతుల పేరున ఉన్న భూమిని పైసా ఖర్చు లేకుండా సమగ్ర వివరాలు, నిర్దిష్టమైన కొలతలతో ఆన్ లైన్ నందు నమోదు చేయడం జరుగు తుందన్నారు. గతంలో రెవిన్యూ రికార్డుల్లో భూవివరాలు సక్రమంగా లేనందున, అమ్మకాలు మరియు కొనుగోలు సమయంలో రైతులు సమస్యలు ఎదుర్కోవలసి వచ్చిందని ఈసందర్భంగా సర్వే శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి గుర్తు చేశారు. చట్ట ప్రకారంగా సాగు చేసు కునే భూమికి సంబంధించిన రికార్డు లు రైతుల వద్ద ఉండాలని,ఇందుకు సంబంధించిన పట్టాదారు పాసుపు స్తకం కలిగి ఉండాలన్నారు. తద్వారా ఆభూమిపై సర్వ హక్కులు కలిగి ఉంటారని, ఈవిషయాన్ని అందరూ గుర్తెరగాలన్నారు. ఆవిధమైన రికార్డు లు గతంలో లేనందున సమస్యలు ఉత్పన్నమయ్యాయని, ఈమేరకు ప్రతీ రైతు వారి భూమికి సంబంధిం చిన రికార్డు ఉండేలా చూసుకోవా లని సూచించారు. గతంలో సరిహద్దు రాళ్లు ఉండేవని,వాటిని తొలగించి ఆక్రమణ జరిగేందుకు అవకాశం ఉండేదని పేర్కొన్నారు. అయితే ప్రస్తు తం నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం జరిగిందని,దీని ద్వారా సరిహద్దు రాళ్లు లేనప్పటికీ ఖచ్చితత్వంతో కూడిన భూవివరాలు ఆన్ లైన్ నందు ఉంటాయని వెల్లడించారు. రీసర్వే తర్వాత రైతులకు వారి భూమిపై పూర్తి శాశ్వత హక్కులు లభిస్తాయని, కొత్తగా జారీ చేయ బోయే పట్టాదారు పాసుపుస్తకాలతో భూమి క్రయ విక్రయాలు,బ్యాంకు రుణాలు సులభంగా పొందవచ్చని తెలిపారు. జిల్లా సర్వే మరియు భూ రికార్డుల అధికారి పి లక్ష్మణరావు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న రైతులకు సంబంధించి భూములకు రీసర్వే పారదర్శకంగా చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం చేపడుతున్న రీ సర్వేలో రైతులు తమ భూముల కొలతలను సరి చూసుకోవాలని, ఇందులో కూడా ఏమైనా లోపాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈకార్య క్రమంలో మండల ఇన్చార్జి తహసి ల్దార్ మద్రాపు రాజేంద్రకుమార్,రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ మారుతీ రావు,మండల రెవెన్యూ పరిశీలకులు సింగుమహంతి శ్రీనివాసగౌరీప్రసాద రావు,గ్రామ రెవెన్యూ అధికారి అల్లు వాడ బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సారిపల్లిలో ఘనంగా స్వామివారి ఆకాశ దీపోత్సవం.. ముఖ్య అతిథిగా సిరమ్మ



**విజయనగరం టౌన్, నవంబర్ 20 మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల మండలం సారిపల్లి గ్రామంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో గురువారం కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆకాశ దీపోత్సవం ఆధ్యాత్మిక వాతావరణంలో ఉత్సాహంగా జరిగింది. ఈ పుణ్యకార్యంలో ముఖ్య అతిథిగా భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త, జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు కుమార్తె, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ పాల్గొన్నారు. ఆమెను ఆలయ కమిటీ సభ్యులు, వేద పండితులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలకగా, మండపం దద్దరిల్లేలా భక్తజన సందడి నెలకొంది. అనంతరం సిరమ్మ స్వామివారికి ప్రత్యేక పూజలు శ్రద్ధతో నిర్వహించారు. కమిటీ ఆధ్వర్యంలో ఆమెను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ మహోత్సవంలో సారిపల్లి వైస్ సర్పంచ్ లక్ష్మణరావుతో పాటు, మండల ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, మహిళలు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## గ్రంథాలను సద్వినియోగం చేసుకొని విజ్ఞానం పెంపొందించుకోవాలి : ఎంఈవో తిరుమలప్రసాదరావు



**రామభద్రపురం, నవంబరు 20 (మేజర్ న్యూస్) :** విద్యార్థులు గ్రంథాలయానికి వెళ్లి మంచి పుస్తకాలతో విజ్ఞానం పెంపొందించుకోవాలని మండల విద్యాశాఖాధికారి ఆమిటి తిరుమల ప్రసాదరావు కోరారు. శాఖా గ్రంథాలయంలో గురువారం 58వ జాతీయ గ్రంథాలయాల ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రం థాలయాలు దేవాలయాలతో సమానమని ఆయన అన్నారు. ప్రతీ విద్యార్థి మంచి పుస్తకం కొనుక్కని విజ్ఞానం పెంపొందించుకోవాలన్నారు. ఈ నెల 14 నుంచి 20 వ తేదీవరకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపి పాఠశాల హెచ్ఎం రత్నాకర్, పూడివీధి స్కూల్ హెచ్ఎం శ్రీనివాసరావు, స్థానిక శాఖా గ్రంథాలయాధికారి బి. సత్యవాణి తదితరులు పాల్గొన్నారు.

# దేవి మెట్ట వద్ద స్క్రాప్ దుకాణం లో అగ్ని ప్రమాదం



**మధురవాడ, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** కొమ్మాది విలేజ్ దేవి మెట్ట వద్ద స్క్రాప్ దుకాణం లో గురువారం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి ప్రాణపాయం జరగక పోవటం తో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా కొంతమేర ఆస్తి నష్టం జరిగినట్లు స్క్రాప్ దుకాణదారులు తెలిపారు. అగ్నిమాపాక సిబ్బందికి సమాచారం అందచేశారు. స్థానికుల సహాయంతో మంటలను ఆర్పే ప్రయత్నం చేసారు. అగ్నిమాపక సిబ్బంది కాసేపటికి మంటలను అదుపులోకి తీసుకున్నారు. ఈ ప్రమాదంలో ఆస్తినష్టం జరగటంతో స్క్రాప్ దుకాణ నిర్వాహకులు కన్నీరు మున్నీరు అయ్యారు. ఎంతో కష్టపడి కుటుంభ పోషణ కొరకు స్క్రాప్ దుకాణం నడుపుకుంటున్నామని అర్ధంతరంగా అగ్నిప్రమాదం సంబవించి మాకు తీరని నష్టం వాటిల్లిందని అన్నారు. ఈ ప్రమాదం ఏ విధంగా సంభవించిందో అర్ధం కాలేదని అన్నారు.

# బడ్డీలు తొలగింపు నిలుపుదల చేసిన కార్పొరేటర్ హేమలతకు కృతజ్ఞతలు తెలిపిన చిరు వ్యాపారులు



**మధురవాడ, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** మారికవలస రాజీవ్ గృహ కల్ప కోలని లో దుకాణాలను జీవీఎంసీ జోన్ 2 అధికారులు తొలగింపు చర్యలు గురువారం చేపట్టారు. పెద్ద ఎత్తున చిరు వ్యాపారులు ఆ ప్రాంతకు చేరుకొని ఆందోళన నిర్వహించారు. ఆ సమాచారం స్థానిక కార్పొరేటర్ కు చిరు వ్యాపారులు చరవాణి ద్వారా సమాచారం అందించి బడ్డీలు తొలగింపు చర్యలు నిలిపి ఆదుకోవాలని అభ్యర్థించారు. స్పందించిన కార్పొరేటర్ జోన్ 2 అధికారులతో మాట్లాడి బడ్డీలు తొలగింపు నిలుపుదల చేయాలని సూచించగా అధికారులు చర్యలు నిలిపి వెనుదిరిగారు. అధికారులు వేణుదిరగటంతో చిరు వ్యాపారులు ఆందోళన విరమించారు. చిరు వ్యాపారుల సమస్యను చరవాణిలో అందించే సమాచారం తో స్పందించి తక్షణమే బడ్డీలు తొలగింపు నిలుపుదల చేసిన కార్పొరేటర్ మొల్లి హేమలతకు స్థానిక చిరు వ్యాపారులు కృతజ్ఞతలు తెలిపారు.

# కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న పద్మనాభం తహశీల్దార్




**పద్మనాభం, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండల తహశీల్దార్ కాకర ఆనందరావుకు విశాఖపట్నం జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ చేతుల మీద గా ఘనంగా సత్కరించబడింది. ఈనెలలో జరిగిన అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సులో తహశీల్దార్ తనదైన శైలిలో ఎంతో సమన్వయంతో ఈ సమ్మిట్ లో అత్యుత్తమ సేవలను అందించారు. ఇందుకుగాను పలువురు సదస్సుకు హాజరైన వ్యక్తుల నుంచి, ప్రతినిధుల నుంచి తహశీల్దార్ ఆనందరావుకు మంచి ప్రశంసలు అందుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన తహశీల్దార్ అత్యుత్తమ సేవల అందించినందుకు గుర్తింపుగా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక రెవెన్యూ సిబ్బంది, పద్మనాభం మండలం అన్ని పార్టీల నాయకులు తహశీల్దార్ కాకర ఆనందరావుకు శు భాభినందనలు తెలియజేశారు.

# వెల్లంకి జడ్పీ హైస్కూల్‌కు రోటరీ క్లబ్ మైక్రోస్కోప్ వితరణ

**ఆనందపురం, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం వెల్లంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించేందుకు రోటరీ క్లబ్ ముందుకు వచ్చింది. పాఠశాల సైన్స్ ల్యాబ్ కోసం రూ. 19,000 విలువైన అత్యాధునిక మోడల్ మైక్రోస్కోప్‌ను రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ మరియు గవర్నర్ బాబ్జాన్ అల్తిఫ్ , వారి సతీమణి శ్రీమతి అల్తిఫ్ గారితో కలిసి గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దాడిశెట్టి రమేష్ కుమార్, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు ఇజ్రాయిల్ రోమర్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మైక్రోస్కోప్‌ను సైన్స్ ఉపాధ్యాయులు మారుతి గణేష్ మరియు సూర్యనారాయణ గారికి అధికారికంగా అప్పగించారు. కొత్త మైక్రోస్కోప్ సైన్స్ ల్యాబొరేటరీలో విద్యార్థులు మరిన్ని శాస్త్రీయ ప్రయోగాలు చేయడానికి, ప్రాయోగిక జ్ఞానం పెంపొందించుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. రోటరీ క్లబ్ మా పాఠశాలను దత్తత చేసుకుని ఇప్పటి వరకు పలు సౌకర్యాలు కల్పించిందని, ఈ సహాయం




పాఠశాల అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందని ప్రధానోపాధ్యాయులు రమేష్ కుమార్ తెలిపారు. రోటరీ ప్రెసిడెంట్, గవర్నర్ తదితర సభ్యులకు పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# కాన్సర్ నుండి చిన్నారిని కాపాడిన వ్రిందా హాస్పిటల్

**– హాస్పిటల్ వైద్యులు వంశీధర్**

**ఆరిలోవ, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** ఆమె పేద కుటుంబానికి చెందిన ఓ గిరిజన అమ్మాయి రోజు కూలి చేసుకుంటూ జీవనం చేస్తూ జీవితాన్ని నెట్టుకొస్తున్న ఆ కుటుంబంలో క్యాన్సర్ బారిన పడిన ఆ చిన్నారి ని ఆదుకొని ఒక పైసా తీసుకోకుండా ఉచితంగా ఆపరేషన్ చేసి కాపాడిన వ్రిందా కాన్సర్ హాస్పిటల్, వైద్యులు డా. వంశీధర్ పుట్రావు మానవత్వాన్ని చాటుకున్నారు. ఆరిలోవ హెల్త్ సిటీ వ్రిందా ఆసుపత్రిలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆపరేషన్ చేసిన వైద్యులు డా. వంశీధర్ పుట్రేవు మాట్లాడుతూ.. "వ్రిందా కాన్సర్ . హాస్పిటల్" వైద్యులు అరుదైన శస్త్ర చికిత్స చేసి విజయంసాధించామని చెప్పారు. అల్లూరి జిల్లా పాడేరుకు చెందిన ధనలక్ష్మి అనే 11 ఏళ్ల గిరిజన అమ్మాయి కి నాలుకకు సార్కోమా అనే కాన్సర్ సోకడంతో, ఆమె కనీసం మంచినీరు కూడా తాగడానికి వీలుకాని స్థితిలో భాదపడుతూ ఆసుపత్రిలో చేరిందని చెప్పారు. అనంతరం వైద్యపరీక్షలు చేశామన్నారు. అయితే ఆపరేషన్ చేయాల్సిన అవసరం చేయాల్సిన పరిస్థితి ఉండడంతో ఆపరేషన్ చేయడం జరిగిందని పేర్కొన్నారు.. అయితే రోగి




ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉండడంతో ఈ శత్ర చికిత్స ఉచితంగా చేసినట్లు డాక్టర్ వంశీ తెలిపారు. అయితే వ్రిందా కాన్సర్ హాస్పిటల్ వైద్యులు దాదాని ఏడు గంటలు శ్రమించి నాలుక కాన్సర్ తొలగించి ఆమె చేతి నుండి తీసిన చర్మాన్ని నాలుకగా మలిచి శాస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించామని వైద్యులు డా. వంశీధర్ పుసేవు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరికృష్ణ, డాక్టర్. సత్య దీప్ పాల్గొన్నారు.

# వరల్డ్ ఫిలాసఫీ డే సెలబ్రేషన్స్- 2025



**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** ఆంధ్రా యూనివర్సిటీ తత్వశాస్త్రం మరియు మతపరమైన అధ్యయనాల విభాగం ఆధ్వర్యంలో వరల్డ్ ఫిలాసఫీ డే సెలబ్రేషన్స్-2025 కార్యక్రమం విభాగ సెమినార్ హాల్లో ఘనంగా నిర్వహించారు. సమకాలీన ప్రపంచంలో తత్వవిచారణ యొక్క ప్రాముఖ్యతను ప్రతిపాదిస్తూ, తత్వశాస్త్ర విద్యా పరిశోధనల్లో ఆంధ్రా యూనివర్సిటీ పోషిస్తున్న కీలక పాత్రను ఈ సందర్భంగా ప్రముఖులు ప్రస్తావించారు. కార్యక్రమానికి చీఫ్ గెస్ట్ గా విచ్చేసిన ప్రొఫెసర్ ఏ. నరసింహ రావు, ఆర్ట్స్ మరియు కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్, తత్వచింతన వ్యక్తి జీవితాన్ని, సామాజిక బాధ్యతను, ప్రజాస్వామ్య విలువలను బలపరుస్తుందని తన ప్రసంగంలో అన్నారు. గెస్ట్ ఆఫ్ హానర్ గా పాల్గొన్న ప్రొఫెసర్ ఎం.వి. కృష్ణయ్య, ఎమెరిటస్ ప్రొఫెసర్ ఆఫ్ ఫిలాసఫీ హానరరీ సాధారణ జీవితంలో తత్వపరిశీలనకు ఉన్న అవసరాన్ని, నేటి సాంకేతిక సామాజిక మార్పుల నడుమ తత్వదృష్టి అనివార్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ ప్రొఫెసర్ పి. జార్జ్ విక్టర్, మాజీ వైస్ చాన్సలర్, ఆదికవి నన్నయ యూనివర్సిటీ, ప్రొఫెసర్ వై.వి. సత్యనారాయణ, మాజీ సభ్యులు – ఐసీపీఆర్ తమ సందేశాలను అందించారు. తత్వశాస్త్ర బోధనలో విభాగం సంప్రదాయం, విద్యార్థుల్లో నైతిక–విమర్శనాత్మక దృష్టి పెంపొందించే అవసరాన్ని వారు వివరించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రొఫెసర్ కె. రమేష్ బాబు, విభాగాధిపతి, తత్వశాస్త్ర విభాగం చేపడుతున్న పరిశోధనా కార్యక్రమాలు, విద్యార్థులలో తత్వచింతనను ప్రోత్సహించే కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగాధిపతులు ఆచార్య పీటేటి ప్రేమానందం అసిస్టెంట్ ప్రిన్సిపల్ డాక్టర్ సత్యనారాయణ, ఫిలాసఫీ విభాగ అధ్యాపకులు, అతిథి అధ్యాపకులు డాక్టర్ అల్లాడి వీరభద్రరావు, డాక్టర్ ముసుగు ప్రసాదు, డాక్టర్ పద్మజ, డాక్టర్ దేవదానం డాక్టర్ దాక్షాయిని పరిశోధక విద్యార్థులు, విద్యార్థులు, అధ్యాపక ఇతర సిబ్బంది జి. నిర్మల మరియు ప్రిన్సిపాల్ ఆఫీస్ సిబ్బంది డాక్టర్ సింగులూరి వీరకుమార్ పాల్గొన్నారు.

# 12కోట్ల జీవీఎంసీ నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గంటా



**మధురవాడ, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 5వ వార్డు పరిధిలో సుమారు12 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదించిన పలు అభివృద్ధి పనులకు భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు గురువారం శంకుస్థాపన చేశారు. 5వవార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత ఆధ్వర్యంలో సాయిరాం కాలనీలో ఏర్పాటు చేసిన శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా సుమారు12 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. భూగర్భ డ్రైనేజీ ప్రాజెక్టులు, వర్కులు మంచినీటి పైపులైన్లు కాలువలు, డ్రైన్లు నిర్మాణం సిసి రోడ్ల నిర్మాణం మారికవలస గ్రామంలో బ్రిడ్జ్, పనులన్నీ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించామని, వీటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పనులు నాణ్యతతో, వేగంగా జరిగేలా పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం కార్పొరేటర్ మొల్లి హేమలత మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు సహకారంతో వార్డులో మెరుగైన మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని, అందులో భాగంగా నేడు సుమారు 12 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని ఇంకా వార్డు పరిధిలో త్రాగునీటి మరియు రోడ్లు కాలువలు సామాజిక భవనాల రూపకల్పనకు ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని, అంచెలంచెలుగా వార్డులో గల అన్ని సమస్యలకు పరిష్కారం చూపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మొల్లి లక్ష్మణరావు, పిల్లా వెంకట్రావు, వాంద్రాశి అప్పలరాజు, మన్యాల సోంబాబు, బోయి వెంకటరమణ, 5వ వార్డు అధ్యక్షులు నాగోతి సత్యనారాయణ, ఈగల రవికుమార్, నగరాల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ నాగోతి అనిత జనసేన 5వవార్డ్ అధ్యక్షులు దేవర శివ, బిజెపి నాయకులు ఎండ అప్పారావు 5,6,7,8 వార్డుల అధ్యక్షులు కూటమి నాయకులు కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ వేదికగా 'డ్రింక్ ఫ్రం ట్యాప్ ప్రాజెక్ట్ పై వర్క్‌షాప్

- 25 రాష్ట్రాల ప్రతినిధులతో జాతీయ స్థాయి కార్యక్రమం
- విశాఖపట్నం లో జీవీఎంసీ నీటి సరఫరా నిర్వహణ వ్యవస్థ ఆదర్శపూరితం.
- విశాఖ నగర పరిశుభ్రతకు సుందరీకరణకు ముగ్ధులైన వర్క్ షాప్ ప్రతినిధులు
- డిప్యూటీ సెక్రటరీ గ్రేస్ లాల్రింది పచావ్



**విశాఖపట్నం, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** భారత ప్రభుత్వ గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో 'డ్రింక్ ఫ్రం ట్యాప్' ప్రాజెక్ట్ అమలు పై 25 రాష్ట్రాల ప్రతినిధులతో జాతీయస్థాయి కార్యక్రమంగా రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్‌ను నవంబర్ 20, 2025న హోటల్ గ్రీన్‌పార్క్, విశాఖపట్నంలో నిర్వహించారు. ఈ వర్క్‌షాప్ ప్రధాన ఉద్దేశ్యం అమృత 2.0 కార్యక్రమం కింద 24/7 సురక్షిత తాగునీటి సరఫరా వ్యవస్థలను అమలు చేయడంలో రాష్ట్ర మరియు పట్టణ సంస్థల అధికారుల సామర్థ్యాలను పెంపొందించడం, అలాగే "డ్రింక్ ఫ్రం ట్యాప్" లక్ష్యాల వైపు విశాఖపట్నం చేస్తున్న పురోగతిని పంచుకోవడం జరిగినది. విశాఖ నగరం విమానాశ్రయం నుండి వర్క్ షాప్ కార్యక్రమానికి చేరుకునే వరకు విశాఖ నగర పరిశుభ్రత , సుందరీకరణ చాలా అద్భుతంగా ఉందని, అందర్నీ జీవీఎంసీ ముగ్ధులను చేసిందని , జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ విశాఖ నగరంలో చేపడుతున్న ప్రత్యేక కార్యాచరణ అందరికీ ఆకర్షణీయంగా నిలిచిందని ప్రతినిధులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో డా. రామకాంత్ వర్క్‌షాప్ ఆవశ్యకతను వివరించారు . తరువాత అడ్జంక్ట్ ప్రొఫెసర్ మరియు సెంటర్ డైరెక్టర్ డా. బి. జనార్ధన్ రెడ్డి, (రిటైర్డ్) నగర తాగునీటి సరఫరా విధానాన్ని 'ఇంటర్మిటెంట్' నుండి 'కంటిన్యుయస్' వ్యవస్థగా మార్చాల్సిన అవసరాన్ని వివరించారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రీ–మాన్సూన్ ప్రిపేర్డ్‌నెస్ అండ్ అర్బన్ ఫ్లడింగ్ మిటిగేషన్‌పై సలహా పుస్తకాన్ని విడుదల చేశారు. ఇది మాన్సూన్ సీజన్ ముందు పట్టణ స్థానిక సంస్థలకు మార్గదర్శకంగా ఉంటుందని తెలిపారు. డిప్యూటీ సెక్రటరీ శ్రీమతి గ్రేస్ లాల్రింది పచావ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా "డ్రింక్ ఫ్రం ట్యాప్" మరియు అమృత 2.0 కార్యక్రమాల పురోగతిపై ప్రసంగించారు. విశాఖపట్నం జీవీఎంసీ నీటి సరఫరా నిర్వహణ వ్యవస్థ ఆదర్శపూరితంగా ఉన్నందున ఈ వర్క్ షాప్ కార్యక్రమంను విశాఖలో నిర్వహించడం జరిగిందని, విశాఖపట్నంలో నీటి సరఫరా నిర్వహణ వ్యవస్థను, విశాఖ నగర అభివృద్ధి, సుందరీకరణ అందర్నీ అబ్బురపరిచేలా జీవీఎంసీ తీర్చిదిద్దడం అభినందనీయమని, జీవీఎంసీ విజయ గాధను అందరూ తెలుసుకునేందుకు ఈ వర్క్ షాప్ ఉపయోగపడుతుందన్నారు. 24/7 వాటర్ సప్లై, పోర్టబుల్ వాటర్ సిస్టం, ఎఫిషియన్ట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, కన్స్యూమర్ బెనిఫిట్స్, సస్టైన్బిలిటీ అనే అంశాలతో కూడిన "డ్రింక్ ఫ్రమ్ ట్యాప్" సంబంధించి పి పి టి ద్వారా అందరికీ వివరించారు.తదనంతరం తెలంగాణ ప్రభుత్వ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ కార్యదర్శి మరియు సీడీఎంఏ డా. టి.కె. శ్రీదేవి, ప్రత్యేక ప్రసంగం చేస్తూ డ్రింక్ ఫ్రం ట్యాప్ లక్ష్యాలు, ప్రాముఖ్యత మరియు పట్టణ తాగునీటి సరఫరా వ్యవస్థల బలోపేతం గురించి విశదీకరించారు.టెక్నికల్ సెషన్‌లో, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కేతన్ గార్గ్, నిరంతర తాగునీటి సరఫరా, నాన్–రెవెన్యూ వాటర్ తగ్గింపు పై విశాఖపట్నం నగర అనుభవాన్ని, పురోగతిని వివరించారు. జీవీఎంసీ పది జోన్లలో 24/7 నీటి సరఫరా అందించేందుకు ప్రత్యేక ప్రణాళికలతో సిద్ధంగా ఉందని, విశాఖ నగరానికి 11 వనరుల ద్వారా నీటి సరఫరా పుష్కలంగా ఉంటుందని, 310 జి ఎస్ ఎల్ ఆర్, ఇ ఎస్ ఎల్ ఆర్ ద్వారా నీటి సరఫరా జరుగుతుందని, ఏడిబి,అమృత్ ,15 ఫైనాన్స్ ద్వారా ఆర్థిక సహకారం జీవీఎంసీ కి అందుతుందని, స్మార్ట్ సిటీ ద్వారా నీటి సరఫరా నిర్వహణ ఉందని, మొత్తంగా 28 లక్షల ప్రజానీకానికి 400 ఎంఎల్డి నీరు సరఫరా చేయబడుతుందని, జీవీఎంసీ నీటి సరఫరా విభాగం ద్వారా నిర్వహిస్తున్న స్కాడ సిస్టం ,సిఓసి వ్యవస్థ,న్యూ హౌస్ సర్వీస్ కనెక్షన్స్ , జిఐఎస్ మ్యాపింగ్ ,ఆటోమేషన్ ,575 వార్డ్ ఇమ్యూనిటీస్ సెక్రటరీస్ ద్వారా ఇన్ హౌస్ వాటర్ టెస్టింగ్ నిత్యం జరుగుతుందని కమిషనర్ పిపిటి ద్వారా వివరిస్తూ విశాఖ నగరంలో "డ్రింక్ ఫ్రమ్ టాప్ " వర్క్ షాప్ వర్క్ షాప్ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.

# సమస్యలు పరిష్కరించాలని విఆర్ఎల ధర్నా



**అరకులోయ, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల గ్రామ రెవెన్యూ సహాయకులు (విఆర్ఎ) గురువారం ధర్నా చేపట్టారు. స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం ముంగిట ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసి సిఐటియు ఆధ్వర్యంలో గ్రామ రెవెన్యూ సహాయకులు ఆందోళన చేపట్టి నిరసన వ్యక్తం చేశారు.ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపుమేరకు మండల గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం అధ్యక్షుడు,వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పారావు నేతృత్వంలో విఆర్ఎలు ధర్నా నిర్వహించి నినాదాలు చేశారు.ఈ సందర్భంగా గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం మండల అధ్యక్షుడు,వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పారావు మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ సహాయకుల న్యాయపరమైన సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విఆర్ఎలకు ఉద్యోగ భద్రత కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.గత కొంతకాలం నుంచి గ్రామ రెవెన్యూ సహాయకుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగానికి విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ స్పందించడం లేదని అప్పారావు ఆవేదన వ్యక్తం చేశారు.అల్లూరి సీతారామరాజు జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రేయింబవళ్లు కష్టపడి విధులు నిర్వర్తిస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకులకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు.అర్హులైన గ్రామ రెవెన్యూ సహాయకులకు గ్రామ రెవెన్యూ అధికారులుగా పదోన్నతి కల్పించాలన్నారు. గ్రామ రెవెన్యూ సహాయకుల చేత కొంతమంది అధికారులు రాత్రుళ్ళు పనులు చేయిస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. విఆర్ఎల సమస్యల పరిష్కారానికి శ్రద్ధ చూపని అధికారులు వారి చేత రాత్రిపూట పనులు చేయించుకోవడం తగదని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు.విఆర్ఎల ధర్నాకు సిఐటియు సంపూర్ణ మద్దతు ప్రకటించింది. అనంతరం స్థానిక తహసిల్దార్ కుమారస్వామికు గ్రామ రెవెన్యూ సహాయకులు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు సహాయ కార్యదర్శి కిల్లో. మోసియా,విఆర్ఎల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంధాలయ ముగింపు వారోత్సవాలు



**దుంబ్రిగుడ, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** గ్రంధాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని స్థానిక మండల కేంద్రంలోని జిల్లా శాఖ గ్రంధాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల, బాలికల పాఠశాల, బాలుర పాఠశాల, కేజీబీవీ పాఠశాల విద్యార్థుల ఆటపాటలతో ఘనంగా జరిగింది. ఈ వారోత్సవాలను పురస్కరించుకొని ఈనెల 14 నుంచి 19 వరకు విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించారు. ఇందులో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీడీవో ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ గ్రంధాలయాలు విజ్ఞాన దేవాలయాల్లోని వాటిని ప్రతి ఒక్క విద్యార్థి ఉపయోగించుకోవాలని అన్నారు. గ్రంధాలయ వర్షాలు భాగంగా దీనిపై విద్యార్థులకు అవగాహన పరచడం చాలా ఆనందదాయకమన్నారు. ఉన్నత చదువులు, ఉద్యోగాలకు ప్రిపేర్ కావడానికి కావలసిన కాంపిటేటివ్ పుస్తకాలు ఇక్కడ అందుబాటులో ఉంటాయని బయట పుస్తకాలు కొనుగోలు చేసుకోలేని నిరుపేద విద్యార్థులు నిరుద్యోగ యువత ఈ గ్రంథాలయాన్ని ఉపయోగించి ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆయన ఆకాంక్షించారు.

## మద్దిలపాలెం జాస్ప కారుల షో రూం లో అగ్నిప్రమాదం..

– ఎగసిపడిన మంటలు



(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)

విశాఖ మద్దిలపాలెం ఆటోమోటివ్ జంక్షన్ సమీపంలో ఉన్న జాస్ప టాటా కార్ల షోరూం బిల్డింగ్ లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. మంటల ధాటికి 2 కార్లు దగ్ధమయ్యాయి, మరో రెండు కార్లు పాక్షికంగా దగ్ధమయ్యాయి. నాలుగు ఫైరింజిన్లతో అగ్నిమాపక సిబ్బంది మంటలార్పారు. మద్దిలపాలెం నుంచి ఇసుకతోటకు వెళ్లే జాతీయ రహదారి సమీపంలో వంశీ ఫంక్షన్ హాల్ కింద ఈ కార్ల షోరూమ్ ఉంది. ఐదంతస్తుల భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్లో విద్యుదాఘాతం కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.అయితే ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడం తో అందరూ ఊపిరి పీల్చు కున్నారు.

## అమరావతిలో ఈనెల 26న జరిగే స్టూడెంట్స్ అసెంబ్లీకి ఎన్నికైన విద్యార్థి

– నందవరపు జస్వంత్



**అచ్చుతాపురం, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** అమరావతి లో ఈ నెల 26న జరిగే స్టూడెంట్స్ అసెంబ్లీకు ఎంపిక కాబడిన జడ్పీహెచ్ఎస్ గణపర్తి పాఠశాల విద్యార్థి నందరాపు జస్వంత్ ని అచ్చుతపురంలో ఎస్ టీ బి ఎల్ క్యాంపు ఆఫీస్ నందు అభినందిస్తున్న యలమంచిలి శాసన సభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఈ నెల నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవ0 సందర్భంగా పాఠశాల విద్యాశాఖ విధాన రూపకల్పన మరియు అసెంబ్లీ పనితీరు లో ప్రత్యక్ష అనుభవాన్ని అందించడానికి పోటీలను మరియు వినూత్న రాష్ట్రస్థాయి విద్యార్థుల సభను నిర్వహించాలని ప్రతిపాదిస్తుంది . దీనిలో భాగంగా విద్యార్థుల్లో రాజకీయ విలువలను ప్రోత్సహించడం పౌరుసత్వం, ప్రజాస్వామ్యం మరియు పరిపాలన గురించి అవగాహన కల్పించడం శాసనసభలో ప్రత్యక్షంగా పనిచేసే అనుభవాన్ని అందించడానికి నాయకత్వం చర్చ మరియు విమర్శనాత్మక ఆలోచనవంటి 21వ శతాబ్దపు పౌరుసత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి పాఠశాల స్థాయి, మండల స్థాయి మరియు నియోజకవర్గ స్థాయిలో వివిధ రకాలైనటువంటి పోటీలు నిర్వహించడం జరిగింది ఈ పోటీలలో మా పాఠశాలవిద్యార్థి జడ్పీహెచ్ గణపర్తి పాఠశాల విద్యార్థి న%శీ%దారపు జస్వంత్ (10%ష్ట్ర%) రాష్ట్రస్థాయి స్టూడెంట్ అసెంబ్లీ లో పాల్గొనుటకు ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి హెచ్. రోజమణి ఇతర సిబ్బంది మరియు గణపర్తి గ్రామ నాయకులు, కాళ్ల చంద్రమోహన్, మారిశెట్టి వెంకట రమణ, కర్రి వెంకు నాయుడు, కాండ్రేగుల వెంకటరావు గార్లు పాల్గొన్నారు.

## వైభవంగా మహా పడిపూజోత్సవం



**మెలియాపుట్టి, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** శరణం... శరణం అయ్యప్ప, స్వామి శరణం అయ్యప్ప అనే శరణు ఘోషల మధ్య మెలియాపుట్టి మండల కేంద్రంలో అయ్యప్ప స్వాములు భక్తిశ్రద్ధ లతో మహా పడిపూజోత్సవం గురువారం రాత్రి వైభవంగా నిర్వహించారు. సుడా చైర్మన్ కొరికాన రవికుమార్, జనసేన పాతపట్నం నియోజకవర్గ నాయకురాలు కొరికాన భవాని నేతృత్వంలో అయ్యప్ప స్వామి పూజలను భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగగా, వైభవముగా నిర్వహించారు. మెలియాపుట్టి మండలంలో పలువురు మాల ధారణ భక్తులు అయ్యప్ప స్వామి అంబలం పూజ ఏర్పాటు చేశారు. అయ్యప్ప స్వామి పడిపూజ నిమిత్తం ప్రత్యేకంగా అరటి బెరడుల తో ఏర్పాటుచేసిన మందిరాల్లో వినాయక, అయ్యప్ప, సుబ్రహ్మణ్య స్వామి విగ్రహాలను కొలువుదీర్చి వివిధ రకాల పూలతో సుందరంగా అలంకరించి పూజలు ప్రారంభించారు. పడిపూజ ముందు కలశం పెట్టి కేర ళ అయ్యప్పస్వామి ఆలయానికి చెందిన అర్చకులు యంయాన్ రేజికుమార్ నంబూద్రి మంత్రోచ్చరణల నడుమ అయ్యప్ప పంచలోహ విగ్రహానికి పంచామృ తాలతో అభిషేక పూజలు చేయించారు. ఈ సంద ర్భంగా మెలియాపుట్టి మండలంలోని అయ్యప్ప మాల ధారణ భక్తులు శరణు ఘోషతో ప్రాంగణాన్ని మార్మో గించారు. అంబలం ముందు భాగాన శబరిమల పద్దె నిమిది మెట్లను ఏర్పాటుచేసిన 18 కర్పూర జ్యోతు లను పూజ నిర్వాహకులు ఒక్కొక్కటి వెలిగిస్తూ కొబ్బరి కాయలు కొట్టారు. పలువురు అయ్యప్ప స్వాములు అయ్యప్ప స్వామి గీతాలు ఆలపించి, స్వామియే శరణం శరణు ఘోషతో అయ్యప్ప స్వామిని భక్తిశ్రద్ధలతో కొలిచారు. భక్తులకు కేరళ స్వాములు తీర్థప్రసాదాలు అందజేశారు.అంబలం పూజకు హాజరైన అయ్యప్ప మాలధారణ స్వాములతో పాటు హాజరైన భక్తులకు శ్రీకాకుళం జిల్లా సుడా చైర్మన్ కొరికాన రవికుమార్ , భవానీలు భక్తులకు అల్పా హారం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దుక్క బాలరాజు, చింతల ప్రశాంత్ కిషోర్, చంటి, డోల క్రాంతి కుమార్, సన్నారతో,సత్య, తిరునాగిరి ప్రసాద్ , పట్నాన ఈశ్వర్ రెడ్డి, పిట్ట హరి,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా స్తాయి యువజనోత్సవాల్లో

## మోడల్ స్కూల్ విద్యార్థిని ప్రతిభ



**పాతపట్నం, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** నవంబర్ 20: పాతపట్నం మండల కేంద్రంలో గల ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాల కు చెందిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం బై పి సి విద్యార్థిని ప్రీతి మజ్జి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మరియు సెట్ , శ్రీకాకుళం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాలు లో కథా రచన విభాగంలో ప్రతిభ చూపి తృతీయ బహుమతి పొందడం, ముఖ్యంగా విద్యార్థిని హిందీ భాషలో కథను వ్రాసి ఉత్తమ ప్రతిభ చూపించడం పట్ల విద్యార్థిని ని మోడల్ కళాశాల ప్రిన్సిపల్ రత్నకుమారి, వైస్ ప్రిన్సిపల్ శ్రీ ప్రసాద రావు ఇతర ఉపాధ్యాయులు విద్యార్థిని ని అభినందించారు.. ఈ రోజు పాఠశాల అసెంబ్లీ లో ప్రీతి మజ్జి కు ప్రశంసాపత్రం మరియు జ్ఞాపికను, ప్రిన్సిపల్ రత్నకుమారి, మరియు తరగతి ఉపాధ్యాయులు అప్పలరాజు చేతులు మీదుగా బహుకరించారు.

## అన్న మాటకు కట్టుబడిన తెలుగుదేశం పార్టీ



**పాతపట్నం, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం మెలియాపుట్టి మండలం ముక్తాపురం గ్రామపంచాయతీకి చెందిన గుమ్మడి యోగేశ్వరరావు రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు మరణించిన నేపథ్యంలో, తెలుగుదేశం పార్టీ ప్రమాద బీమా కింద 5,00,000/- రూపాయల చెక్కును నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఈరోజు వారి కుటుంబ సభ్యులైన గుమ్మడి దేవీ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాతపట్నం నియోజకవర్గంలో కార్యకర్తల భద్రత, వారి కుటుంబాల సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుంది."కార్యకర్త ఇబ్బందిలో ఉంటే ప్రభుత్వం, పార్టీ ముందుండి సహాయం చేయాలి.మాకోసం కష్టపడే ప్రతి కార్యకర్త కుటుంబానికి భరోసా ఇవ్వడం టీడీపీ ధర్మం. గుమ్మడి యోగేశ్వరరావు కుటుంబానికి అందించిన ఈ 5 లక్షల రూపాయిల ప్రమాద బీమా కూడా ఆ బాధ్యతలో భాగమే" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాటు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీర విధేయుడు వరించిన పార్టీ పదవి



**నరసన్నపేట, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** వైయస్సార్సీపి రాష్ట్ర కాళింగ విభాగం అధ్యక్షులుగా నర్సన్నపేట ఎంపీపీ ఆరంగి వ ు ు ం ీ ద ్ ం నియమింపబడ్డారు. ఈ మేరకు వైసీపీ కేంద్ర కార్యాలయం నుండి గురువారం ప్రకటన వెలువడింది. మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్ సూచనలతో జగన్మోహన్ రెడ్డి నరసన్నపేట నియోజకవర్గానికి రాష్ట్రస్థాయి పదవి కేటాయించారు. ఈ సందర్భంగా వైసీపీ శ్రేణులు ఎంపీపీ ఆరంగి మురళీధర్ కు అభినందనలు తెలియజేశారు. వైయస్సార్సీపి పార్టీ విధేయుడుగా సేవలందిస్తున్న ఆరంగి మురళికు తగిన గుర్తింపు లభించిందని వైకాపా పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి.

## స్కూల్లో సి ఎస్ ఆర్ నిదులుతో

## వంటగది బాత్రూములు ప్రహరీ నిర్మాణం



**అచ్చుతాపురం, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల , రాజకోడూరు, రాంబిల్లిమండలం పాఠశాలను యూనిఫార్ట్స్ కంపెనీ అచ్యుతాపురం వారు సుమారు 10 లక్షల రూపాయలు సి ఎస్ ఆర్ నిధులతో పాఠశాల నూతన వంటగది, పిల్లల బాత్రూములు,ప్రహరీ గోడ, తరగతి గదులు మరమ్మత్తులు, రంగులు, నూతన బోర్వెల్ రన్నింగ్ వాటర్ సౌకర్యం,సి ఎస్ ఆర్ నిదులుతో టాయిలెట్ ఏర్పాటు చేసి వాటిని పాఠశాలకు అప్పగించి. ఈ కార్యక్రమము లోయూనిట్ హెడ్ పాలేసు, హెచ్ఆర్ డిపార్ట్మెంట్ హెడ్ శేషవర్ధన్ ,ప్రొడక్షన్ హెడ్ తోట శ్రీను ,పర్చేజ్ హెడ్ వెంకట్రావు , హెచ్ఆర్ హెడ్మిన్ బాబురావు ,మండల ఎడ్యుకేషన్ ఆఫీసురు రాజు కోడూరు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పూర్వ ఉపాధ్యాయులు,రాజు కోడూరు సర్పంచ్ ముత్తా శంకర్రావు ,రాజ కోడూరు స్కూల్ చైర్మన్ ముత్తా ప్రసాద్,యూనిఫార్ట్స్ ఎంప్లాయిస్ సూరిశెట్టి విశ్వేశ్వర రావు, నానాజీ స్కూల్ పిల్లలు తండ్రులు హాజరై కార్యక్రమ విజయవంతం చేశారు.తెలిపారు అనంతరం యూనిపోరాట్స్ బి ఏం టీమ్ మొక్కలు నాటారు. హెచ్ఏం ఎం పి యూ స్కూల్ రాజకోడూరు తెలిపారు

## తగరంపూడి గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే శ్రీకారం

- గ్రామంలో పర్యటించి చేపట్టాల్సిన పనులపై ఆరా!
- కోటీ రూపాయల ఉత్తమ పంచాయతీ నిధులతో
- వారంలో పనులు షురూ.
- సర్పంచ్ అప్పారావును సన్మానించిన ఎమ్మెల్యే కొణతాల





**అనకాపల్లి, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** క్లీన్ అండ్ గ్రీన్ విభాగంలో కేంద్ర ఉత్తమ పంచాయతీగా నిలిచి అనకాపల్లి మండలానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన తగరంపూడి గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ శ్రీకారం చుట్టారు. గురువారం గ్రామ సర్పంచ్ యాదగిరి అప్పారావు అధ్యక్షతన గ్రామంలో వీధివీధి పర్యటించి కేంద్రం మంజూరు చేసిన కోటి రూపాయలతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమీక్షించారు. చిన వీధిలో కల్యాణ మండపం, పెద్ద వీధి, ఎస్సీ కాలనీలలో డ్రైన్లు, రోడ్లు, గ్రామ సచివాలయం, రైతు భరోసా, వాటర్ ట్యాంకు మోటారు తదితర వాటికి సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు, గ్రామ ప్రధాన కూడళ్లలో సోలార్ ల్యాపుల ఏర్పాటు తదితరవి చర్చించారు. ముందుగా సచివాలయంలో సర్పంచ్ యాదగిరి అప్పారావును, వైస్ సర్పంచ్ పట్టా కృష్ణలను శాలువాలతో గ్రామ నాయకులు భరత్ రాజుతో కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సందీప్, తహసీల్దార్ ఆనందరావు, ఎంపీడీఓ ఆశాజ్యోతి, మండల నాయకులు చదరం నాగేశ్వరరావు, బోడా శ్రీనివాసరావు, యన్నంశెట్టి శ్రీనివాసరావు, నాయకులు భరత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు అక్రిడేషన్

## కొరకు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**- నవంబర్ 30 లోగా అక్రిడేషన్ కోసం దరఖాస్తు చేసుకోండి**

**-జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎస్.వి రమణ**



**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** అక్రిడేషన్లు కొరకు జర్నలిస్టులు ముందుగా వెబ్సైట్లో రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎస్.వి రమణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా మంజూరు చేయబోయే అక్రిడేషన్లుకు సంబంధించి 2026 - 27 సంవత్సరాల కొరకు జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తమ వ్యక్తిగత రిజిస్ట్రేషన్లు mediarelations.ap.gov.in/media వెబ్ సైట్ నందు రిజిస్ట్రేషన్ లోకి వెళ్లి తమ వ్యక్తిగత వివరాలను నింపడం ద్వారా మీ వ్యక్తిగత రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవలసి ఉంటుందని అన్నారు.రిజిస్ట్రేషన్ పూర్తి చేసిన వారు తాము పనిచేసే మీడియాకు సంబంధించి ఆర్గనైజేషన్, తదితర పూర్తి వివరాలను అప్లోడ్ చేయవలసి ఉంటుంది. ఈ ప్రక్రియ అంతా ఈ నెల 30వ తేదీలోగా పూర్తిచేసుకోవలసినదిగా ఆ ప్రకటనలో కోరారు.కావున మీడియా ప్రతినిధులు దీన్ని గమనించి త్వరగా రిజిస్ట్రేషన్ చేసుకొని, కొత్త అక్రిడేషన్ కొరకు దరఖాస్తులు ఆన్లైన్ లో పూరించి ఆ కాపీ నీ జిల్లా సమాచార పౌర సంబంధాల కార్యాలయంలో అందజేయవలసినదిగా కోరారు. ఎంపానల్డ్ కాని స్థానిక పత్రికలు వారికి సంబంధించిన డాక్యుమెంట్లను పెన్ డ్రైవ్ లో పొందుపరచి, దానితోపాటు జిరాక్స్ ప్రతులను డి ఐ పి ఆర్ ఓ కార్యాలయంలో అందజేయవలసినదిగా కోరారు.

# సిఐఐ సమ్మిట్‌లో ప్రకటించిన పెట్టుబడులు బూటకం

**- వైసీపీ యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్**

**ఆమదాలవలస, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించామని చెబుతున్న సీఐఐ సదస్సు-2025 లో ప్రకటించిన పెట్టుబడులు, ఎంవోయులు, ఉద్యోగాల గణాంకాలన్నీ వాస్తవం కాదని, వీటి వెనుక ఉన్న నిజాన్ని ప్రజల ముందుకు తేవాల్సిన అవసరం ఉందని వైసీపీ యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్ అన్నారు. ఆమదాలవలసలోని తన నివాసంలో గురువారం మీడియాతో చిరంజీవి నాగ్ మాట్లాడారు.



ప్రభుత్వం ప్రచారం చేస్తున్న అభివృద్ధి కథనం పూర్తిగా సంఖ్యల మాయాజాలం అని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం 613 సంతకాలు అయ్యాయని చెప్పింది.కానీ వాటిలో ఎన్ని పూర్తిగా కొత్త పెట్టుబడులు అనే విషయాన్ని తేటతెల్లం చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ కాలంలోనే పూర్తయిన పాత ఒప్పందాల పునరుద్ధరణను కూటమి సర్కార్ తమ గొప్పగా చెప్పుకోవడం ఆక్షేపనీయమన్నారు. ఈ కీలక విషయాల్లో ఒక్కటీ ప్రభుత్వం వెల్లడించకపోవడం ప్రజల్లో అనుమానాలను మరింత పెంచుతోందన్నారు.సీఐఐ సమ్మిట్‌లో మొత్తం రూ.13.25 లక్ష కోట్ల పెట్టుబడులు వస్తాయంటూ ప్రభుత్వం చెప్పిన గణాంకాలను తీవ్రంగా తప్పుపట్టిన ఆయన, ఇలాంటి భారీ పెట్టుబడులకు అవసరమైన ప్రాజెక్ట్ వివరాలు,లొకేషన్, భూముల కేటాయింపు, ఆమోదాలు%ౌ% ఏవి ప్రజలకు చూపించపోవటం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. పెట్టుబడి అంటే పేజీ మీద ఉన్న ఎం వో యు కాదని,అది నేల మీద కనిపించాలన్నారు.అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలతో జరిగిన ప్రాజెక్టులు ఎంవోయులు పెట్టుబడుల చర్చలు వీటిలో చాలా వరకు గత వైసీపీ సర్కార్ హయాంలోనే ప్రారంభమైనవన్నారు. ఈ విషయాన్ని విజ్ఞులైన ప్రజానీకం గుర్తెరగాలన్నారు. ఇప్పుడు వాటినే కొత్తవిగా చూపించి,కూటమి ప్రభుత్వం ప్రజలను తప్పుదారి పట్టిస్తుందని విమర్శించారు. నూతన ఒప్పందాలలో భాగంగా ఏర్పాటు అయ్యే పరిశ్రమలు ద్వారా 1.63 లక్షల ఉద్యోగాలు వస్తాయంటూ చేస్తున్న ప్రచారం ఉత్తిదేనన్నారు. కానీ కొన్ని రంగాల్లో పెట్టుబడి,ఉద్యోగాల నిష్పత్తి వాస్తవానికి సరిపోకుండా ఉన్నదని ఆయన పేర్కొన్నారు.రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో భారీ పెట్టుబడులు వచ్చినా ఉద్యోగాలు చాలా తక్కువన్నారు. ఐటీ, ఇన్ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో ఉద్యోగాలు ఎంత వస్తాయి అన్న వివరాలు ప్రభుత్వం చెప్పడంలేదన్నారు.ఇవన్నీ సంఖ్యల ఆటలేనని విమర్శించారు.ప్రతి సదస్సు తర్వాత ప్రభుత్వమే చెప్తుంది ఎం వో యు లు గ్రౌండ్ చేస్తున్నామని...కానీ ఏ కంపెనీ భూమి తీసుకుంది? ఏ ప్రాజెక్ట్ నిర్మాణానికి వెళ్లింది? ఎవరు ఉత్పత్తిని ప్రారంభించారు? అనే కీలక విషయాల్లో స్పష్టత కరువైందన్నారు.పారదర్శకత లేకపోవడమే ప్రజల్లో అనుమానాలకు కారణమని అన్నారు.సమ్మిట్ కోసం విశాఖలో చేసిన సౌందర్యీకరణ పనులపై కూడా ఆయన ప్రశ్నలు లేవనెత్తారు.60 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టామని చెప్పినా, ఎక్కువగా కనిపించినది తాత్కాలిక పెయింటింగ్,ప్యాచింగ్ తప్ప మరేమీ కాదన్నారు.ఈ ఖర్చు నిజంగా ఎక్కడైంది? ప్రజలు తెలుసుకోవాల్సిన హక్కు ఉందని పేర్కొన్నారు.తాము అభివృద్ధిని వ్యతిరేకించడం లేదని, అభివృద్ధి నిజమైనదిగా, పారదర్శకంగా ఉండాలన్నదే తమ అభిమతం అన్నారు.ప్రకటనలు కాకుండా ప్రాజెక్టుల జాబితా,గ్రౌండింగ్ వివరాలు,పెట్టుబడుల ఆధారాలు,ఉద్యోగాలు కల్పన వంటివి ప్రజలకు చూపించాలన్నారు.నిజమైన డేటా ఉంటే ప్రభుత్వం దాచాల్సిన పని ఉండదన్నారు.

## గ్రంథాలయాలు వినియోగించుకోవాలి



**మెలియాపుట్టి, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పొందాలని ఎంపీడీవో పీ .నరసింహ ప్రసాద్ అన్నారు. గురువారం మెలియపుట్టిలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం గ్రంథాలయ అధికారిని ఆర్. అనురాధ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలైన విద్యార్థులకు అధికారులు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పి రమేష్ బాబు , ఎంఈఓ. ఎస్ .దేవేంద్రరావు,హెచ్ఎం గోవిందరావు నలంద పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ జెకె ప్రతాప్ , అనిల్ కుమార్ , స్వరూప, శాంతి కుమారి, నీలిమ , ప్రియాంక, గణేష్ , హేమలత పాల్గొన్నారు.

## జనా వాసాలు మధ్య టవర్ నిర్మించవద్దు

**- ఎయిర్ టెల్ టవర్ నిర్మాణాన్ని వ్యతిరేకించిన జె ఆర్ పురం కాలనీ ప్రజలు**



**రణస్థలం, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** మండలం మండలం జేఆర్ పురం న్యూ కాలనీ 6వ కు ఆనుకొని ఉన్న డబల్యూఎం చర్చి వారి స్థలంలో ఎయిర్టెల్ టవర్ నిర్మాణం జరుగుతుంది. టవర్ జనవాసాలకు . దూరంగా పెట్టాలని గ్రామస్తులు ఆందోళన చేస్తున్నారు. ఈ టవర్ వల్ల రేడియేషన్ మరియు ప్రజలకు అనారోగ్య సమస్యలు వస్తాయని వెంటనే టవర్ నిలుపుదల చేసేలా పంచాయతీ అధికారులు రెవెన్యూ అధికారులు చొరవ తీసుకోవాలని గ్రామస్తులు ఆందోళన చేపట్టారు.

## ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలి

**: యుటిఎఫ్**




**శ్రీకాకుళం, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ప్రభుత్వం అన్ని మేనేజ్మెంట్ల వారికి కూడా టెట్ క్వాలిఫై అవ్వాలి అనడం ప్రభుత్వ నిర్ణయం అయినప్పటికీ 2010 కంటే ముందు సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు మినహాయింపులు ఇవ్వకపోవడం చాలా ఇబ్బంది కరం. ప్రభుత్వం వెంటనే స్పందించి టెట్ నుండి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు మినహాయింపు చేయాలని సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వెయ్యాలని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎస్ ప్రసాద్ గారు డిమాండ్ చేశారు శ్రీకాకుళంలోని యుటిఎఫ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ విద్యారంగం ప్రయోగాలకు నిలయంగా మారుతుందని ఉపాధ్యాయులపై పరీక్షల భారం ఎక్కువగా ఉంటుందని పదవ తరగతి విద్యార్థులకు 100 రోజుల ప్రణాళిక నుండి సెలవులు ఆదివారాలు మినహాయింపు నివ్వాలని ఆయన కోరారు టెట్ కి వ్యతిరేకంగా కేంద్రం ఉపాధ్యాయ సంఘం ఎస్టిఎఫ్ఐ ద్వారా దేశ రాజధాని ఢిల్లీలో జంతర్ మంతర్ జనవరి 29న భారీ ధర్నా కార్యక్రమం చేస్తుందని దీనికోసం యుటిఎఫ్ నుండి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొనాలని ఆయన కోరారు అలాగే ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని బోధ నేతర కార్యక్రమాల నుండి విముక్తి చేయాలని అప్పుడే క్వాలిటీ ఎడ్యుకేషన్ సాధ్యమవుతుందని ఆయన అన్నారు. పెండింగ్లో ఉన్న డి ఏ లను పిఆర్సి ని వెంటనే ప్రకటించాలని ఆర్థిక బకాయిలన్నీ చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజి శ్రీనివాసరావు రాష్ట్ర కార్యదర్శి ఎస్ కిషోర్ కుమార్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్ బాబురావు బమ్మిడి శ్రీరామ్మూర్తి తో పాటు కే వైకుంఠరావు కేదాలయ్య బీ ధనలక్ష్మి బి రవికుమార్ ఆఫీస్ బేరర్స్ జి సురేష్ పి సూర్య ప్రకాష్ జి శ్రీరామచంద్రమూర్తి జి నారాయణరావు వై వాసుదేవరావు కే రమేష్ జి రమేష్ ఎం మురళి ప్రకాష్ బి గౌరీశ్వరరావు బి శంకర్రావు ఎస్ స్వర్ణకుమారి తో పాటు అందరు ఆఫీస్ బ్యారెర్స్ పాల్గొన్నారు

## రైతులు ఖాతాల్లో అన్నదాత సుఖీభవ

**- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు**



**రణస్థలం, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** రణస్థలం పంచాయతీలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా సన్న, చిన్నకారు రైతులు 839 మంది, సుమారు 54,64,000 రూపాయలకు పైగా ఖాతాలో డబ్బులు జమైన సందర్భంగా ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు మరియు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజి నాయుడు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ డబ్బు రైతులకు ఎంతో సహాయపడుతుందని అన్నారు. అలాగే విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, ఎచ్చెర్ల నియోజకవర్గం శాసనసభ్యులు ఈశ్వర రావులు నిత్యము ప్రజల్లో ఉంటూ కృషి చేస్తున్నారు.కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## గ్రంథాలయ వారోత్సవాల్లో విక్టరీ విజయభేరి



**పాతపట్నం, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పాతపట్నం, శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో విక్టరీ స్కూల్ విద్యార్థులు డి. హేమశ్రీ మరియు డి.రుక్మిణి వరుసగా ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు, ఆలాగునే కవితా పఠనం పోటీల్లో విక్టరీ చిన్నారులు బి. భరత్, కె. చరణ్ మరియు పి. జస్వంత్ చక్కనైన కవితలు వినిపించి మొదటి మూడు స్థానాలు కైవశం చేసుకున్నారు. నేడు వారోత్సవాల ముగింపు వేడుకల్లో వీరికి స్థానిక ఎస్సై గారు శ్రీ మధుసూదన రావు, విశ్రాంత గ్రంథాలయాధికారి శ్రీ రాజు గారు మరియు శ్రీ మధుబాబు గారు బహుమతులు అందించారు. విజేతలైన వీరిని విక్టరీ స్కూల్ ప్రిన్సిపాల్, డైరెక్టర్లు, ఏ వో మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

## మోనో మల్టీ ఫంక్షన్ పరికరాలను ఆవిష్కరించిన కానన్

**విశాఖపట్నం, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** డిజిటల్ ఇమేజింగ్ సొల్యూషన్స్‌లో అగ్రగామి సంస్థ అయిన కానన్ ఇండియా, ఈ రోజు ఇమేజ్ ఫోర్స్ సి 5100 కలర్ సిరీస్ మరియు 6100 మోనో (నలుపు తెలుపు) సిరీస్‌లను ప్రారంభించినట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ సిరీస్ మల్టీ ఫంక్షన్ పరికరాలు (ఎంఎఫ్డీసీ) ఆధునిక కార్యాలయాల యొక్క ఎప్పటికప్పుడు మారుతున్న అవసరాలను తీర్చడానికి ఖచ్చితంగా రూపొందించబడిన ఒక సరికొత్త శ్రేణి. 'మేక్ బిజినెస్ మూవ్' అనే లక్ష్యాన్ని సాధించడానికి ఉద్దేశించిన ఈ తదుపరి తరం ఎం ఎఫ్ డీ లు నాలుగు ముఖ్యమైన అంశాలలో మెరుగైన సామర్థ్యాలతో వస్తున్నాయి. అవి భద్రత, విశ్వసనీయత, కనెక్టివిటీ, మరియు సుస్థిరత. మీ యొక్క పని విధానాన్ని సులభతరం చేసే ఇంటెలిజెంట్ ఆటోమేషన్ నుండి, విలువైన డేటాను రక్షించే అత్యాధునిక భద్రతా ఫీచర్ల వరకు, సీ5100 కలర్ సిరీస్ మరియు 6100 మోనో సిరీస్‌తో కూడిన ఇమేజ్ ఫోర్స్ సిరీస్, అన్నింటినీ అందిస్తుంది. ఇది వ్యాపారాలు తమ కార్యకలాపాలను మరింత శక్తివంతంగా మరియు సులభంగా సాధించడానికి తోడ్పడే అత్యంత ప్రభావవంతమైన మరియు అవగాహనాత్మక అనుభవాన్ని అందిస్తుందని కానన్ ఇండియా ప్రతినిధి తోషియాకి నోమురా అన్నారు. కానన్ ఇండియాలో తమ నిబద్ధత ఎల్లప్పుడూ వినియోగదారులకు ఉత్పాదకతను పెంచే సాంకేతికతతో పాటు, డేటా భద్రత మరియు సుస్థిరతకు కూడా మద్దతు ఇచ్చేలా శక్తినివ్వడంపైనే ఉంది.

# జగన్ వంచనలతో మోసపోయిన రైతుకు

### - కూటమి ప్రభుత్వంతో నిజమైన భరోసా కలిగింది

**మునగపాక, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ రెండో విడత విడుదల చేసిన సందర్భంగా రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు మునగపాక మండల కేంద్రంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి చెరుకులతో అభిషేకం చేశారు. సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ రైతు జీవితానికి నమ్మకంగా నిలిచింది ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి తెచ్చిన అన్నదాత సుఖీభవ పథకం అని, జగన్మోహన్ రెడ్డి అయ్యాంలో రైతుల సంక్షేమం కేవలం ఓటు రాజకీయాలకే పరిమితం అయిందని, కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో భాగమైన అన్నదాత సుఖీభవ హామీని నెరవేర్చేందుకు 2025 సంవత్సరం ఆగస్టు 2వ తేదీన తొలి విడత నిధులు రైతు ఖాతాలో జమ చేశారని, రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు పెట్టుబడి సాయం కింద ఏడాదికి అన్నదాత సుఖీభవ పథకం కింద కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 20వేల రూపాయలు ఇవ్వనున్నాయని, రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 మంది రైతులు అర్హులుగా గుర్తించబడ్డారని, కూటమి ప్రభుత్వం 2342.92 కోట్లు, కేంద్రం పీఎం కిసాన్ కింద 831.51 కోట్లు కలిపి మొత్తం తొలి విడత 3,174.43 కోట్లు జమ చేసిందని, అప్పటి ప్రభుత్వం వైయస్సార్ రైతు



భరోసా పేరుతో హంగామా చేసి, పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినట్టు గొప్పలు చెప్పుకుందని, అభివృద్ధికి ప్రాంతీయ బేధం లేదని, రైతే దైవం అని చాటి చెప్పడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు రాయలసీమ ప్రాంతాన్ని ఎన్నుకున్నారని, అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాల రెండో విడత 46,85, 838 రైతు కుటుంబాల బ్యాంకు ఖాతాల్లో 3,135 కోట్ల సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందని, ఒక్కో రైతు ఖాతాలో కేంద్రం వాటా 2000 మరియు రాష్ట్ర ప్రభుత్వం వాటా 5000 చొప్పున మొత్తం 7000/ రైతులకు జమ చేసిందన్నారు ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, డైరెక్టర్ డొక్కా నాగభూషణం, కాళహస్తి డైరెక్టర్ బేలా స్రవంతి, పిఏస్ఎస్ అధ్యక్షులు విల్లూరి నూక నరసింగరావు, జగ్గప్పారావు, కాండ్రేగుల శంకర్, ఉల్లింగల గోవిందు, దొడ్డి రమేష్, సూరిశెట్టి అప్పలనాయుడు, గ్రామ శాఖ అధ్యక్షులు దాడి శివ, దాడి గంగాజీ, దొడ్డి కృష్ణ, లాలం రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శాఖ గ్రంథాలయంలో ఘనంగా 58వ వార్షికోత్సవాలు

### - ముఖ్యఅతిథిగా ఎంపీడీవో బి చిన్నారావు



**అచ్చుతాపురం, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం శాఖా గ్రంథాలయం లో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల బహుమతి ప్రధానోత్సవం ఘనంగా జరిగింది ముఖ్య అతిథులుగా మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ బి చిన్నారావు పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుండే చిన్ననాటి నుండే గ్రంథాలయాలకు వెళ్లి మంచి పుస్తకాలు చదవడం ద్వారా మానసిక వికాసం మంచి పరిజ్ఞానం పొంది ఉన్నాయికి ఎదగడానికి అవకాశం ఉందని మనకు కావలసిన పుస్తకం కోసం సందర్శిస్తే అనేక అమూల్యమైన పుస్తకాలు తారసపడతాయని అవి చదవడం ద్వారా విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకొచ్చిన వాళ్ళు అవుతారని అన్నారు మండల విద్యాశాఖ అధికారి సి ఆర్ కే దేవరాయలు మాట్లాడుతూ ప్రపంచ మేధావులు అందరూ కూడా గ్రంథాలయాలను ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి ఎదిగారని మహాత్మా గాంధీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సివి రామన్ వంటి గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలు చదవడం ద్వారా మనం స్ఫూర్తిని పొంది ఉన్నత స్థాయికి ఎదగవచ్చని వారోత్సవాలలో వివిధ పోటీలలో పాల్గొన్న విద్యార్థులందరూ పట్టు విడవకుండా ఇంకా మంచి పోటీలలో పాల్గొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు ఈ కార్యక్రమంలో అచ్యుత విద్యాసంస్థల అధినేత శ్రీ పి శ్రీశేషగిరిరావు రిటైర్డ్ హైస్కూల్ హెచ్ఎం కుసుమకుమారి పాల్గొని వివిధ పోటీల విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు సి ఆర్ పి లు రాజా రావు గ్రంథాలయ అధికారి ఎల్వి రమణ తిమ్మరాజుపేట గ్రంథాలయ అధికారి కోటేశ్వరరావు పాఠకులు శివకృష్ణ రాజేష్ వివిధ పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడలలో సత్తా చాటిన అచ్చుతాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

అచ్చుతాపురం, నవంబర్ 20, మేజర్‌న్యూస్: ఇటీవల జరిగిన పాఠశాలల క్రీడల్లో జిల్లా స్థాయి పోటీలలో అచ్యుతాపురం పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు దాడి శాంప్రసాద్ పవిత్ర సూర్య కళ గారు ఒక ప్రకటన తెలియజేశారు అండర్ 19 విభాగంలో బి సాయి కిరణ్ రాష్ట్రస్థాయి విజయనగరంలో పాల్గొని



తృతీయ స్థానంసంపాదించారు దీనిలో భాగంగా బి. సాయి జాతీయ స్థాయికి ఎంపిక అయ్యాడు అండర్ 17 విభాగంలో పి తన్వేంద్ర ఎంపికయ్యాడు అండర్ 14 విభాగంలో ఆర్ కుసుమకుమారి, వి ప్రసాద్,వి మనోజ్ వినోద్ ఎంపికయ్యారు ఈనెల 28 29 30 తేదీలలో పరవాడ మండలం లంకెలపాలెంలో జరుగు రాష్ట్రస్థాయి ఖో-ఖో పోటీలలో పాల్గొంటారు అలాగే అండర్ 14 విభాగంలో నెల్లూరులో జరుగు వాలీబాల్ పోటీకి బి పవిత్ర ఎంపికైంది ఎంపికైన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారు ఎం పద్మావతి ఎస్ఎంసి కమిటీ చైర్మన్ శెట్టి తాతారావు పాఠశాల అధ్యాపక సిబ్బంది మరియు గ్రామ ప్రజలు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## జీరో కమిషన్ మోడల్‌ను ప్రారంభించిన ఫ్లిప్‌కార్ట్

**విశాఖపట్నం, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** భారతదేశ స్వదేశీ ఇ-కామర్స్ మార్కెట్‌ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్, రూ. 1000/- కంటే తక్కువ ధర ఉన్న ఉత్పత్తులకు జీరో కమిషన్ మోడల్‌ను ప్రవేశపెట్టడంతో దాని సెల్లర్ రేట్ కార్డ్‌కు ఒక ముఖ్యమైన మెరుగుదలను ప్రకటించిందని ఫ్లిప్‌కార్ట్ మార్కెట్‌ప్లేస్ హెడ్ సకైత్ చౌదరి తెలిపారు. ఆన్‌లైన్ అమ్మకాలను మరింత సమ్మిళితంగా , వృద్ధికి దారితీసేలా చేయాలనే దాని నిరంతర నిబద్ధతకు అనుగుణంగా, ఈ మోడల్ వ్యయ నిర్మాణాలను సులభతరం చేస్తుంది, సరసమైన ధరలను ప్రోత్సహిస్తుంది మరియు దేశవ్యాప్తంగా చిన్న మరియు మధ్యతరహా వ్యాపారాలకు ఫ్లిప్‌కార్ట్ విలువ ప్రతిపాదనను మరింత బలోపేతం చేస్తుందని చెప్పారు. రేటు కార్డులో ఈ వ్యూహాత్మక అభివృద్ధి ఫ్లిప్‌కార్ట్ యొక్క హైపర్‌వాల్యూ ప్లాట్‌ఫామ్ అయిన షాప్సీని శక్తివంతంగా ప్రభావితం చేసిందన్నారు. జీరో కమిషన్ మోడల్ ఇప్పుడు షాప్సీలోని అన్ని ఉత్పత్తులకు విస్తరించబడింది, ధరతో సంబంధం లేకుండా, హైపర్‌వాల్యూ విభాగాన్ని లక్ష్యంగా చేసుకుని విక్రేతలకు కీలకమైన సహాయకుడిగా దాని స్థానాన్ని మరింత పటిష్టం చేస్తుంది మరియు కస్టమర్లకు స్థోమతను పెంచుతుంది. జీరో కమిషన్ మోడల్, మరింతగా ప్రాంతీయ మరియు ఉద్భవిస్తున్న ఎంఎస్ఎంఈ బ్రాండ్‌లు నమ్మకంగా డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో చేరడానికి వీలు కల్పించడానికి రూపొందించబడిందన్నారు.

## కార్మిక సమస్యల పరిష్కారానికై జరిగే సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయండి

**అచ్చుతాపురం, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** మహాసభలను జయప్రదం చేయాలని ఈరోజు ఎస్ ఈ జెడ్ లో కార్మికులతో సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శంకర్రావు , మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ కార్మికులకి కనీస వేతనాలు అమలు చేయటం లేదు. సామాజిక భద్రత సౌకర్యాలు అమలు కావటం లేదు . విద్యుత్తు ,బ్యాంకులో తదితర సంస్థల్లోప్రైవేటీకరణ విధానాలు



వేగంగా అమలు చేస్తుంది .కార్మిక హక్కులు కాల్ రాసే లేబర్ కోడ్ లను తీసుకువచ్చింది ముఠా కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని జరిగే సిఐటియుఅఖిలభారత 18వ మహాసభలు మొదటిసారి ఆంధ్ర రాష్ట్రంలో విశాఖపట్నంలో2025 డిసెంబర్ 31 నుండి2026 జనవరి 4 వరకు జరుగుతున్నాయి .ఈ మహాసభలు 22 రాష్ట్రాల నుండి 2000 మంది ప్రతినిధులుజనవరి 4న ల లక్షమందితో భారీ బహిరంగ సభ జరుగుతుంది. ఈ మహాసభల జయప్రదానికి కార్మికులందరూ కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆర్ రాము, గురుజాపాలెం ముఠా సంఘము మెస్రి ఎస్ రాము తాతారావు నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## మెగా రక్తదాత లాలం చంద్ర శేఖర్

### - చిరంజీవి బ్లడ్ బ్యాంక్ లో 58 వ సారి రక్తదానం చేసిన సందర్భంగా అభినందనలు

**అచ్చుతాపురం, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** సామాజిక స్పృహతో ప్రతీ 3 నెలలకు ఒకసారి క్రమం తప్పకుండా రక్తదానం చేస్తున్న లాలం చంద్ర శేఖర్ ఎంతో అభినందనీయులు. చిరంజీవిని ఆదర్శం గా తీసుకొని ఇంతవరకు శ్రీ చందు గారు 58 సార్లు చిరంజీవి బ్లడ్ సెంటర్ లో రక్తదానం చేసిన సందర్భంగా మెగా స్టార్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు. ఇతర హాస్పిటల్స్ అత్యవసర సమయాలలో



రక్తదానం చేసినవి అన్నీ కలిపి మొత్తం 74 సార్లు రక్తదానం చేసారని తెలియజేయడానికి ఎంతో సంతోషిస్తున్నాము. లాలం చందు కి, వారి కుటుంబానికి భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ చిరంజీవి బ్లడ్ బ్యాంక్.

## కాఫీ రైతులకు సాధికారత కల్పించడమే లక్ష్యంగా

### - ఫార్మర్ సపోర్ట్ పార్టనర్షిప్ (ఎఫ్ ఎస్ పీ) కార్యాచరణ

**విశాఖపట్నం, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** కాఫీ రైతులకు సాధికారత కల్పించడమే లక్ష్యంగా ఫార్మర్ సపోర్ట్ పార్టనర్షిప్ (ఎఫ్ ఎస్ పీ) కార్యాచరణ ఉంటుందని టాటా స్టార్‌బక్స్ ప్రాంతీయ మార్కెటింగ్ అభివృద్ధి అధికారి సుశాంత్ దాష్ తెలిపారు. ఎఫ్ ఎస్ పీ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూజి స్టార్‌బక్స్ కాఫీ కంపెనీ & టాటా స్టార్‌బక్స్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యంతో ప్రారంభించబడిన



ఫార్మర్ సపోర్ట్ పార్టనర్షిప్ (ఎఫ్ ఎస్ పీ) 2030 నాటికి 10 వేల మంది భారతీయ కాఫీ రైతులకు సాధికారత కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ఎఫ్ ఎస్ పీ స్థానిక వ్యవసాయ శాస్త్రవేత్తలు , రైతులను ఓపెన్ సోర్స్ వ్యవసాయ శాస్త్రం ద్వారా ప్రపంచ వ్యవసాయ ఉత్తమ పద్ధతులకు అనుసంధానిస్తుందన్నారు. భారతదేశ కాఫీకి స్థిరమైన భవిష్యత్తును నిర్ధారించడానికి వ్యవసాయం , స్థిరత్వంలో ఉత్తమ పద్ధతులను పంచుకోవడానికి మద్దతు ఇస్తుందన్నారు. రైతుల భాగస్వామ్యంతో సాంకేతిక “మోడల్ ఫామ్‌లను” ఎఫ్ ఎస్ పీ ఏర్పాటు చేయనుందని, ప్రపంచ అభ్యాసాలను మిళితం చేయటం, కాఫీ వ్యవసాయ శాస్త్రంలో ఉత్తమ పద్ధతులను పొందుపరచటం .

# 26న జరిగే నిరసన ప్రదర్శనలను జయప్రదం చేయండి

**పలాస, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** రైతు,కార్మిక వ్యతిరేక చట్టాలకు నిరసనగా ఈ నెల 26న జరిగే నిరసన ప్రదర్శనలు జయప్రదం చేయాలని కార్మిక, రైతు,సంఘాల ప్రతినిధులు పిలుపునిచ్చారు.గురువారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ప్రజా సంఘాల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో సీఐటీయూ,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ,లిబరేషన్ నాయకులు ఎన్ గణపతి,వంకల.మాధవరావు,మద్దిలి రామారావు లు మాట్లాడుతూ కార్పొరేట్లకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లు,రైతు వ్యతిరేక నల్ల చట్టాలు వల్ల కార్మికులు,రైతులు బానిసత్వం లోకి నెట్టబడ్డారని ఆవేదన వ్యక్తం చేసారు.ఈ చట్టాలు రద్దు కోసం గత నాలుగు ఏళ్లుగా అటు ఢిల్లీ కేంద్రంగా రైతులు,దేశ వ్యాప్తంగా కార్మికులు,రైతులు ఆందోళనలు చేస్తున్నారని అన్నారు.నవంబర్ 26 న రైతులు ఢిల్లీ కేంద్రంగా పోరాటం ప్రారంభించిన రోజని, అదే రోజున తమ నిరసన తెలియజేయడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా నవంబర్ 26 న కాశీబుగ్గ రైల్వే స్టేషన్ రోడ్ నుండి కాశీబుగ్గ బస్టాండ్ వద్ద గల గాంధీ




విగ్రహం వరకు నిరసన ర్యాలీ చేపడతామని,ఈ ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో వివిధ సంఘాల ప్రతినిధులు తెప్పల.అజయ్ కుమార్,యన్ ఢిల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల పెంపకంతో పర్యావరణ రక్షణ

### – కొనసాగుతున్న పద్మావతి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం



**నరసన్నపేట, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను చాటుతూ, పద్మావతి డిగ్రీ కళాశాల నేషనల్ సర్వీస్ స్కీమ్ విభాగం ఆధ్వర్యంలో గురువారం మొక్కల పెంపకంతో పర్యావరణ రక్షణ అనే నినాదంతో భారీ స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ సిహెచ్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, మొక్కలు కేవలం పచ్చదనాన్ని మాత్రమే కాక, స్వచ్ఛమైన గాలిని అందించి, మానవ మనుగడకు అత్యంత అవసరమైన ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేస్తాయన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో , కళాశాల పరిసర ప్రాంతాలలో పచ్చదనాన్ని పెంచాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్ శాంతి కుమారి పాణిగ్రాహి, ఎన్ఎస్ఎస్ పీఓ కే రాము, వాలంటీర్లు, కళాశాల అధ్యాపకులు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం..

### : ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి..



**నరసన్నపేట, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్)తో రాష్ట్రంలోని ఎందరో పేదల ప్రాణాలు కాపాడుతున్నామని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు.నరసన్నపేట R&B గెస్ట్ హౌస్ లో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి నరసన్నపేట నియోజకవర్గ నుండి 47 మంది లబ్ధి దారులకు రూ.25,17,677/- ఇరవై ఐదు లక్షల పదిహేడు వేల ఆరు వందల డెబ్భై ఏడు రూపాయలచెక్కులను లబ్ధి దారులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్దిదారులు ముఖ్యమంత్రికి, శాసనసభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు ,ఇతర ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైడ్ ఆన్ రైస్ ట్రాన్స్‌ప్లాంటర్ ను ఆవిష్కరించిన

### ఎస్కార్ట్స్ కుబోటా లిమిటెడ్




**విశాఖపట్నం, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** భారతదేశంలో మూడో తరం 'రైడ్ ఆన్ రైస్ ట్రాన్స్‌ప్లాంటర్‌ల' ఆవిష్కరణ భారతదేశంలో వ్యవసాయ రంగ పరికరాలు మరియు నిర్మాణ యంత్రాల తయారీలో అగ్రస్థానంలో ఉన్న, ప్రముఖ ఇంజినీరింగ్ సమూహాలలో ఒకటైన ఎస్కార్ట్స్ కుబోటా లిమిటెడ్ సంస్థ, రైతుల కోసం ఒక సరికొత్త ఆవిష్కరణతో మన ముందుకు వచ్చేసింది. ఇందులో భాగంగా, సంస్థ తమ శక్తివంతమైన కుబోటా బ్రాండ్ కింద మూడవ తరం రైడ్ ఆన్ రైస్ ట్రాన్స్‌ప్లాంటర్‌లను (కేఏ 6 మరియు కేఏ 8) భారతీయ వ్యవసాయ మార్కెట్‌కు అధికారికంగా పరిచయం చేసింది. ఈ నూతన మోడల్ జపాన్‌లో అత్యంత నాణ్యతా ప్రమాణాలతో మరియు సాంకేతిక నైపుణ్యంతో ప్రత్యేకంగా రూపొందించబడ్డాయి. అధిక ఉత్పాదకతను సాధించడానికి, యంత్రాలను నడిపే వారికి ఎక్కువ సౌలభ్యాన్ని అందించడానికి.

## పిల్లలు రక్షణ అందరీ బాధ్యత..



**నరసన్నపేట, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** చైల్డ్ సేఫ్టీ వీక్ కార్యక్రమంలో భాగంగా స్వామిబాబు & వజ్రమ్మ చారిటబుల్ ట్రస్ట్ (SVCT) నరసన్నపేట ఆధ్వర్యంలో, పడాల చారిటబుల్ ట్రస్ట్ (PCT) కాకినాడ వారి నేతృత్వంతో పిల్లలపై లైంగిక దాడి నివారణ కోసము పిల్లలు సురక్షితంగా ఉండడం కోసం గురువారం పర్సనల్ సేఫ్టీ ఎడ్యుకేషన్ అవగాహన కార్యక్రమాన్ని చైల్డ్ సేఫ్టీ వీక్ ను , విశ్వభారతి స్కూల్ విద్యార్థులకు ఉపాధ్యాయులకు నిర్వహించారు. వరల్డ్ చిల్డ్రన్స్ డే సందర్భముగా స్వామిబాబు వజ్రమ్మ చారిటబుల్ ట్రస్ట్ అనేక సమావేశాలు ను మరియు ర్యాలీలు నిర్వహించి సమాజాన్ని జాగృతం చేస్తుంది. అందులో భాగంగా ఈ అవగాహనా కార్యక్రమాన్ని చేపట్టారు. నరసన్నపేట గ్రామా పంచాయతీ నుండి మార్కెట్ వీధుల్లో లో ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో నరసన్నపేట మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ ఉన్న రాజేశ్వరి,శ్రీ లక్ష్మీనరసింహా కోలాటం భజన బృందం, సచివాలయం హెల్త్ డిపార్ట్మెంట్ పాల్గున్నారు.

## "క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ " థీమ్ 5 శిక్షణ...



**నరసన్నపేట, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో తీమ్ ఫైవ్ క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ కార్యక్రమంలో సర్పంచులకు గ్రామపంచాయతీ సెక్రటరీలకు శిక్షణ కార్యక్రమాన్ని నరసన్నపేట ఎంపీడీవో కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ్రామాలన్నీ సర్వతో ముఖ అభివృద్ధికి 2025 – 26 రూపొందించిన కార్యక్రమంలో భాగంగా ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన ప్రాతిపదికన హక్కులు అందించాలనే కర్తవ్య నిర్వహణలో భాగంగా కనీస హక్కులు ఆహారము, నీరు, ఇల్లు, ఆరోగ్యము, పారిశుద్ధ్యము, విద్య అందించాలనే ప్రభుత్వ సంకల్పానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మండలంలోని గ్రామపంచాయతీల సర్పంచులు విలేజ్ సెక్రటరీలు ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పేదలకు కూటమి అండగా ఉంటుంది



**మెలియాపుట్టి, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** పేదలకు కూటమి ప్రభుత్వం అండగా ఉందని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పేర్కొన్నారు. ఇటీవల మెళియాపుట్టి మండలంలోని ముక్తాపురం గ్రామానికి చెందిన గుమ్మడి యోగేశ్వరరావు రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఆయనకు మంజూరైన టీడీపీ ప్రమాద బీమా రూ. 5 లక్షల చెక్కును ఆయన కుటుంబ సభ్యులకు గురువారం పాతపట్నంలో తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఎంజీఆర్ అందజేశారు. కూటమి ప్రభుత్వం పేదలు అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఆయనతోపాటు పిఎసిఎస్ అధ్యక్షుడు సలాన మోహనరావు, కూటమి నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అధ్యక్షులు కన్నూరు ను సన్మానించిన ఎమ్మెల్యే పంచకర్ల



**పరవాడ, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కన్నూరు వెంకటరమణ ను ఎమ్మెల్యే రమేష్ బాబు ఘనంగా సన్మానించారు. గురువారం తానం గ్రామంలో పల్లేపల్లికు ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా వచ్చిన ఎమ్మెల్యే పంచకర్ల అక్కడ జరిగిన సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన కన్నూరు వెంకటరమణ ను సాలువతో సత్కరించి కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం పార్టీ, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రంధాలయాలను వినియోగించుకుని ప్రయోజకులు కావాలి

**- శాసనసభ్యులు గొండు శంకర్**



**శ్రీకాకుళం, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** గ్రంధాలయాలను వినియోగించుకుని ప్రయోజకులు కావాలని, శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు.శంకర్ అన్నారు. జిల్లా కేంద్ర గ్రంధాలయంలో వారం రోజులుగా జరుగుతున్న 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు గురువారంతో ముగిసాయి. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు, నిరుద్యోగులు, పుస్తక ప్రియులు, గ్రంధాలయాలను సందర్శించాలని, గ్రంథాలయాల ద్వారా మెళుకువలతోపాటు, కొత్త విషయాలను తెలుసుకోవచ్చని, సామాజిక, సోషల్ మీడియాకు అలవాటుపడి ఉజ్వల భవిష్యత్ ను చేజేతులా నాశనం చేసుకోవటం బాధాకరమన్నారు. అనుకున్న గమ్యానికి చేరుకోవాలన్న, తల్లితండ్రులకు, గురువులకు, జిల్లాకు మంచి పేరు తేవాలన్నా, జీవితంలో మంచి కొలువులు సాధించాలన్నా గ్రంధాలయ పుస్తక పఠనాన్ని అలవర్చుకుని విజయం సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో నగర టీడీపీ అధ్యక్షుడు పాండ్రంకి శంకర్, రిటైర్డ్ ప్రొఫెసర్ ఆరికాతోట కనకరాజు, ముట్నూరు ఫణీంద్రశర్మ, సోదవరం.ఈశ్వర్రావు, జిల్లా గ్రంధాలయ కార్యదర్శి శంకరరావు, అసిస్టెంట్ లైబ్రేరియన్, భాస్కర్రాజా, సిబ్బంది ప్రత్యూష, వరలక్ష్మి, కళ్యాణి, రామ్మోహన్, గణేష్ పాల్గొన్నారు.

## ఉచిత కంప్యూటర్ శిక్షణ..

**నరసన్నపేట, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** ఏపీ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో యువతకు స్వల్పకాలిక కంప్యూటర్ శిక్షణ అందించనున్నారు. సీసీ టీవీ సూపర్వైజర్, కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్, ఎమ్మెస్ ఆఫీస్ కోర్సులలో శిక్షణ అందించబడుతుందని ప్రిన్సిపల్ డాక్టర్ పెద్దాడ లత తెలియజేశారు.



.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని స్కిల్ హబ్ సెంటర్లో ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. 10వ తరగతి ఆపై విద్యార్హతలు ఉన్న 18 నుంచి 30 సంవత్సరాల మధ్య వయసు వారికి శిక్షణ అందిస్తారు. ఈనెల 29వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలియజేశారు..

## ఎన్.సి.సి. క్యాడెట్లు రక్తదానం




**పలాస, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** కాశీబుగ్గ లో గల ఎస్.బి.ఎస్.వై.ఎం.డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి.ప్రవీణ కుమారి అధ్యక్షతన కళాశాల ఆవరణలో గురువారం ఎన్సిసి రైజింగ్ డే.77వ వార్షికోత్సవ దినోత్సవం సందర్భంగా మెగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ శిబిరం లో ముఖ్యంగా ఎన్సిసి క్యాడెట్ లు 20 మంది 20 యూనిట్ లను,ప్రాణదాత బ్లడ్ సెంటర్ నిర్వాహకులకు దానం చేసారు.రక్తదానం చేసిన క్యాడెట్లకు ప్రిన్సిపల్ ప్రవీణ అభినందనలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి. కేర్ టేకర్ వంకల రాజు మరియు ఉమెన్ కేర్ టేకర్ పి. జయమ్మ,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వివాహిత మృతదేహం



**సంతబొమ్మాళి, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** మండలంలో నౌపడ గ్రామం కచ్చిరుపారంలో గుర్తుతెలియని వివాహిత మృతదేహం గురువారం లభ్యమయింది. సుమారు 40 సంవత్సరాలు వయసు కలిగి చీర కట్టుకొని ఉంది. ముఖం మొత్తం దెబ్బలు తగిలి పోల్చలేని విధంగా మృతదేహం తయారయింది. విషయం తెలిసిన వెంటనే నౌపడ ఎస్సై నారాయణస్వామి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మృతదేహానికి రక్తం కారే గాయాలు ఉండడంతో హత్యగా పలువురు అనుమానిస్తున్నారు.

## ఆకట్టుకున్న ఆంగ్లభాషా పుస్తక ప్రదర్శన..



**నరసన్నపేట, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంగ్లభాషా పుస్తక ప్రదర్శన గురువారం నిర్వహించారు. ఈ పుస్తక ప్రదర్శనను ప్రిన్సిపల్ డాక్టర్ పి.లత ప్రారంభించారు. ప్రపంచ సాహిత్యమంతా ఆంగ్లవాసులోనే ఉందని, ఉద్యోగ సంపాదనలోనూ, పరిశోధనలోనూ ఆంగ్లభాష ప్రావీణ్యం అవసరమని అన్నారు. ఆంగ్లభాష అధ్యాపకులు శాంతి హేమ్ ఆంగ్లభాష గ్రంథాలను విద్యార్థులకు అధ్యాపకు పరిచయం చేశారు. గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఆంగ్ల సాహిత్యంలోని వివిధ పుస్తకాల ప్రదర్శన విద్యార్థులను ఆకట్టుకుంది.

## ఆరుతడి పంటలు తో అధిక దిగుబడులు



**పలాస, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** ఆరుతడి పంటలతో అధిక దిగుబడులు వస్తాయని తద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి పోలరావు అన్నారు.పలాస మండలం కైజోల,మహాదేవపురం గ్రామాలలో ప్రధానమంత్రి రాష్ట్రీయ కృషి వికాసయోజన మరియు ఆత్మ పధకాలు క్రింద రైతులకు వరి,మినుము,పెసర, మొక్కజొన్న,వేరుశెనగ పంటలు లో అధిక దిగుబడులు సాధించడానికి మేలైన యాజమాన్య పద్దతులు గూర్చి గురువారం అవగహన కల్పించారు. పెసర,మినుములలో వేపనూనె, 19-19-19,మరియు క్లోరోఫైరీపోస్ మందులు వాడితే అధిక దిగుబడులు వస్తాయని అన్నారు.అలాగే మొక్కజొన్న లో ఎరువులు యాజమాన్యం,కలుపు యాజమాన్యం,కత్తెరపురుగు యాజమాన్య పద్దతులు గురించి వివరించారు.ఈ కార్యక్రమం లో జిల్లా వనరులు కేంద్రం ఏడిఏ సిహెచ్ వెంకటరావు,రాగోలు శాస్త్రవేత్త ఎం.శ్రీనివాసరావు,మండల వ్యసాయిధికారి పోలరావు,ప్రవల్లిక,శేఖర్ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మాజీమంత్రి శివాజీ పరామర్శ



**పలాస, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** మృతుల కుటుంబాలకు మాజీ మంత్రి, పలాస నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గౌతు శివాజీ గురువారం పరామర్శించారు.పలాస నియోజకవర్గం మందస మండలంలో ఇటీవల మృతి చెందిన అంబుగాం గ్రామం పత్రి నరసింహమూర్తి,లింబుగాం గ్రామం మండల పండయ్య,సింక్లా పుట్టుక గ్రామం బొడ్డు గణపతి,హరిపురం గ్రామం ఎరుకుల సోమేశ్వరరావు,మందస సీర గోపాలకృష్ణ మాస్టారు వారి యొక్క కుటుంబాలను కలిసి మాజీ మంత్రి గౌతు శ్యామ్ సుందర్ శివాజీ పరామర్శించారు.ఆయన తో పాటు మందస మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## చీటింగ్ మరియు నకిలీ అపాయింట్మెంట్ లెటర్స్ వ్యక్తి అరెస్టు

**పాతపట్నం, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** పాతపట్నం మండలం బొమ్మిక గ్రామానికి చెందిన యడ్ల ప్రవీణ్ కుమార్ మరియు సాయికుమార్ అనువారికి ఉద్యోగాలు వేయిస్తానని సారవకోట మండలం చిన్న గుజ్జువాడ గ్రామస్తులు ప్రస్తుతం శ్రీకాకుళం విశాఖ ఏ కాలనీలో నివాసం ఉంటున్న కొండాల లోకేశ్వరరావు మోహన్ రావు అను వ్యక్తి నకిలీ అపాయింట్మెంట్ లెటర్స్ తయారు చేసి బాధితులు వద్ద నుండి 8 లక్షల రూపాయలు తీసుకొని మోసం చేసిన కేసులో సదరు కొండాల లోకేశ్వరరావును



పాతపట్నం పోలీస్ స్టేషన్ ఎస్ఐ . మధుసూదన్ రావు అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టగా పాతపట్నం వారు 14 రోజులు అనగా తేదీ 03.12. 2025 వరకు రిమాండ్ కు తరలించడమైనది.

## తెంబూరు విద్యార్థుల ప్రతిభకు విద్యాసాగర్ అభినందన

**పాతపట్నం, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత



పాఠశాల తెంబూరు నందు 10వ తరగతి 500 కంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు దివ్వల జగదీష్ చంద్ర విద్యాసాగర్ 16 మంది విద్యార్థులకు ప్రతి ఒక్కరికి 5000 రూపాయలు చొప్పున బహుకరణ అందించడం జరిగినది ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు ఎస్ఎంసి సభ్యులు ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమం పట్ల విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు విద్యార్థులు ఉపాధ్యాయులు విద్యాసాగర్ అతనికి ప్రోత్సహించిన పిడుగు ఇందిరా మేడం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు . ఈ విషయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. చైర్మన్ నాగేశ్వరరావు. ఉప చైర్మన్ సుదర్శన్ రావు. తెంబూరు ఉప సర్పంచ్ ఎర్ర ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల విద్యార్థినిలకు పోక్సో చట్టాలపై అవగాహన కల్పించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ



**నర్సీపట్నం, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** గొలుగొండ గ్రామంలోని కస్తూరిబా బాలికల పాఠశాల మరియు వొకేషనల్ కాలేజ్ విద్యార్థినులను ఉద్దేశించి, నర్సీపట్నం రూరల్ సీఐ శ్రీమతి రేవతమ్మ , గొలుగొండ ఎస్ఐ రామారావు గారితో కలిసి. గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్త చట్టాలు, మహిళలపై నేరాలు, ఫోక్సో కేసులు చట్టాల ప్రాముఖ్యత, బాల్యవివాహాల ప్రమాదాలు మరియు వాటిని నివారించే విధానాలపై విద్యార్థినులకు వివరణాత్మకంగా తెలియజేశారు. విద్యార్థినుల్లో చట్టపరమైన అవగాహన పెంపొందించడమే కాకుండా, సమస్యలు ఎదురైతే పోలీసుల సహాయం ఎలా పొందాలి అనే విషయంపై అవగాహన కల్పించారు.

## కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన అవసరం




**అచ్యుతాపురం, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** కొత్త క్రిమినల్ చట్టాలపై స్థానిక సిఐ ఆర్ వివిఎస్ఎస్ చంద్రశేఖరరావు అచ్యుతాపురం మండలం పూడిమడక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కొత్త క్రిమినల్ చట్టాల పై అవగాహన అవసరమని,పాత చట్టాలు స్థానంలో కొత్త చట్టాలు రావడం జరిగిందని, భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం చట్టాలపై పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కార్తీక వన సమారాధన - ప్రకృతితో కలిసి జరుపుకునే వేడుక

### - జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేందిర ప్రసాద్

**విశాఖ సిటీ, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** కార్తీక వన సమారాధన ప్రకృతితో మన బంధాలను గుర్తుచేస్తాయని జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేందిర ప్రసాద్ అన్నారు. గురువారం కంబాలకొండలో జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్తీక వన సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్తీక వన సమారాధన వలన ఆధ్యాత్మిక, సాంప్రదాయ, సామాజిక భావాలు పెరగడంతో పాటు ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఇమిడి ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ నగర వనంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి పర్యావరణ, పరిరక్షణ సందర్శకులకు అనుకూలమైన ప్రాజెక్టుల పనులను సమీక్షించారు. కంబాలకొండ వాచ్ టవర్, కెనోపి వాక్ సందర్శించారు. ఏకో టూరిజం పర్యావరణ అవగాహనను ప్రోత్సహించడంలో ఇవి కీలకపాత్ర వహిస్తున్నాయన్నారు. అటవీ శాఖ నివాస ప్రదేశాల సంరక్షణ మరియు ప్రకృతి ఆధారిత వినోదాన్ని పెంపొందించేందుకు తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ అభినందించారు. ఈ కార్తీక సమారాధన వేడుకల్లో నిర్వహించిన సాంస్కృతిక, క్రీడలలో, కలెక్టర్, ఫారెస్ట్ మరియు ఇతర జిల్లా అధికారులు చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అటవీ అధికారులకు మెమొంటోలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ మహమ్మద్ దివాన్ మైదిన్, జిల్లా అటవీ అధికారి శ్రీమతి మంగమ్మ, ఉప విభాగ అటవీ అధికారి శ్రీమతి వాణి, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## చట్టాలపై గిరిజన విద్యార్థులకు అవగాహన కల్పించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు



**నర్సీపట్నం, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** గురువారం నర్సీపట్నం మునిసిపాలిటీ పరిధిలోని శివపురం గిరిజన బాయ్స్ హాస్టల్-1 మరియు 2 విద్యార్థులను ఉద్దేశించి, నర్సీపట్నం టౌన్ ఇన్స్పెక్టర్ జి.గోవిందరావు , సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ జి. ఉమామహేశ్వరరావు తో కలిసి చట్టాలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్త చట్టాలు , బి ఎన్ ఎస్ ఎస్. బివిఎస్ఏ మహిళలపై నేరాలు, ఫోక్సో కేసుల ప్రాముఖ్యత, బాల్యవివాహాల ప్రమాదాలు మరియు వాటిని నివారించే విధానాలపై విద్యార్థులకు వివరణాత్మకంగా తెలియజేశారు. అదనంగా, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలు మరియు వాటి నివారణ చర్యలపై కూడా అవగాహన కల్పించారు. విద్యార్థులు బాగా చదువుకొని ప్రయోజకులుగా అవ్వాలని తెలిపారు ఎవరు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని విద్యార్థులను ఉద్దేశించి సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు హెచ్చరించారు. విద్యార్థుల్లో చట్టపరమైన అవగాహన పెంపొందించడమే కాకుండా, సమస్యలు ఎదురైనప్పుడు పోలీసుల సహాయాన్ని ఎలా పొందాలి అనే విషయంపై కూడా మార్గదర్శకత్వం అందించారు.

## నేడు మేడివాడ లో పారిశుధ్య సిబ్బందికి ఒకరోజు శిక్షణ



**రావికమతం, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** మండలంలో అన్ని పంచాయతీలు విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య సిబ్బందికి శుక్రవారం ఒకరోజు శిక్షణ ఇస్తున్నామని డిప్యూటీ ఎండిఓ ఎన్. సీతారామస్వామి గురువారం తెలిపారు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పరిశుభ్రమైన గ్రామం గా మేడివాడను ఎంపిక చేసేమని తెలిపారు. దీనిలో భాగంగా మండల వ్యాప్తంగా ఉన్న పారిశుధ్య సిబ్బందిని గ్రామానికి తీసుకొచ్చి తడి పొడి చెత్తను వేరు చేయడం వారిని కంపోస్ట్ తయారు చేయడం తదితర పనులపై అవగాహన కల్పిస్తామన్నారు పరిశుభ్రమైన గ్రామం కోసం గ్రామస్థాయిలో కమిటీని కూడా నియమిస్తామని తెలిపారు.

## వెల్త్ కంపెనీ నుంచి మల్టీ అసెట్ ఫండ్...

**విశాఖపట్నం, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** పాంటోమత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ గ్రూప్‌లో భాగమైన ది వెల్త్ అసెట్ మేనేజ్‌మెంట్ హోల్డింగ్స్ సంస్థ కొత్తగా 'ది వెల్త్ కంపెనీ మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్'ను ప్రారంభిస్తున్నట్టు వెల్లడించింది. పేరుకు తగ్గట్లే కమోడిటీల మేళవింపుతో మల్టీఅసెట్ ఫండ్ పెట్టుబడులను ఈక్విటీలు, డెట్, కమోడిటీల్లో క్రియాశీలకంగా కేటాయిస్తున్నట్లు ఆ సంస్థ పేర్కొంది. ఈ న్యూ ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఓ) నవంబర్ 19న ప్రారంభమై 2025 డిసెంబర్ 3న ముగుస్తుందని వెల్త్ కంపెనీ మ్యుచువల్ ఫండ్ సీఐఓ అపర్ణ శంకర్ తెలిపారు. వైవిధ్యమైన పోర్ట్‌ఫోలియోతో మెరుగైన రాబడులు అందించేలా హైబ్రిడ్ మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్ను ది వెల్త్ కంపెనీ ఏఎంసీ ఆవిష్కరించింది. ఈ న్యూ ఫండ్ ఆఫర్ నవంబర్ 19న ప్రారంభమై డిసెంబర్ 3న ముగుస్తుంది. ఇది ప్రధానంగా ఈక్విటీ, డెట్, కమోడిటీల్లో (వెండి, పసిడి) ఇన్వెస్ట్ చేస్తుంది. ఈ ఫండ్ దీర్ఘకాలిక సంపద సృష్టి కోసం ఈక్విటీలు, స్థిరత్వం కోసం ఫిక్స్‌డ్ ఇన్కమ్ స్కీములు, ద్రవ్యోల్బణం, హెడ్జింగ్ డైవర్సిఫికేషన్ కోసం బంగారం, వెండి లాంటి లోహాలపై ఫోకస్ చేస్తుంది. హైబ్రిడ్ ట్యాక్సేషన్ నిబంధనల ప్రకారం పన్నుల ప్రయోజనాలు ఉంటాయి. కమోడిటీలకు 50 శాతం వరకు కేటాయించే వెసులుబాటు ఉంటుంది. దీనివల్ల వివి మార్కెట్ పరిస్థితుల్లో పెట్టుబడులను సర్దుబాటు చేస్తారు.

## చోడపల్లి గ్రామంలో ఘనంగా భారీ సెట్టింగ్లతో అంబలం పూజ నిర్వహించారు

### - పూజ దాతలు వై లోవ గ్రామానికి చెందిన అమలకంటి స్వామి బిద్ది శివ స్వామీలు ఆధ్వర్యంలో

### - సుమారుగా 1000 మంది స్వాములు హాజరు అయ్యారు



**అచ్యుతాపురం, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** మండలంలో చోదమాంబిక అమ్మవారి ఆలయం వద్ద కార్తీకమాస అన్న సమారాధన కార్యక్రమం పూర్తి కావస్తున్న సందర్భంగా గురువారం నాడు భారీ అంబలం పూజ వై లోవ గ్రామానికి చెందిన గ్రామానికి చెందిన పూజ దాతలు అమలకంటి స్వామి బిద్ది శివ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇయ్యక పూజ కార్యక్రమానికి పూజా కార్యక్రమానికి చౌడపల్లి పీఠం స్వామి లావేటి నెల మోహన్ రావు గురుస్వామి బాధ్యత వంగచౌడపల్లి పీఠం స్వామి లావేటి లీలా మోహన్ రావు గురి స్వామి వ్యవహరించి పూజ ఘనంగా నిర్వహించారు.రేపటితో అనగా శుక్రవారం నాడు తో ముగియనున్న ఈ కార్యక్రమానికి ఒక రోజుకి సుమారు 1000 మంది అయ్యప్ప భక్తులకు భవాని భక్తులకు శివాని బాల ధర్మా భక్తులకు భిక్ష కార్యక్రమం అందించడం జరుగుతుంది. ఈ రోజున శుక్రవారం నాడు సదరు భక్తులతో పాటు గ్రామస్తులు అందరికీ కూడా ఈ అన్న సందర్భంగా అందించబడుతుంది. ఈ కార్తీకమాస అన్న సమారాధన కార్యక్రమానికి ఆర్గనైజర్లుగా కాకి నూకరాజు ఇల్లా లోకనాథం వ్యవహరించారు. గత నెల రోజులుగా జరుగుతున్న ఈ కార్యక్రమానికి సరిపడా వనరులు అందించే విరాళ దాతలు గండిబోయిన అప్పలరాజు, సర్పంచ్ గండిబోయిన వెంకట్ కొల్లి సూర్యారావు ఇల్లా లోకనాథం కాకి నూకరాజు గద్దర్ నూకరాజు కాకి అవతారం ఒడిసెల సురేష్ వడిశిల నాగేశ్వరరావు మరియు అమ్మ ఆప్టికల్స్ వారు నెల రోజులుగా సరిపడా సరుకులు అందించారు.

## జనసేన కార్యాలయంలో సమీక్షలు మరియు ప్రజా సమస్యల పై వినతులు

### : స్వీకరించిన ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 20, మేజర్‌న్యూస్:** స్థానిక జనసేన కార్యాలయంలో సమీక్షలు మరియు ప్రజా సమస్యల పై వినతులు కార్యక్రమంలో పాల్గొన్నారు ఎమ్మెల్యే కొణతాల. గురువారం జనసేన పార్టీ కార్యాలయంలో హౌసింగ్ అధికారులతో సమీక్షలు జరిపి, స్థానిక అనకాపల్లి నియోజకవర్గ ప్రజల మరియు కూటమి కార్యకర్తలు నుండి వారి సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను స్వీకరించారు. సమస్యలను శ్రద్ధగా విన్న మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ . తనకు తెలిపిన సమస్యలపై సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని ప్రజలకు మరియు కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, ప్రజల సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు.